




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 13-9-2025 పేజీలు : 25




## సంక్షేమంపై చర్చకు సిద్ధమా!

### జగన్ పై గంటా ఫైర్

- ప్యాలెస్ లపై ఉన్న ప్రేమ ప్రజోపయోగ నిర్మాణాలపై లేదే?
- ప్రతిపక్ష హెూదాకు తగరనే ప్రజలు 11 సీట్లు ఇచ్చారు
- రూ. 1000 కోట్లతో మధురవాడలో రెండు ప్రాజెక్టులు

2వ పేజీలో

## విశాఖ వేదికగా ఈ-గవర్నెన్స్ పై జాతీయ సదస్సు

- 22, 23వ తేదీల్లో 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సు
- దేశం నలుమూలల నుంచి హాజరుకానున్న 1000 మంది అతిథులు
- భాగస్వామ్యం కానున్న ఏపీ సీఎం, కేంద్ర, రాష్ట్రాల ఐటీ శాఖ మంత్రులు



విశాఖపట్నం, సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్

విశాఖ లో ఈ-గవర్నెన్స్ పై జాతీయ.సదస్సు వేదిక కానుంది. ఈ-గవర్నెన్స్ విధానాల అమలు ప్రక్రియ, సిబ్బంది నియామకం, సంక్షేమం, శిక్షణ, కెరీర్ అభివృద్ధి, ప్రజా ఫిర్యాదులు,ప్రజా ఆధారిత ఆధునిక పరిపాలన విధానాలు తదితర అంశాలపై విశాఖలో ఈనెల 22, 23వ తేదీల్లో 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సు జరగనుంది. దీనికి సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు..పెన్షన్ల కేంద్ర మంత్రిత్వ శాఖ పరిధిలోని ఈ-గవర్నెన్స్ డివిజన్ నేతృత్వం వహిస్తుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆతిథ్యం ఇస్తోంది. వికసిత్ భారత్, సివిల్ సర్వీస్, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ పేరిట రెండు రోజుల పాటు స్థానిక నోవాటెల్ హాటల్లో నిర్వహించే ఈ సదస్సులో ఆరు ప్లీనరీ, ఆరు బ్రేక్ అవుట్ సెషన్లు జరగనున్నట్లు సమాచారం. దేశం నలుమూలల నుంచి వెయ్యి మంది వరకు అతిథులు, ఐటీ రంగ నిపుణులు, ఏపీ సీఎంతో పాటు కేంద్ర, రాష్ట్రాల ఐటీ శాఖ మంత్రులు భాగస్వామ్యం కానున్నారు. ఈ మేరకు అన్ని రకాల ఏర్పాట్లు ముందుగానే చేయాలని సంబంధిత అధికారులను, నిర్వాహకులను ఆదేశిస్తూ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు.

**సదస్సు విజయవంతం చేసేందుకు ప్రత్యేక కమిటీలు**

విశాఖ జిల్లా లోని వివిధ విభాగాల అధికారులతో కూడిన 13 ప్రధాన కమిటీలు, మరొక 10 ఉప కమిటీలు వేశారు. ఆయా కమిటీలు

(తరువాయి 2వ పేజీలో)

### మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు

## సన్నద్ధం కావాలి

కనకమహాలక్ష్మి ఆలయంలో మౌలిక వసతులను పరిశీలించిన కలెక్టర్

6వ పేజీలో



## వీఎంఆర్డీఏ జోనల్ వ్యవస్థ ప్రారంభం




**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో**

వీఎంఆర్డీఏ పరిపాలన సౌలభ్యం కోసం అనకాపల్లి, విజయనగరంలో నూతనంగా నిర్మించిన వీఎంఆర్డీఏ జోనల్ కార్యాలయాలను సంస్థ చైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ శుక్రవారం వీఎంఆర్డీఏ సమావేశ మందిరం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ వారు మాట్లాడుతూ అనకాపల్లి, విజయనగరం ప్రాంత ప్రజలకు పరిపాలన పరంగా మరింత చేరువ కావడానికి వీలుగా వీఎం ఆర్డీఏ నూతనంగా జోనల్ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. విజయనగరంలో రూ.47.95 లక్షలు, అనకాపల్లిలో రూ.33.5 లక్షలతో ఈ కార్యాలయాలను పునర్నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ జోనల్ కార్యాలయాల్లో అధికారులు అందు బాటులో ఉంటారని, ఆయా ప్రాంత ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ విభాగాధిపతులు మురళీకష్ణ వినయ్ కుమార్, హరిప్రసాద్, సుజాతా శివానీ, భవానీ శంకర్, మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.



- తల్లిని హత్య చేస్తున్న ఘనుడు
- మద్యం మత్తులో హత్య
- ఇదివరకే ఆస్తి కోసం తండ్రి పై దాడి
- తల్లిని హత్య చేసే పరారైన నిందితుడు
- కేసు నమోదు చేసిన పోలీసులు
- హంతకుడి కోసం గాలింపు చర్యలు

# కసాయి కొడుకు..!



నర్సీపట్నం : సెప్టెంబర్12 మేజర్ న్యూస్

నేటి సమాజంలో కుటుంబ విలువలు పడిపోతున్నాయి. ప్రతి బంధం వ్యాపారంగా మారిపోయింది.అనుబంధాలన్నీ డబ్బుతోనే ముడిపడి ఉన్నాయి.డబ్బే ముందు తర్వాత ఏదైనా అన్నట్టుగా పరిస్థితులు మారాయి.చివరికి ఆ డబ్బే కుటుంబాన్ని విడదీస్తుంది. హత్యలు కూడా చేయిస్తుంది. ఇప్పుడు మనిషిని నడిపించేది డబ్బే అన్నట్టుగా మారింది పరిస్థితి.నర్సీపట్నం, నాతవరం మండలం, ఎర్ర భూపాలపట్నంలో చోటు చేసుకున్న సంఘటన సభ్య సమాజం తలదించుకునేలా చేసింది.చెడు వ్యసనాలకు బానిసైన కొడుకు ఆ తల్లిదండ్రులకు కొరకరాని కొయ్యగా మారాడు. అతని అలవాట్లు, వ్యవహార శైలి,

(తరువాయి 2వ పేజీలో)

# సంక్షేమంపై చర్చకు సిద్ధమా!

**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో**

రుషికొండలో రూ.500 కోట్లతో విలాసవంతమైన ప్యాలెస్ ను.. అన్ని జిల్లాల్లో ప్యాలెస్ నమూనా పార్టీ కార్యాలయాలను ఆగమేఘాల మీద నిర్మించిన జగన్మోహన్ రెడ్డి ప్రజోపయోగమైన మెడికల్ కాలేజీ నిర్మాణాలను మాత్రం మర్చిపోయారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. ఎం.వి.పి.కాలనీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయిదేళ్లలో కేవలం అయిదు మెడికల్ కాలేజీలను అప్ గ్రేడ్ చేశారని, మిగిలిన వాటిలో 20 శాతం పనులు కూడా చేయలేదని విమర్శించారు. ప్యాలెస్ నిర్మాణాలపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యానికి సంబందించిన మెడికల్ కాలేజీపై లేకపోవడాన్ని తప్పు పట్టారు. ప్రైవేటీకరణకు, పీపీపీకి తేడా తెలీకపోవడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీ నిర్వహణ కాంట్రాక్టు ఎవరైనా తీసుకుంటే వైసీపీ అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తానని వార్నింగ్ ఇవ్వడం మానసిక స్థితికి అద్దం పడుతుందని చెప్పారు. జగన్ ఫ్రస్టేషన్ లో ఉన్నారని.. తన తండ్రి సమకాలికుడు, దేశ రాజకీయాల్లో సీనియర్ నాయకుడైన సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును ఎక్కడైనా దూకి చావాలని మతి భ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడి హెూదాకు తగడనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డిని 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చిన్న పిల్లాడిలా మారాం చేయడం స్థాయిని దిగజార్చుకోవడమేనని పేర్కొన్నారు.

**సంక్షేమంపై చర్చకు సిద్ధమా!**

సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బ్రాండ్ అంబాసిడర్ అని గంటా తెలియజేశారు. వైసీపీ హయంలో సామాజిక పెన్షన్లకు ఏటా రూ.24 వేల కోట్లు కేటాయించగా, కూటమి ప్రభుత్వం రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. అలాగే అమ్మఒడి కింద రూ.6. వేల కోట్లు తల్లుల అకౌంట్ లో జమ చేయగా, తల్లికి వందనం కింద రూ. 10 వేల కోట్లు అందిస్తున్నామని వివరించారు. దివ్యాంగుల పెన్షన్ ను రూ. 500 నుంచి రూ. 3 వేలకు.. తాజాగా రూ.6 వేలకు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. చిత్తశుద్ధి ఉంటే సంక్షేమంపై చర్చకు సిద్ధం కావాలని వైసీపీకి సవాల్ విసిరారు. కూటమి కంటే మెరుగైన సంక్షేమం అందించినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ చేశారు.

**ఐటీ కేరాఫ్ విశాఖ**

విశాఖను ఐటీకి కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఆ శాఖ మంత్రి లోకేష్ కు అభినందనలు తెలిపారు. గూగుల్, టీసీఎస్, అదానీ, కాగ్నిజెంట్, సత్వా సహా ఏడాదిలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం వెనుక చంద్రబాబు, లోకేష్ విశేష కృషి ఉందని గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. గతంలో గుజరాత్ మహారాష్ట్రలలో కంపెనీలను ప్రారంభించడానికి ఆసక్తి చూపే గ్లోబల్ కంపెనీలు ఇప్పుడు ఆంధ్ర వైపు చూస్తున్నాయని ఆయన చెప్పారు. హుద్ హుద్ తుపాను సమయంలో 10 రోజుల పాటు చంద్రబాబు బస్సులో బస చేసి పరిస్థితిని చక్కదిద్దారన్నారు. నేపాల్ లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్న ఆంధ్రులకు మంత్రి లోకేష్ భరోసా ఇచ్చి ప్రత్యేక విమానంలో వారిని సురక్షితంగా ఇళ్లకు చేర్చి.. పని చేసే ప్రభుత్వం ఎలా ఉంటుందో చూపించారని ప్రశంసించారు.

**రూ. వెయ్యి కోట్లతో మధురవాడలో రెండు ప్రాజెక్టులు**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడలో వెయ్యి కోట్ల విలువైన రెండు ప్రధాన ప్రాజెక్టులు రానున్నాయని తెలియజేశారు. రూ.535 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్.. రూ.500 కోట్లతో తాగు నీటి ప్రాజెక్టు చేపట్టనున్నట్టు చెప్పారు. సమావేశంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## సమాచార శాఖ డీడీ దున్న రమేష్‌కు ఆత్మీయ సత్కారం, వీడ్కోలు



**విశాఖపట్టణం, సెప్టెంబర్12, మేజర్ న్యూస్ :** సమాచార పౌర సంబంధాల శాఖ పరిధి విశాఖపట్టణంలోని రాష్ట్ర సమాచార కేంద్రంలో ఏడీగా సేవలందించి ఇటీవల డీడీగా పదోన్నతి పొందిన దున్న రమేశ్ కు ఆ శాఖ అధికారులు, సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు. శుక్రవారం సాయంత్రం సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ కార్యాలయంలో రమేశ్ కు చిరు సత్కారం చేశారు. దుశ్శాలువా కప్పి జ్ఞాపికను బహూకరించారు. ఆయన సేవలను కొనియాడుతూ ప్రశంసించారు. డీడీ కె. సదారావు, డివిజనల్ పీఆర్వో నారాయణరావు, ఏపీఆర్వో శ్రీనివాసరావు, ఏవీఎస్ వెంకటరావు, ఏఐఈ రామకృష్ణ, పీఆర్వో కిశోర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని రమేశ్ ను సత్కరించారు. డి. రమేశ్ విజయవాడ డైరెక్టరేట్ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు

**విశాఖపట్టణం, సెప్టెంబర్12, మేజర్ న్యూస్ :** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా తేదీ 15 .9 .25 నుండి 15 .10 .25 వరకు జిల్లాలో గాలి కుంటు న్న వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.ఇందులో భాగంగా జిల్లాలో 58 వేల పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని దానికి సంబంధించిన గోడ పత్రికను గౌరవ జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ ఆవిష్కరించడం జరిగింది. జిల్లాలో రైతులు యావన్మంది వారి యొక్క పశువులను అన్నింటికీ టీకాలు వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎన్. కరుణాకర రావు, ఉప సంచాలకులు డాక్టర్ డి.శంకర్రావు, అభివృద్ధి పథకం అధికారి డాక్టర్ రాజశేఖర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడు అరెస్ట్



**అక్కయ్యపాలెం సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ :** వృత్తి రీత్యా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ద్విచక్ర వాహనాలను చోరీకి పాల్పడిన నిందితుని విశాఖ ఫోర్త్ టౌన్ క్రైం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. గణేష్ నగర్ లోని ఈనెల 9వ తేదీన ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న రెండు ద్విచక్ర వాహ నాలు కనిపించలేదని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు క్రైం డీసీపీ కె. లతామాధురి పర్యవేక్షణలో ఈస్ట్ సబ్ డివిజన్ క్రైం సీఐ సీహెచ్.రాజుల నాయుడు ఆధ్వర్యంలో ఫోర్త్ టౌన్ క్రైం ఎస్ఐ ఏ.విజయ్ కుమార్ కేసు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా చోరీకి పాల్పడినది మధ్యప్రదేశ్ కు చెందిన అర్జున్ సింగ్ గా గుర్తించి, చోరీకి పాల్పడిన ద్విచక్ర వాహనాలను ఎన్ఏడి జంక్షన్ ప్రాంతంలోని స్క్రాప్ దుకాణంలో అమ్ముకుంటూ నిందితుడు పోలీసులకు పట్టుపడ్డాడు. రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, నిందితుడు అర్జున్ సింగ్ ను రిమాండ్ కు తరలించినట్టు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

## విశాఖ వేదికగా ఈ-గవర్నెన్స్ పై జాతీయ సదస్సు

మొదటిపేజీ తరువాయి

నిర్వర్తించాల్సిన బాధ్యతలను ఉత్తర్వుల్లో తెలియజేశారు. అధికారులు, ప్రయివేటు ఏజెన్సీలు సమన్వయంతో పని చేయాలని, సదస్సును విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ నిర్దేశించారు. ఆర్గనైజింగ్ కమిటీకి జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ నేతృత్వం వహిస్తుండగా, భద్రతా కమిటీకి పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ నేతృత్వం వహిస్తున్నారు. వీటితో పాటు విమానాశ్రయం, రైల్వే స్టేషన్, హెూటళ్ల వద్ద ప్రత్యేక బృందాలను నియమించారు. వైద్య బృందాలతో కూడిన కమిటీలు, ప్లీనరీల నిర్వహణకు సంబంధించిన కమిటీలు, లాజిస్టిక్స్, పబ్లిసిటీ, సుందరీకరణ, మీడియా కమిటీలను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు.

## కసాయి కొడుకు..



మొదటిపేజీ తరువాయి

మాట తీరు తల్లిదండ్రులకు ఇబ్బందికరంగా మారాయి.

ఏదో ఒకరోజు అతని వల్ల తమ కుటుంబానికి ఒక చెడ్డ రోజు అనేది వస్తుందని ముందే గ్రహించారు తల్లిదండ్రులు. వారు అనుకున్నట్లుగానే జరిగింది. మద్యానికి బానిసైన కొడుకు ఆ మద్యం మత్తులో ఏం మాట్లాడుతున్నాడో, ఏం చేస్తున్నాడో తనకే తెలియని పరిస్థితిలో ఉన్నాడు. ఈ క్రమంలోని కొందరితో గొడవ పడడం, మరికొందరితో ఘర్షణకు దిగడం చేస్తూ ఉండేవాడు.చివరికి తన చెడు వ్యసనాల కోసం తన సొంత తల్లినే పొట్టన పెట్టుకున్నాడు.ఆమెను హత్య చేసి ఆమె మెడలో ఉన్న బంగారు తాడును తెంపుకుని పరారయ్యాడు.ఊహించని పరిణామంతో తండ్రి ఒక్కసారిగా షాక్ అయ్యాడు.చిన్నప్పటి నుంచి ఎంతో ముద్దుగా పెంచి అతనికి కావాల్సిందల్లా తెచ్చి పెడుతూ బాగా చూసుకున్నందుకు తమకు తగిన శాస్తి జరిగిందని తండ్రి కన్నీటి పర్యంతమవుతున్నాడు. కసాయి కొడుకు కర్కశం కళ్ళారా చూసిన తండ్రి దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఎర్ర భూపాలపట్నం గ్రామానికి చెందిన చిటికెల రామూర్తి నాయుడు (35) గురువారం రాత్రి గన్నవరం గ్రామంలోని మరిడమ్మ జాతరలో పాల్గొని బాగా మద్యం సేవించి, ఆ మత్తులో అక్కడ నానా హడావిడి చేశాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఆ జాతర నుంచి నేరుగా ఇంటికి వచ్చి డబ్బుల కోసం తన తండ్రి జోగినాయుడుతో ఘర్షణ పడ్డాడు.తండ్రి ఎంత వారించినా సరే వెనక్కి తగ్గకుండా చివరికి తండ్రి పై కూడా దాడి చేయడానికి వెనుకడుగు వేయలేదు.తండ్రితో గొడవపడిన నేపథ్యంలో ఆ కోపంతో ఇంట్లో నిద్రిస్తున్న తన తల్లి మంగను (65) దూషిస్తూ పూల కుండీని తీసుకుని ఆమె తలపై గట్టిగా బాధడంతో, దీంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది.తలకు తీవ్ర గాయం కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. నిందుతుడు రామూర్తినాయుడు తన తల్లిని హత్య చేసి ఆమె మెడలో ఉన్న బంగారు తాడును తెంపుకొని అక్కడి నుంచి పరారయ్యాడు. రామ్మూర్తి నాయుడు ఒక్క రోజు ముందే హైదరాబాద్ నుంచి ఊళ్లోకి రావడం జరిగింది.మొదటి నుంచి మద్యానికి బానిసైన రామ్మూర్తి నాయుడు బజ్జో సేవించిన తర్వాత ఆ మత్తులో తను ఏం చేస్తాడో తనకే తెలియని పరిస్థితిలో ఉంటాడు.ఈ క్రమంలోనే తండ్రితో గొడవపడి డబ్బుల కోసం తెలియని హత్య చేసి ఆమె మెడలో బంగారు తాడును తెంపుకొని పరారయ్యాడు.ఇదివరకే ఆస్తి కోసం తన తండ్రితో చాలాసార్లు గొడవ పడినట్లు తెలుస్తుంది.ఆస్తి కోసం గొడవలు నేపథ్యంలో తండ్రి పై భౌతికంగా దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు.విషయం తెలుసుకున్న నర్సీపట్నం డిఎస్పీ పి.శ్రీనివాసరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ , ఎస్సై భీమరాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ నిర్వహించారు. తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై భీమరాజు తెలిపారు




# మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం




**అచ్చుతాపురం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ కోన సంధ్య, బుజ్జి మండల తహశీల్దార్ జి.సత్యనారాయణ, ఎమ్పిడిఓ బి.చిన్నారావు, కో ఆప్షన్ జెడ్పిటిసి నర్మాల కుమార్ జడ్పిటిసి నాలం రాంబాబు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజల సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. పిహెచ్సి వైద్యాధికారిణి శ్రావ్య మాట్లాడుతూ మోసయ్యపేటలో మలేరియా అలాగే పూడిమడకలో డెంగ్యూ కేసులు నమోదు కాబడ్డాయన్నారు. క్యాన్సర్పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. దివ్యాంగులు పెన్సన్ పొందేందుకు తప్పనిసరిగా కెజీహెచ్లో మెడికల్ బోర్డ్ వారు ఇచ్చే ధృవీకరణపత్రం పొందాలన్నారు. ఎలక్ట్రికల్ ఎఈ ఎమ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సోలార్ విధ్యుత్ వేసుకున్నట్లైతే తిరిగి ఆధాయం పొందుతారని తెలియజేసారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు

# స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ

**- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**మునగపాక, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చేతుల మీదుగా ప్రజలకు స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన విధానంతో ప్రజలకు మేలైన సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, అన్న క్యాంటీన్లు, వంటి పథకాలతో ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు, ప్రతి ఒక్కరికి మరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి,హెల్త్ ఇన్సూరెన్స్, రూపొందించారని, గత ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాల కి వారి ఫోటోలుతో కార్డులు అందించారని అన్నారు, క్యూఆర్ కోడ్ తో ముద్రించిన స్మార్ట్ రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు ఏమైనా తప్పులు ఏమైనా ఉంటే ఈనెల 30 తారీఖు లోపు సరిదిద్దుకోవచ్చని ఎమ్మెల్యే విజయ్ కుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి సత్యనారాయణ, ఎంపీడీవో ఎం ఉషారాణి, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ టి లీలా శేషు కుమారి, కూటమి నాయకులు భీమర శెట్టి శ్రీనివాసరావు, పెంటకోట విజయ్, దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం,ఎల్లపు భాస్కరరావు,గోసాల గోవింద,పోలమరశెట్టి నూకాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 10 లీటర్ల నాటు సారా, ఇద్దరు అరెస్టు



**కొయ్యూరు, సెప్టెంబరు 12, మేజర్‌న్యూస్:** శుక్రవారం మంప పోలీసులు కు అక్రమంగా నాటు సారా తయారు చేసి రవాణా చేస్తునట్లుగా మరియు అమ్మకం జరుగుతున్నట్టు వచ్చిన సమాచారం ఆధారంగా మంప పోలీసులు దాడి చేసి, 10 లీటర్ల నాటు సారాయిను పట్టుకున్నారు. ఈ సందర్భంగా మంప గ్రామానికి చెందిన ఇద్దరిని అరెస్టు చేసి, సారాయి ని స్వాధీనం చేసుకుని న్యాయస్థానం ముందు హాజరు పరిచి రిమాండ్ కు పంపించారు. అక్రమంగా మద్యం తయారీ, రవాణా, అమ్మకం చేయువారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబందించిన సమాచారం పోలీసులకు అందించాలని మంప కొయ్యురు పోలీసులు ప్రజలను కోరారు.

## పంచకర్ల రమేష్ బాబుకు ధన్యవాదాలు తెలుపుకున్న ఆటో డ్రైవర్ల యూనియన్



**సబ్బవరం, సెప్టెంబరు 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం దసరా రోజున ఆటో డ్రైవర్లకి వాహన మిత్ర పథకం ద్వారా సంవత్సరానికి 15 వేల రూపాయలు అందజేస్తున్న సందర్భంగా జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సబ్బవరం ఆటో డ్రైవర్లు, సబ్బవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సబ్బవరం జంక్షన్ ఆటో డ్రైవర్ల అందరూ జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు గారిని కలిసి దసరా రోజున ఆటో డ్రైవర్లకి వాహన మిత్ర పథకం సంవత్సరానికి 15 వేల రూపాయలు అందజేస్తున్న సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ గారికి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో కర్రి కనకరాజు , మామిడి శంకర్రావు , సాలపు వెంకటేశ్వరావు బోకం సోము నాయుడు , కర్రి నర్సింగరావు ,కాళ్ల శ్రీను , మెడతనా మహాలక్ష్మి నాయుడు ,బంతి కోళ్ల పద్మ , బాయలపూడి దేముడు బాబు ,బాయలపూడి హర గోపాల్ ,ఆడారి వెంకట ,కంచిపాటి రాంబాబు , గొర్లి కుమార్ స్వామి , సంగంపల్లి శ్రీనివాస్ ,దొడ్డి ప్రకాశ్ , రాపర్తి కిషోర్ ,గండి దుర్గా ప్రసాద్ , వాయు పుత్ర రాము ,జెట్టి ప్రసాద్ మొదలగు స్థానిక ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు



**వి మాడుగుల, సెప్టెంబరు 12, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం వీరనారాయణం గ్రామంలో స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే రమాదేవి డిప్యూటీ తాసిల్దార్ ఎం రాజా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు వీరనారాయణం సర్పంచ్ ఎల్లప్ప కొండ అప్పారావు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ జనసేన మండల పార్టీ అధ్యక్షులు కే శివాజీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు చీడికాడ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ మరియు చీడికాడ తాసిల్దార్ మాడుగుల రేషన్ డీలర్లు అసోసియేషన్ అధ్యక్షులు మూర్తి మండలంలో ఎంపీటీసీలు సర్పంచులు కోపరేటివ్ అధ్యక్షులు రేషన్ డీలర్స్ వివిధ అనుబంధ సంఘ నాయకులు టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఆనాటి ముఖ్యమంత్రి అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన కిలో రెండు రూపాయలు బియ్యం ఇవ్వడం జరిగిందని పేద ప్రజలు కడుపుకి పట్టెడు అన్నం పెట్టిన ఆనాటి టిడిపి ప్రభుత్వం అన్నారు అదేవిధంగా నెలలో 25 రోజులు రేషన్ ఇవ్వడం జరుగుతుందని ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా ప్రతిరోజు రేషన్ ఇస్తారని అన్నారు ఈ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా బియ్యం తీసుకోవచ్చు అని ఆయన అన్నారు ఎవరైనా వృద్ధులు ఉంటే ఇంటికి రేషన్ డీలర్ స్వయంగా వెళ్లి బియ్యం ఇస్తారని అన్నారు అనంతరం రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మూర్తి ఆధ్వర్యంలో రేషన్ డీలర్స్ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కు సన్మానించారు.

**CHANGE OF NAME**

I, PADALA ADHILAKSHMI, W/O (Late) PADALA APPARAO, Ex Service in Army, Rank: NAIK, Residing at D.No : 31-1-18, South jail Road, Near VivekanandaStatue,Allipuram, Visakhapatnam -530020. Changed my name from Adhi Lakshmi(old name) to PADALA ADHI LAKSHMI (New name) Henceforth my name being called as PADALA ADHI LAKSHMI for all future correspondences.




# ఘనంగా పైడిమాంబ పందిరిరాట మహోత్సవం



**విజయనగరం, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర కల్పవల్లి, విజయనగరం ఇలవేలుపు శ్రీ పైడితల్లి అమ్మవారి పందిరిరాట మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ముందుగా అమ్మవారి చదురగుడి వద్ద ముహూర్త సమయానికి పందిరిరాట వేశారు. రైల్వే స్టేషన్ సమీపంలోని వనంగుడి వద్ద కూడా ఈ మహోత్సవాన్ని నిర్వహించతో అమ్మవారి సినిమాను సంబరాలకు శ్రీకారం చుట్టినట్టయింది. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కే.శిరీష, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకట్రావు, ఆలయ పూజారులు, అధికారులు కూటమి నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**రూ.1.8 కోట్లతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే అదితి గజపతి**

పైడితల్లి అమ్మవారి ఆలయ విస్తరణ పనులు పండుగ తర్వాత ప్రారంభించి, వచ్చే ఏడాది పండుగ నాటికి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు చెప్పారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ సుమారు రూ.కోటి 80 లక్షలతో ఈ అభివృద్ధి పనులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ పనులకు టెండర్లను పిలవడం జరిగిందని, చండీయోగం ముగిసిన వెంటనే పనులను ప్రారంభిస్తామని చెప్పారు. అమ్మవారి పండుగను ఈ ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు సూచనల మేరకు ఈ ఏడాది కూడా భక్తులకు పైడితల్లి అమ్మవారి ఉచిత దర్శన అవకాశాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# తెలుగు వారి గుండెచప్పుడు నారా లోకేష్

**– ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు**



**భోగాపురం, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి ఒక బ్రాండ్ అంబాసిడర్గా, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే మంత్రి నారా లోకేష్ అని మరోసారి గర్వంగా చెప్పుకోవడం అభినందనీయమని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, తెదేపా నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. శుక్రవారం భోగాపురం మండలం పోలిపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేపాల్లో జరుగుతున్న అల్లర్ల కారణంగా అక్కడే చిక్కుకున్న తెలుగువారి బాధలు వర్ణనాతీతం. పెద్ద మనసుతో తక్షణ కర్తవ్యంగా అక్కడున్న తెలుగువారిని సురక్షితంగా మన రాష్ట్రానికి తీసుకురావడంపై ఆయన చేసిన సాంకేతిక విప్లవం విజయవంతమైంది. అందరినీ అలర్ట్ చేస్తూ ఒక బృందంగా మన రాష్ట్రానికి తీసుకురావడంలో ప్రత్యేకించి మంత్రివర్యులు లోకేష్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో తీసుకునే నిర్ణయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ముందుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలుగు వారు ఇంతగా అల్లాడిపోతున్న జగన్ రెడ్డి కనీసం స్పందించ లేదు సరికాదా, తప్పుడు ఆరోపణలు చేయడంలో జగన్ ముందుంటారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు అకిరి ప్రసాద రావు, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి దంగా భూలోక, నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి అవనపు సత్యనారాయణ, నెల్లిమర్ల కౌన్సిలర్ కళావతి, యూనిట్ ఇంఛార్జి మొంగం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నెమలాం పశువుల ఆసుపత్రికి గ్రహణం వీడదా..?



**తెర్లాం సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ :** గత కొన్ని సంవత్సరాలుగా నెమలం పశువుల ఆసుపత్రి శిథిలావస్థితిలో కొట్టుమిట్టాడుతున్న అధికారులకు కానరాక పోవడం శోచనీయం అంటూ ఆ గ్రామస్తులు తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందులో పని చేసే డాక్టర్ సైతం ఉద్యోగ సిబ్బంది దిన దిన గండంలో బ్రతుకుతూ నిర్విరామంగా సేవలు అందిస్తున్న ఆ భవన మరమ్మతులు గురించి గానీ వేరే భావనలోకి మార్పిడి గాని చేయకపోవడం దురదృష్టంగా పేర్కొంటున్నారు. ఇటీవల అందులో పనిచేసే సిబ్బంది రవి అనే ఉద్యోగి నాగుపాము కాటుకు గురై ప్రథమ చికిత్సకోసం పెరు మాలి ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రిలోతీసుకోవడం తదనంతరం రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స తీసుకున్న ఫలితం కాన రాక పోవడం తో శ్రీకాకుళం జిమ్స్ ఆసుపత్రికి తరలించి వైద్య నిపుణులు అతనిని బ్రతికించి పుణ్యం కట్టుకున్నారని ఆ గ్రామస్తులు తెలిపారు. కాగా ఆ ఆసుపత్రి పాములకు నిలయంగా మారిన ఒకరు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నా అధికారులకు కానరాకపోవడం శోచనీయమన్నారు. మరి .. ఆ ఆసుపత్రి కి మోక్షం ఎప్పుడు రానుందో.. భవన నిర్మాణం ఎపుడు జరుగునుందో.. తాత్కాలికంగా నైన మరో భవనానికి మారేదెప్పుడో..వేచి చూడాల్సిందే అని స్థానికులు అంటున్నారు.

# జిల్లా కలెక్టర్ అంబేద్కర్కు ఘన సన్మానాలు



**విజయనగరం, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్కు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. జిల్లా నుంచి బదిలీ అయిన నేపథ్యంలో శుక్రవారం కలెక్టర్ అంబేద్కర్ ను పలువురు జిల్లా అధికారులు, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో రెవెన్యూ అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది కలెక్టర్ ఛాంబర్లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. శాలువలతో సత్కరించారు. పలువురు ప్రజా ప్రతినిధులు కూడా కలెక్టర్ను కలిసి అభినందించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, సెప్టెంబర్ 12: మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గంలో కొందరు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి, రూ19,55,885/- లలి సీఎం సహాయనిధి చెక్కులను కోటలో శుక్రవారం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగా రావు (బేబీ నాయన) 36 మంది లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు శ్రీ బేబీనాయన మాట్లాడుతూ, బొబ్బిలి నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తుందని, వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్దకొడుకువలే బాధ్యత తీసుకుని, ప్రతిఒక్కరికీ అండగా నిలుస్తూ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే మూడు మార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా కూడా తీసుకురానంత సిఎం రిలీఫ్ ఫండ్ తాను సంవత్సర కాలంలో తెచ్చానని గుర్తుచేశారు. ఇది ఎవరినీ నొప్పించాలనో లేక తన గొప్పకోసమో చెప్తున్న మాటలు కాదని, ప్రజలకు సహాయం చేయాలనే ఆకాంక్ష నాయకులకు ఉండాలని అన్నారు. సీఎం సహాయనిధి చెక్కులను అందుకొన్న 36 మంది లబ్ధిదారులు సీఎం చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే బేబీనాయనకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జూడో పోటీలకు 50 మంది ఎంపిక



**రామభద్రపురం, సెప్టెంబరు 12 (మేజర్ న్యూస్) :** రాష్ట్రస్థాయి జూడో పోటీలకు 50 మంది విద్యార్థులు ఎంపికైనట్టు జిల్లా జూడో అసోషియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొత్స రత్నకిశోర్ తెలి పారు. మండల పరిధిలోని ఆరికతోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అండర్-14,17,19 జిల్లా జూడో జట్టు ఎంపిక నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 25 పాఠశాలలకు చెందిన 250 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో 25 మంది బాలికలు, 25 మంది బాలురు రాష్ట్రస్థాయి జూడో పోటీలకు వెళ్లనున్నారని తెలిపారు. జిల్లా జూడో కార్యదర్శి విజయ ఎలక్ష్మీ పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిది పెంకి శేఖర్, రామభద్రపురం జెడ్పీ పాఠశాల పీడీ బెవర రామారావు, మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమల ప్రసాద్, పాఠశాల ప్రధానోపద్యాయులు జి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చెరువే..!

**– కార్యాలయంలోకి అడుగుపెట్టలేని దుస్థితి**

**– వెనుక నుంచి మార్గమే రాకపోకలకు మార్గం**

పూసపాటిరేగ: మండల కేంద్రమైన రేగలో భారీగా కురిసిన వర్షానికి తాసిల్దార్ కార్యాలయం ఆవరణ చెరువుల తలపించే విధంగా మారింది. దీనితో వివిధ పనుల మీద కార్యాలయం కి వెళ్లేవారు వరద నీరు చెరువుల తలపించే విధంగా ఉండడంతో ఆ భరత్ నీటిని దాటుకొని వెళ్లాల్సి వచ్చింది. కార్యాలయానికి చెందిన అధికార సిబ్బంది ముందు కార్యాలయం ఆవరణ భాగం ఇబ్బందికరంగా మారడంతో తమ వాహనాలను వెనుక భాగం నుంచే పెట్టుకోవడంతో పాటు రాకపోకలను కూడా వినుకుమార్ నుంచే సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. గత భారీ వర్షాలు కూడా కార్యాలయం ఆవరణ వరద నీటిని తలపించే విధంగా ఉండడంతో పలువురు ఇబ్బంది పడాల్సి వచ్చింది. తాజాగా కురిసిన వర్షానికి కూడా కార్యాలయం ఆభరణ



జలమయంగా మారడంతో ప్రజలకు ఇబ్బందులు చెప్పలేదు. ఇప్పటికైనా అధికారి సిబ్బంది కార్యాలయం ఆవరణను నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని మండలానికి చెందిన పలువురు కోరుతున్నారు.

# వాడిగా వేడిగా సర్వసభ్య సమావేశం..

### - యూరియా పంపిణీపై రగడ..



**నరసన్నపేట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల పరిషత్ సమావేశం శుక్రవారం వాడిగా వేడిగా కొనసాగింది. ప్రధానంగా యూరియా సరఫరా పై సభ్యులు అధికారుల తీరుపై మండిపడ్డారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదని సభ్యులు అన్నారు. స్థానిక ప్రతినిధులను వ్యవసాయ అధికారులు కనీసం సంప్రదించడం లేదని అధికార పార్టీ నాయకులకే వత్తాసు పలుకుతూ యూరియాను పక్కదారి పట్టిస్తున్నారని వ్యవసాయ అధికారుల తీరుపై సభ్యులు ఘాటుగా స్పందించారు. ఎంపీపీ ఆరంగి మురళీధర్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ శాఖపై మాట్లాడుతుండగా స్థానిక ప్రజా ప్రతినిధులు ఆమె ప్రసంగాన్ని అడ్డుకున్నారు. యూరియా కంపెనీలో అవకతవకలు జరిగాయని, అధికార పార్టీ నాయకులకు వందలాది బస్తాలు అందజేశారని, రైతులకు అన్యాయం చేశారని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు అన్నారు. వంశధార కాలువ పనులలో నాణ్యత లోపించిందని, పనుల పర్యవేక్షణలో అధికారుల లోపం ఉందని ఏఈని నిలదీశారు. పల్లె పండుగ పనుల్లో పనులు నిర్వహించిన వాటికి బిల్లులు చెల్లించలేదని సర్పంచ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొలాయి అందించేందుకు రోడ్లు తవ్వేసి అలా విడిచి పెట్టారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుల తీర్మానం లేకుండా భూమి పూజ నిర్వహించడంపై ఎంపీటీసీలు అధికారులను ప్రశ్నించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి ప్రతినిధి చింతు రామారావు, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, మండల విప్ వైశ్యరాజు కేశవరాజు, ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు స్థానిక విలేకరులను ఆహ్వానించకపోవడం కొసమెరుపు, గతంలో మండల పరిషత్ సమావేశాలకు స్థానిక విలేకరులను ఆహ్వానించేవారు. శుక్రవారం నాటి సమావేశాలకు కనీస సమాచారం అందించలేదు...

## శ్రీకాకుళం




## చట్టాలు, నైపుణ్యాభివృద్ధి కోర్సులపై విద్యార్థులకు అవగాహన



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** చట్టాలు, నైపుణ్యాభివృద్ధి కోర్సుల పై విద్యార్థినీ విద్యార్థులకు మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ఐ. విమల అవగాహన కల్పించారు. 10 డేస్ పది రోజుల పాటు విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, పిల్లల కొరకు ఉన్న పథకాలు, చట్టాలు, నైపుణ్యాభివృద్ధి కోర్సులు కోసం శాంతినికేతన్ కాలేజీలో విద్యార్థిని విద్యార్థులుకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా అర్బన్ ప్రాజెక్ట్, వన్ స్టాప్ సెంటర్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు ఎపియం అక్రమాలపై యం యం యస్, విఓఏ ధర్నా

### - ఇ మెయిల్ ద్వారా కలెక్టర్‌కు పిర్యాదు

### - ఎపియం లలితకుమారి అక్రమాలపై విచారణ జరిపించండి.



**కొత్తూరు, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల వెలుగు ఎపియం లలితకుమారి అక్రమాలు వేధింపులకు నిరసనగా వెలుగు కార్యాలయం ఎదుట మండల మహిళా సమాఖ్య , మరియు విఓఏ లు సయుక్తంగా ఆందోళన చేపట్టారు. ఎపియం లలితకుమారి అక్రమాలు, విధులు నిర్వహణ పట్ల బాధ్యతా రాహిత్యం, విఓఏ పట్ల దురుసుగా ప్రవర్తించడం, వేధింపులకు నిరసనగా ఆందోళన చేపట్టమని , ఆమె లో మార్పు రాకపోవడం తో చర్యలు కోసం ఇ మెయిల్ ద్వారా జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. పిర్యాదు కాపీలను డ్వామా పిడి కి పంపించినట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా యం యం యస్ అధ్యక్షురాలు రవ్వల జయమ్మ మాట్లాడుతూ,సమైక్య సమావేశాలు పెట్టినప్పుడు గ్రామ సంఘ అధ్యక్షులమని గౌరవించకుండా పరుష పదజాలం తో సంభోదిస్తూ నానా దుర్భాషలాడుతూ కించపరచి మాట్లాడుతున్నారని ఆమె పేర్కొన్నారు.మండల మహిళా సమైక్య చేసిన తీర్మానాలు ప్రక్కన పెట్టి ఆమెకు ఇష్టం వచ్చినట్లు నమోదు చేస్తున్నారని, మినిట్ పుస్తకాలు ఇవ్వకుండా తనవద్ద అట్టిపెట్టి ఉంచుకొంటున్నారని అన్నారు.గ్రామ సంఘ తీర్మాణాలు చేసి పుస్తకాలు గ్రామ సంఘాలకు ఇవ్వకుండా విఓఏ లపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు.యం యం యస్, మరియు ఉల్లాస్ నిధులు నా సంతకాలు తీసుకొని ఆమె స్వంత ఏకౌంట్ లో వేయాలని చెప్పినప్పుడు నేను వ్యతిరేకించగా నాపై కక్ష గట్టి సమసవేశాలలో వేదిస్తున్నారని అధ్యక్షురాలు జయమ్మ కలెక్టర్ కు పంపిన పిర్యాదు పేర్కొన్నారు. రోజై ఉమ అనే మహిళా మాట్లాడుతూ మహిళా సంఘాల రుణాలు అడిగినప్పుడు ఎటువంటి సమాధానం చెప్పకుండా, తాను పెట్టిన యస్ సి అంటరానితనం కేసుకు సాక్ష్యం చెప్పాలని వేది స్తున్నారని అన్నారు. ఉల్లాస్, నిర్వహించిన వివిధ సర్వేలు నిర్వహించిన వారికీ ప్రభుత్వం మంజూరు చేసిన రెమ్యూనిరేషన్ ఇవ్వకుండా నిధులు దుర్వినియోగం పై దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. విధులు నిర్వహణ లో బాధ్యతారాహిత్యం వల్ల సంఘాలు అభివృద్ధి చెందలేదని, ఆమె అక్రమాలు పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. యంపిడిఓ నీరజ కు పిర్యాదు చేశారు.కార్యక్రమం లో మహిళా అధ్యక్షులు పోర్ణ శ్రావణి, బోనంగి నాగమ్మ ,పొత్తర కొండ పార్వతి పా ల్లశెట్టి సింహాద్రమ్మ ,బి భారతి, యస్ శిరీష ,అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులూ ఎరువులకు ఆందోళన చెందకండి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** రైతులూ ఎరువులకు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రైతులను భరోసా కల్పించారు. శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కు పలువురు రైతులు తమకున్న ఎరువుల సమస్యలపై కలెక్టర్ కు వివరించారు. డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో రైతుల రెండవ సారి ఎరువులు ఇంకా అందలేదని, ఎరువులు ఎప్పుడు వస్తాయని కలెక్టర్ ను అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంత భూమి ఉందని, యూరియా వచ్చిందా లేదా, ఇంత వరకు యూరియా తీసుకున్నారా, లేదా, ఎన్ని బస్తాలు తీసుకున్నారు, తీసుకుంటే ప్రభుత్వం నుండా లేక ప్రైవేటు వారి నుండా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఇంత వరకు యూరియా తీసుకోని రైతులకు సంబంధించి సంబంధిత మండల వ్యవసాయ అధికారులకు తెలియజేసి తక్షణమే యూరియా అందే విధంగా చర్యలు చేపడతామని రైతులకు ఆత్మస్థైర్యాన్ని అందించారు. పలువురు రైతులు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ఫోన్‌లో నేరుగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వారి వారి సమస్యలను కలెక్టర్ కు వివరించారు. ఎరువుల పై రైతులు ఆందోళన చెందవద్దని రెండు రోజుల్లో ఎరువులు వస్తాయని, రైతులు ఎరువులకు ఆందోళన చెందవద్దన్నారు. డయల్ యువర్ కలెక్టర్ ఫోన్ నంబర్లు 08942222565, 08942222648.

## మినీ గోకులం షెడ్ అవకతవకలపై విచారణ



**సారవకోట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** గొర్రె బంధ పంచాయతీ కోన వాని పేట గ్రామం పాండ్రంగి నారాయణమ్మ కు మినీ గోకులం షెడ్డు మంజూరు చేయగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు నుండి 85,297 రూపాయలు ఆమె బ్యాంకు ఖాతాలో ఈ నిధులు జమ చేయకుండా సాంకేతిక సహాయ కులైన దామోదర్ రావు గొర్రె బంద పంచాయతీ క్షేత్ర సహాయకులు గొద్దు సరస్వతి భర్త మాధవరావు బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు ఇదే గ్రామానికి చెందిన కొందరు ఎంపీడీవోకు ఫిర్యాదులు అందజేసిన ఫిర్యాదు పై ఫిర్యాదు పై ఏ పి డి లోకేశ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో విచారణలు చేపట్టారు వీటితోపాటు పని ప్రదేశాలలో పనుల యొక్క వివరాలతో బోర్డులు నిర్మాణం చేయనట్లు ఫిర్యాదులు పై విచారణలో చేపట్టడం జరిగింది ఈ విచారణలో ఏపీవో నారాయణరావు టి ఏ దామోదరరావు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### - పలాస జూనియర్ సివిల్ జడ్జి మాధురి

**పలాస, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి కోరారు.ఈ సందర్భంగా పలాస బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్ (ఘని) మాట్లాడుతూ నేడు శనివారం పలాస కోర్టు ఆవరణలో న్యాయమూర్తి మాధురి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ బడుతుందని అన్నారు.పలాస బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్,సెక్రటరీ, కోశాధికారి మరియు పలాస బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యులేటర్,పలాస అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్,అదే విధంగా కోర్టు సూపరింటెండెంట్, కోర్టు సిబ్బంది, కాశీబుగ్గ,వజ్రపుకొత్తూరు, పోలీసు సిబ్బంది, పలాస ఎక్సైజ్ సిబ్బంది యావన్మంది జాతీయ లోకదాలత్ లో పాల్గొని,సిబ్బందికి సహకరించి అధిక సంఖ్యలో సివిల్, క్రిమినల్ తదితర ప్రీ లిటిగేషన్ కేసులను కూడా రాజీ చేసి,పలాస కోర్టును ను ముందంజలో ఉంచాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్ కోరారు.



# మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు సన్నద్ధం కావాలి



- అన్న ప్రసాద, భోజనశాల, రస వర్గాల పరిశీలన..
- రానున్న మార్గశిర మాసోత్సవాలపై అధికారులతో చర్చించిన కలెక్టర్..

**విశాఖపట్టణం, సెప్టెంబర్12, మేజర్ న్యూస్ :** మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు సన్నద్ధం కావాలని, ఇప్పటి నుంచే సంబంధిత అభివృద్ధి పనులు మొదలు పెట్టి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనాలు కల్పించాలని, నాణ్యమైన అన్నప్రసాదం అందించాలని హితవు పలికారు. శుక్రవారం ఆకస్మికంగా ఆలయాన్ని తనిఖీ చేసిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. ధర్మదర్శనం క్యూలైన్లతో పాటు ఇతర క్యూలైన్లను, భక్తుల తాకిడికి అనుగుణంగా ఏర్పాట్లు ఉన్నాయా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అన్న ప్రసాదం భోజన శాలను సందర్శించి అక్కడ వినియోగించే సరకులను చూశారు. రికార్డులను తనిఖీ చేశారు. రాబోయే మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయ అధికారులు అనుసరించబోయే విధానాలపై ఆరా తీశారు. ఆలయ పరిసరాల్లో ఉన్న అన్ని ద్వారాల వద్ద గేట్లు, క్యూలైన్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత మ్యాపులను పరిశీలించారు. గత పొరపాట్లను పునరావృతం కాకుండా మార్గశిర మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అమ్మవారి విశిష్టతను కాపాడుతూ భక్తులకు తగిన విధంగా మౌలిక వసతులు కల్పించాలని, దర్శనాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పర్యటనలో ఆయన వెంట ఆలయ ఈఈ వెంకట రమణ, ఏఈవోలు, ఇతర అధికారులు ఉన్నారు.

# టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 23 వినతులు



**విశాఖపట్నం, సెప్టెంబర్12, మేజర్ న్యూస్ :** మహా విశాఖపట్నం నగం పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 23 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు.శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 23 వినతులు స్వీకరించడం జరిగినదని , అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 02, 3వ జోన్ కు 03, 4వ జోన్ కు 02, 5వ జోన్ కు 05, 6వ జోన్ కు 01, 8వ జోన్ కు 09 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను / ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫారం కార్యక్రమంలో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# శాశ్వత భవనం కల్పించండి..!



## ఎమ్మెల్యే కి డ్వాక్రా మహిళల వినతి

గోపాలపట్నం,సెప్టెంబర్12 మేజర్ న్యూస్ : ప్రహ్లాదపురంలో డ్వాక్రా సంఘం మహిళకు సమావేశాలు జరిపించుకోవడానికి ప్రభుత్వ పథకాలు తెలుసుకోవడానికి ఎటువంటి భవనం లేకపోవడం వలన ఇబ్బందులు గురవుతున్నామని ప్రహ్లాదపురం.1,2,57 డ్వాక్రా సంఘం మహిళకు గురువారం జీవీఎంసీ 93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నాని కలిసి వినతి పత్రం అందించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు మాట్లాడుతూ రోడ్ల మీద,ఆలయాల దగ్గర సమావేశాలు పెట్టుకునే పరిస్థితి కలుగుతుందని డ్వాక్రా సంఘాల మహిళలకు భవనం నిర్మించవలసిందిగా కార్పొరేటర్ కన్నాని కోరారు.స్పందించిన కార్పొరేటర్ రాపర్తి కన్నా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి మీ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో 69 వ వార్డు మాజీ కార్పొరేటర్, రాపర్తి శైలజ ఆర్పి కమలాదేవి, ఆశ,డి.సుజాత కుమారి, దాసరి అనురాధ,కొప్పర సుజాత,శిరం రాజేశ్వరి, గంగ శ్యామల, గంగ ధనలక్ష్మి,కామాడ జ్యోతి,కర్రి లక్ష్మి,శిరీష రేణుక,తదితరులు పాల్గొన్నారు.

# కేర్‌లో రోబోటిక్ శస్త్ర చికిత్స విజయవంతం



ఆరిలోవ, సెప్టెంబర్12, మేజర్ న్యూస్ : క్లిష్టమైన క్యాన్సర్ శస్త్ర చికిత్సలో ఒకటైన అతి ప్రాణాంతకమైన ప్యాంక్రియాటిక్ శస్త్ర చికిత్సను పూర్తి రోబోటిక్ సాయంతో రాష్ట్రంలో మొదటిసారిగా ఇద్దరు రోగులకు ఆరిలోవ కేర్ ఆస్పత్రి విజయవంతంగా నిర్వహించి రికార్డు సాధించింది. ఈ మేరకు ఆరిలోవ కేర్ ఆస్పత్రి వైద్య నిపుణులు శుక్రవారంవిలేకరుల సమాసం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. గ్యాస్ట్రోఎంట్రాలజీ, రోబోటిక్ సర్జరీ విభాగం క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ విశ్వ దాస్ఆధ్వర్యంలో విన్ని రోబోటిక్ సర్జికల్ సిస్టం సహాయంతోజి శేషగిరిరావు(65), కె శుభమని(52) రోగులకుప్యాంక్రియాటిస్ ప్రాంతంలో క్యాన్సర్ కనుతులను తొలగించి 5రోజుల్లో డిస్చార్జ్ చేశామని కేర్ యాజమాన్యం తెలిపింది. డాక్టర్ బాస్ మాట్లాడుతూప్యాంక్రియాటిస్ వలన రోగులు కామెర్లు, తీవ్రమైన కడుపు నొప్పి, బరువు తగ్గడం వంటి సమస్యలతోతమ ఆస్పత్రిని సంప్రదించారు అన్నారు. సర్జరీ జరిపిన 24 గంటల్లోనే రోగులు నడవగలిగారన్నారు. కేర్ ఆస్పత్రిసి ఓ మయూక్ చౌదరి మాట్లాడుతూ ప్రపంచ స్థాయి క్యాన్సర్ వైద్యం అందించడమే లక్ష్యంగా అత్యాధునిక పరికరాలు, చికిత్స ప్రమాణాలు పాటిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో చికిత్సకు సహకరించిన వైద్య బృందం కూడా పాల్గొని ప్యాంక్రియాటిక్ వ్యాధి రాకుండాఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.

# బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ

**- సమన్వయకర్త మొల్లి అప్పారావు**



ఆరిలోవ, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 10 వ వార్డు, వివేకానందనగర్ లోవార్డు అధ్యక్షుడు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు హాజరయ్యారు.అనంతరం గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని కరపత్రాన్ని అందజేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్నప్పటికీ మేనిఫెస్టోలో చెప్పిన హామీలను విస్మరించి,ప్రజలను ఏవిధంగా మోసం చేశారో వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి విభాగం కార్యదర్శి చొక్కర శేఖర్,జిల్లా కార్యదర్శి బోండా శ్రీను,మాజీ ఎడ్యుకేషన్ డైరక్టర్ పతివాడ వెంకటలక్ష్మి,సారిపిల్లి శ్రీను,నర్సింమూర్తి,తులసి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు ఏపీటీఎఫ్ వినతి



ఆనందపురం సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలు రెండవ రోజు ఆనందపురం తాసిల్దార్ వినతిపత్రం అందజేశారు.ఈ నిరసన కార్యక్రమం ఏపీటీఎఫ్ మాజీ అధ్యక్షుడు గంగాధరుడు సారధ్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల హక్కుల కోసం, విద్యా రంగం అభివృద్ధి కోసం నిరసనల రూపంలో పోరాటం తప్పనిసరి అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, మహిళా ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వంపై తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వరాహమూర్తి, బోజంగి శ్రీనివాస, ఆర్.ఏ. నాయుడు, బాబురావు, ఎల్.కొండాజీ, తర్లువాడ శ్రీదేవి, రాజేశ్వరి, సత్యగౌరి తదితరులు పాల్గొన్నారు.

# అనంతవరం జడ్పీ హైస్కూల్లో ముందుగానే హిందీ దివస్



పద్మనాభం,సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్: పద్మనాభం మండలం అనంతవరం పంచాయతీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 14 హిందీ దివాసును పురస్కరించుకొని ముందుగానే ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా కొంతమంది కవులు, జాతీయ నాయకులు, ఉద్యమనాయకులు,అభ్యుదయ మహానుభావుల పాత్రలో విద్యార్థులు అలరించారు.ముఖ్యంగా కబీర్, రహీం, తులసీదాస్, సూర దాస్, స్వామి వివేకానంద, ఝాన్సీ లక్ష్మీబాయి, భారతమాత, అబ్దుల్ కలాం, మీరా బాయి వంటి వినూతనమైన పాత్రలతో అలరించడం జరిగింది. ప్రత్యేకంగా దింసా నృత్యంతో విద్యార్థులు అందరినీ అలరించడం జరిగినది. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రధానోపాధ్యాయుడు ఎం వి కృష్ణకుమార్, హిందీ ఉపాధ్యాయుడు గుప్తా,వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకట్‌రాజు,తదితర ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగినది. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి శ్రేయస్సుకు పని చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ..

## ఎమ్మెల్యే గణబాబు



గోపాలపట్నం సెప్టెంబర్12 మేజర్ న్యూస్ :తెలుగు వారు ఎక్కడ ఆపదలో ఉన్న వారికి భరోసా కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. గతంలో గోల్ఫ్ దేశంలో ఇన్సడెంట్ ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న సమయంలో మా పార్టీ అధికారంలో లేనప్పటికీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తెలుగువారి పక్షాన చంద్రబాబునాయుడు నిలబడ్డారని ప్రజలను సురక్షితంగా వారి స్వస్థలాలకు తీసుకు రావడానికి కృషి చేసారు నేపాల్లో తెలుగు వారిని గుర్తించి 24 గంటలో వారి స్వస్థలానికి తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వంలో మంత్రి నారా లోకేష్ దొరుకుతుంది అని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలుకు పూర్తిగా ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల పైన పూర్తి శ్రద్ధ శక్తులతో పనిచేస్తుందని తెలిపారు.గత ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారని గుర్తు చేశారు.గత 5 సంవత్సరాల్లో వైసీపీ పాలనలో జగన్ రెడ్డి తాడేపల్లి పరిమితమయ్యారు అని అన్నారు గత ఐదేళ్ల పాలల్లో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిందని మీడియా సమావేశంలో గణబాబు వైసీపీ పై మండిపడ్డారు.

# రోగులకు మెరుగైన సేవలందించాలి



## కేజీహెచ్ విభాగాధిపతులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం

విశాఖసిటీ,సెప్టెంబర్12 మేజర్న్యూస్ ః కేజీహెచ్లోని అధికారులు, వైద్యులు సమన్వయంతో రోగులకు నాణ్యమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కేజీ హెచ్ ను తనిఖీ చేసిన ఆయన అన్ని విభాగాల హెచ్.వో.డి.లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మౌలిక వసతుల కల్పన, వివిధ అభివృద్ధి అంశాలపై లోతుగా సమీక్షించారు. ఆయా విభాగాల పరిధిలో ఉన్న సమస్యలు, కావాల్సిన సహకారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఏర్పాటు చేయాల్సిన వసతులు, కొనుగోలు చేయాల్సిన పరికరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు.ఈ సందర్భంగా పలు అంశాలను ప్రస్తావించిన ఆయన వైద్యాధికారులు సమన్వయం వహించాలని, రోగులకు సేవలందించటంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. అన్ని విభాగాల్లో పనితీరు ఇంకా మెరుగుపడాలని, సేవల్లో నాణ్యత కొరవడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు కార్యాచరణపై సమీక్షించిన ఆయన వైద్యాధికారుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ బి.వి. రమణ, ఆర్.ఎం.వో. శ్రీహరి, ఏపీ ఎంఎస్ఐడీసీ ఈఈ బంగారు నాయుడు, ఇతర విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించండి

అక్కయ్యపాలెం సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ : సీతమ్మధార అల్లూరి విగ్రహం నుండి వర్షం లోనే ప్రదర్శన.టిడ్కో గృహాలకు మౌళిక సదుపాయాలు మరియు మంచినీటి సమస్యపై..టిడ్కో గృహాలకు మౌళిక సౌకర్యాలు కల్పించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ( సిపిఐ) ఆధ్వర్యంలో పోరాటం సాగిస్తున్నది. టిడ్కో గృహాలు నిర్మించి ఎనిమిది సంవత్సరాలు దాటినప్పటికీ టిడ్కో గృహాలకు మౌళికసౌకర్యాలు కల్పించలేదు. ఐతే లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేసి ఈఎంఐలు కట్టించుకుంటున్నారు. ఐనప్పటికీ లబ్దిదారులు రుణాలు చెల్లించినప్పటికీ, రుణాలు భారీగా పెంచి లబ్ధిదారులను ఇక్కట్లకు గురి చేస్తున్నారు. ఒక్కొక్క లబ్దిదారుడు ఈఎంఐ కింద రూ.2200 కట్టాల్సి ఉండగా, వడ్డీల మీద వడ్డీ వేసి రూ.4500 చెల్లించాలని లబ్ది దారుల పై ఒత్తిడి తెచ్చి గృహాలను జప్తు చేస్తామని బ్యాంకుల వారు బెదిరిస్తున్నారు. తమరు దయవుంచి టిడ్కో గృహాలకు మౌళిక సౌకర్యాలు కల్పించి, బ్యాంకుల ఒత్తిడి పై తగు చర్యలు తీసుకోవాలని మరియు 2017-2019 సంవత్సరంలో పిఎంఏవై - యుహెచ్ లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారులను తొలగించి వారు స్థానంలో నవరత్నాల పేరుతో వైసీపీ ప్రభుత్వం కొత్త పేర్లు నమోదు చేయించింది. వీటిని అదునుగా తీసుకొని యూసీడీ ఆఫీసులో అధికారులతో కుమ్మక్కైయి దళారులతో 25 వేల రూపాయలు కట్టించుకొని రిజిస్ట్రేషన్ చేయడమైనది. 2018లో లక్ష రూపాయలు కట్టిన లబ్దిదారుల పేర్లును తొలగించి బినామీలను ఇచ్చి వ్యాపారం చేస్తున్నారు వీరి అక్రమాలపై ఎంక్వయిరీ చేయవలసిందిగా కోరుతున్నాము.

ప్రధానమైన మంచినీటి సమస్య ...

ఏ.పి టిడ్కో విశాఖపట్నం ట్రై జంక్షన్, తలారివానిపాలెం మరియూ దువ్వాడ నందు 4800 గృహాలకు సంబందించి రోజుకు 26 లక్షల లీటర్లు



నీరు అవసరం ఉంది. దీనికి సంబంధించి పినమడక జంక్షన్ నుంచి ట్రై జంక్షన్ లేఔట్నకు 6.8 కోట్లు రైల్వే క్రాసింగ్ పనులతో కలిపి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఏ పి టిడ్కో నందు నిధుల కొరత వలన ఈ పనులు జీవిఎంసి వారు చేయమని ఏ.పి టిడ్కో ఏండి వారిని కోరినారు. జీవిఎంసి కమిషనర్ వారు 6.8 కోట్లు, 1.3 కోట్లు అమృత్ 2.0 నిధుల నుండి 5.5 కోట్ల నుండి జీవిఎంసి జనరల్ ఫండ్ నుండి అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ కొరకు ప్రతిపాదనలు జనవరి 2025న పంపినారు. ఈ పనికి సంబంధించి లాంటి ఉత్తర్యులు లభించలేదు.ఎం ఎల్ ఎ విష్ణు కుమార్ రాజు ఇంత వర్షం లోను లబ్ధిదారులు అందరిని ఆప్యాయంగా వారి కార్యాలయంలోకి తీసుకెళ్లి మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు పొందిన వారందరికీ మంచినీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పన కోసం ఇప్పటికే శాసనసభ కార్యదర్శి కి ప్రశ్న పంపానని ఈనెల 18 న ప్రశ్న నెం 6 గా ఉందని వర్షాకాల సమావేశాలలో అసెంబ్లీ లో మాట్లాడి పరిస్కారం కోసం కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడ్కో గృహల లబ్ధిదారులు పోరాట నాయకుడు సిపిఐ గాజువాక నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఎస్ కె రహిమాన్, సహాయ కార్యదర్శి పి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం పైడిరాజు, ఎన్ నాగభూషణం టిడ్కో గృహల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా జగదీశ్వరరావు

ఆరిలోవ, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ : జీవీఎంసీ,13వ వార్డుకు ప్రాంతానికి చెందిన బెవర జగదీశ్వర రావు వైయస్సార్సీపి స్టేట్ సోషల్ మీడియా కార్యదర్శిగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమితులయ్యారు. జగదీశ్వరరావు గత పదిహేళ్లుగా వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాల్లో పని చేశారు. విద్యార్థి విభాగం నుండి చురుగ్గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ఈ స్థాయికి వచ్చినందుకు 13వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ పదవి రావడానికి సహకరించిన రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, నగర అధ్యక్షులు కే.కే రాజు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు,స్టేట్ సోషల్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ అంజి రెడ్డి కి జగదీశ్వరరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.





# సెంట్రల్ నర్సరీ లో నిర్మానాలు పూర్తి

విశాఖపట్నంసెప్టెంబర్12 మేజర్ న్యూస్ :వీ ఏం ఆర్డీ ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏంవీపీ సెంట్రల్ నర్సరీ లో ఎఫ్ ఆర్ పీ పద్ధతిలో నిర్మించిన ఎంట్రన్స్ ఆర్చ్, అంతర్గత నడక దారులు, సీటింగ్ బెంచెస్, ఆఫీస్ రూమ్, టాయిలెట్స్, విద్యుదీకరణ,మొక్కల ప్రదర్శన,అమ్మకపు స్థల ప్రదేశ అభివృద్ధి మరియు పునః నిర్మాణ పనులను సుమారు రు 99.50 లక్షల నిధులతో చేపట్టి, పూర్తయిన సందర్భంగా ఈ రోజు చైర్మన్ ప్రణవ్ గోపాల్, విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్లు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్థానిక 18వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి గొలగాని మంగవేణి, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదన్ రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ విశ్వనాథ్, సహాయక ఇంజనీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి ఆలయంలో పందిరి రాట

## - హాజరైన వెలగపూడి ప్రతాప్ రుద్ర



ఆరిలోవ, సెప్టెంబర్12, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 13వవార్డు ఆరిలోవ సెక్టర్-4 దుర్గబజార్లో గల దుర్గాలమ్మ అమ్మవారి దేవాలయం లో దుర్గదేవి నవరాత్రులు సందర్భంగా పందిరి రాట కార్యక్రమానికి విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రాట వేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత, వార్డు అధ్యక్షులు పొత్రకాండ ధర్మారావు,వార్డు టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జిరమణి,వెర్నిదుర్గనగర్ గ్రామ అధ్యక్షులు పి.ఐ. బాలరాజు, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, బీసీ సెల్ అధ్యక్షులు వాడిసేలా శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గున్నారు.

# సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఇన్చార్జ్ అధికారి



ఆనందపురం, సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ : మండలం లోని ఎల్.వి.పాలెం గ్రామంలోని సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా ఇన్చార్జ్ అధికారి శ్రీమతి ఉషా రాణి సందర్శించారు. కేంద్రంలోని షెడ్ను పరిశీలిం చిన ఆమె పలు లోటుపాట్లను గుర్తించారు. వెంటనే వాటిని సవరించి, కార్య క్రమాలను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని గ్రామ కార్యదర్శి అనురాధకు ఆదేశాలు ఇచ్చారు.ప్రభుత్వ పథకాలు ప్రతి లబ్ధిదారుని చేరేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆమె సూచించారు. లోటు పాట్లను వదిలిపెట్టకుండా తక్షణమే పరిష్కరించి, ప్రతి అంశం సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనురాధతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




## అన్ని గ్రామాల్లో మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించాలి

– ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్



**సీతంపేట సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఎ పరిధిలోని అన్ని గిరిజన గ్రామాల్లో మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. శుక్రవారం మొబైల్ ఆధార్ క్యాంప్ నిర్వాహకులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డులో సవరణల కోసం గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మొబైల్ ఆధార్ క్యాంప్ లను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మొబైల్ ఆధార్ క్యాంపులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మొబైల్ ఆధార్ క్యాంపులకు సంబంధించిన కిట్లను పీవో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ బాధితులకు ఘన స్వాగతం

– సొంత ఖర్చులతో ఎయిర్ పోర్ట్ నుంచి పార్వతీపురానికి రవాణా సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే విజయచంద్ర

– మంత్రి నారా లోకేష్ నిరంతర కృషిపై ప్రశంసలు





**సీతానగరం/పార్వతీపురం సెప్టెంబర్ 12 (మేజర్ న్యూస్) :** నేపాల్ రాజకీయ సంక్షోభం నేపథ్యంలో చిక్కుకొని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవతో గురువారం సాయంత్రం క్షేమంగా విశాఖ చేరుకున్న పార్వతీపురం మన్యం జిల్లా బాధితులను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఎయిర్ పోర్ట్ వద్ద స్వాగతం పలికారు. పార్వతీపురం, కురుపాం నియోజకవర్గాలకు చెందిన బాధితులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విమానాశ్రయం నుంచి పార్వతీపురం వెళ్లేందుకు వారికి వాహనాలు, మార్గం మధ్యలో భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం ప్రజల కష్ట, సుఖాల్లో తోడు ఉంటుందని వారికి ఏ అవసరం వచ్చినా అండగా నిలుస్తుందని ఈ ఘటనతో మరోసారి రుజువైందని కొనియాడారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ నిరంతరం పర్యవేక్షించి నేపాల్ లో చిక్కుకున్న తెలుగు ప్రజలను క్షేమంగా ఇళ్లకు చేర్చారని తెలిపారు. నాయకుడంటే లోకేష్ లా ఉండాలని ప్రశంసలు కురిపించారు.

## డిఐపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన బాలమాన్ సింగ్



**పార్వతీ పురం, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల అధి కారిగా క్షత్రి బాలమన్ సింగ్ శుక్రవారం బాధ్య తలను స్వీకరించారు. ఇంతవరకు డిఐపి ఆర్ఓగా వ్యవహరించిన ఎల్.రమేష్ పదోన్నతిపై గుంటూరుకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో సింగ్‌ను నియమిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. 2019-2021 మధ్య కాలంలో పార్వతీపురం డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా బాలమన్ సింగ్ పనిచేసారు. ఆ తదుపరి 2022లో శ్రీకాకుళం జిల్లా పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పొంది, ప్రస్తుతం పాడేరు జిల్లా పౌర సంబంధాల అధికారిగా కొనసాగుతున్నారు. పదోన్నతిని కల్పిస్తూ పార్వతీపురం సమాచార శాఖలో సహాయ సంచాలకులుగా ఈయన నియమించబడ్డారు.

నేపాల్ హింసలో చిక్కుకున్న తెలుగువారిని రక్షించడంలో

# నారా లోకేష్ కృషి ప్రశంసనీయం

– ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 12 (మేజర్ న్యూస్) :** నేపాల్‌లో ఆందోళనలు, హింసకాండలో చిక్కుకు పోయిన తెలుగువారిని సురక్షితంగా స్వస్థలాలకు చేరవేయడంలో నారా లోకేష్ చేసిన కృషి అపారమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలుగువారికి ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రమాదం తలెత్తిన ముందడుగు వేసి వారిని కాపాడే ధైర్యసాహసాలు ఆయన నాయకత్వానికి ప్రత్యేకత అని ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు. నేపాల్ లో తెలుగువారు చిక్కుకున్నట్లు సమాచారం అందిన వెంటనే అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, అమరావతికి హుటాహుటిన చేరుకొని సహాయక చర్యలు చేపట్టడం లోకేష్ మానవత దృక్పథాన్ని స్పష్టంగా చాటిందని పేర్కొన్నారు. బాధితులతో నేరుగా మాట్లాడి ధైర్యం చెప్పడం, లొకేషన్ కోఆర్డినేటర్లతో మ్యాప్ సిద్ధం చేయించడం, ఢిల్లీలోని ఏపీ భవనంలో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం వంటి చర్యలతో ఆయన వేగవంతముగా స్పందించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ సుమారు 215 మంది తెలుగువారిని సురక్షితముగా స్వదేశానికి రప్పించడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని, ఇది ప్రతి తెలుగు కుటుంబానికి గర్వకారణం అని ఎమ్మెల్యే అన్నారు. మా కురుపాం నియోజకవర్గం నుండి నేపాల్ పర్యటనకు వెళ్లిన పర్యాటకులను క్షేమముగా వారి స్వస్థలాలకు పంపించిన నారా లోకేష్ కు మా కురుపాం నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అయితే నేపాల్ ఘటనపై మాజీ సీఎం జగన్ కనీస స్పందన చూపకపోవడం ఆందోళన కలిగించే విషయమని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి విమర్శించారు. ప్రజల కష్ట సమయములో పక్కన నిలబడటం ప్రతి ప్రభుత్వానికి ప్రాధాన్యత కావాలని సూచించారు. తెలుగువారు ఎక్కడ కష్టాల్లో ఉన్న వారి వెన్నంటే నిలబడేది తెలుగుదేశం పార్టీనే అనే నిజాన్ని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది అని ఎమ్మెల్యే జగదీశ్వరి స్పష్టం చేశారు.

## సెల్ఫ్ డిఫెన్స్,శక్తి యాప్‌పై అవగాహన సదస్సు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల ప్రకారం శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్ అంకిత సురానా సూచనల ప్రకారం శుక్రవారం పాలకొండలో తమ్మి నాయుడు డిగ్రీ కాలేజ్ విద్యార్థులుకి సెల్ఫ్ డిఫెన్స్,శక్తి యాప్ డౌన్లోడ్ అండ్ రిజిస్ట్రేషన్ మరియు శక్తి యాప్ అందులో ఉండే 11 ఫ్యూచర్స్ యూజెస్ మరియు శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 112, మహిళలు రక్షణ చట్టం ,పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్ 1930, డ్రగ్స్ 1972, ఈగల్, బాల్య వివాహం మొదలైన వాటి గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.

# దసరా ఉత్సవాలు వైభవంగా జరగాలి

– సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే జయకృష్ణ




**పాలకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ కోట దుర్గ అమ్మ వారి దసరా ఉత్సవాలు ఈ ఏడాది వైభవంగా జరగాలని, అందరు సమన్వయం కావాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. శ్రీకోటదుర్గమ్మ ఆలయ ఆవరణలో శుక్రవారం ఎమ్మెల్యే అధ్యక్షతన గ్రామ పెద్దలు, అన్నిశాఖాధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను అధికారులు, గ్రామస్థులు సహకరంతోనే జరగాలన్నారు.

శ్రీ కోట దుర్గ అమ్మవారి ఆలయం అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువస్తానన్నారు. అలాగే శ్రీ కోట దుర్గ అమ్మవారి ఆలయం పాలకొండ లో ఉండడం మన అదృష్టమన్నారు. నగర పంచాయతీ, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు, అగ్నిమాపక ఇతత్రా శాఖాధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసి భక్తులకు మెరుగైన సేవలందించాలన్నారు. ప్రధాన అర్చకులు లక్ష్మీప్రసాద్‌శర్మ మాట్లాడుతూ ఏడాది భిన్నంగా 11 రోజుల దసరా ఉత్సవాలు నిర్వహించాల్సిన అద్భుతమైన అవకాశము లభించిందన్నారు. అమ్మవారి నిజరూప దర్శనం, దసరా రోజున భక్తులు రద్దీ అధికంగా ఉంటుందన్నారు.

టీడీపీ ఇన్‌చార్జ్ భూదేవీ మాట్లాడుతూ అధికారులు, స్థానిక భక్తులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆలయ కార్యనిర్వహణధికారి వివి సూర్యనారాయణ మాట్లాడుతు అందరి సహకారం తో ఈ ఏడాది అత్యంత అద్భుతంగా దసరా ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అలాగే అందరి సహకారం తమకు అవసరమాన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాంబాబు,నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజు, ఏరియా ఆసుపత్రి సూపర్‌ండెంట్ డాక్టర్ చిరంజీవి, నగర పంచాయతీ మాజీ చైర్మన్ ప్రతినిధి పల్లా కొండలరావు, వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు వెలమల మన్మథరావు, కౌన్సిలర్లు కడగల రమణ, తుమ్మగుంట శంకరరావు, కిల్లారి మోహనరావు, బాబి, టీడీపీ నాయకులు కర్నేన అప్పలనాయుడు, గండి రామి నాయుడు, గంట సంతోష్,తేజోవతి, గర్భన సత్తిబాబు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులున్నారు.

## పత్ర కషాయాలతో అధిక పంట దిగుబడి



**బాడంగి, సెప్టెంబర్ 12 (మేజర్ న్యూస్) :** మండలంలోని ముగడ యూనిట్ పరిధిలోని మల్లంపేట గ్రామంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఎల్-వన్ వై.ఈశ్వరరావు అధ్వర్యంలో గ్రామ సర్పంచ్ వంగపండు పద్మావతి సమక్షంలో 100 లీటర్ల నీమాస్త్రం రైతులతో కలిసి సామూహికంగా తయారు చేసి అనంతరం రైతుల పొలాల్లో ద్రావణం పిచికారి చేసారు ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు నీమాస్త్రం పత్ర కషాయ ద్రావణం పంపిణీ చేయబడింది. ప్రతి ట్యాంకుకు రెండు లీటర్ల చొప్పున పిచికారి చేయాలని ఈశ్వరరావు సూచించారు. ఈ ద్రావణం వలన పంటకు పురుగులు, తెగుళ్లు తగ్గిపోవడంతో పాటు వరి పంట మంచి వృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఐసీఆర్పీ ఎస్.ఇంద్ర, ఎస్.గోపాలం, మహిళా రైతులు పాల్గొన్నారు.

## రేజేరులో కిశోరీ వికాసం కార్యక్రమం



**బాడంగి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** మండలంలోని రేజేరు హైస్కూల్‌లో ఐసీడీఎస్ పిఓ వరహాలమ్మ ఆదేశాల మేరకు సెక్టార్ సూపర్వైజర్ ఎ.శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం కిశోరీ వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి, యువ గ్రూపుల సభ్యులకు బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించారు. అలాగే మిషన్ వతలూసా, మిషన్ శక్తి లక్ష్యాలు, ప్రయోజనాలపై వివరించారు.ఈ కార్యక్రమం సంకల్పం ప్రోగ్రామ్‌లో భాగంగా చేపట్టబడిందని ఆమె తెలిపారు. విద్యార్థులు, యువతలో చైతన్యం పెంచి సమాజంలో సమానత్వం, సురక్షిత వాతావరణం ఏర్పరచడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు విద్యార్థులు ఉపాధ్యాయులు అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యలను తక్షణం పరిష్కరించాలి

**- ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన వారం - ఏపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె.సి.రాజు**







**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** ఉద్యోగుల, ఉపాధ్యాయుల దీర్ఘ కాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె.సి.రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎపిటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు చెల్లూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డిబి భక్త దర్శనం ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన వారంను నిర్వహించారు. దీనిలో భాగంగా బుసాయవలస ఉన్నత పాఠశాలలో, మండల కేంద్రంలో మండల రెవిన్యూ కార్యాలయం వద్ద మధ్యాన్నం భోజన సమయంలో నిరసన ప్రదర్శనలు చేశారు. ఈసందర్భంగా నాయకులు జెసి రాజు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 4డిఏలను వెంటనే విడుదల చేయాలని 12వ పిఆర్‌సి కమిషన్ నియమించి ఐఆర్ ప్రకటించాలని సిపిఎస్‌ను రద్దు చేసి, మెమో నెం 57ను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొత్స పద్మావతి మాట్లాడుతూ ఈహెచ్ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలని ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ అజు రఫి జాన్‌కు అందిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదించవలసినదిగా ఏపిటిఎఫ్ నాయకులు కోరారు.

## గిరిజన గ్రామాల్లో పల్లెనిద్ర నిర్వహించిన సీఐ కె.నారాయణ రావు





**రామభద్రపురం, మేజ న్యూస్ :** మండల పరిధిలో రాయవలస పంచాయతీ మధుర ఏను బరువు గిరిజన గ్రామములో గురువారం రాత్రి పల్లె నిద్ర చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గద్రవ్యాలు వలన కలిగే అనర్థాలుపై ప్రజలకు అవగాహన కల్పించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉంటే ప్రజలంతా ఆరోగ్య ఉంటరని సైబర్ నేరాలపై మోసపోకుండాఏ విధంగా ఉండాలని అయినా వివరించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రజలంతా ఐకమత్యంగా ఉండాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ఫోన్ ద్వారా ఆసీలు వీడియోలు చూసి నేరాలుకు పాల్పడవద్దని అన్నారు క్రమశిక్షణతో విద్య నేర్చుకుని మంచి ఉద్యోగ అవకాశాలు చేసుకోవాలని అని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈపిఎఫ్ పింఛనుదార్ల సదస్సును జయప్రదం చేయాలి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల కార్మికుల సంఘం భవనం ఆవరణలో ఈనెల 14న నిర్వహించనున్న ఈపిఎఫ్ పింఛనర్ల సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ, సిపిఎం మండల కార్య దర్శులు మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావు కోరారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలో శుక్ర వారం కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఈపిఎఫ్ పింఛనుదార్లు సంఘం జిల్లా కార్యదర్శి ఓఎస్ ఎన్ మూర్తి, అంబల్ల గౌరినాయుడు హాజరుకానున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నట్లు చెప్పారు.

కార్మికులకు ఈపిఎఫ్ కనీస పింఛను రూ.9 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈపిఎఫ్ పింఛను పెంపు కోసం కొన్నేళ్లుగా ఆందోళనలు చేస్తున్నా మోడి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్మికులు, ఉద్యోగుల కార్పస్ ఫండ్ రూ.8లక్షల కోట్లు ఈపిఎఫ్ సంస్థ వద్ద మూలుగు తున్నాయని చెప్పారు. ఈ సదస్సును కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కాళ్ల అప్పలసూరి, కనకల పద్మనాభం పాల్గొన్నారు.

## రహదారిని మరమ్మతులు చేపట్టిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి చింతల



**రామభద్రపురం, సెప్టెంబర్ 12 (మేజర్‌న్యూస్) :** బొబ్బిలి నుండి విజయనగరం వైపు వెళ్లే రహదారిని గుంతల మయం కావడంతో తన సొంత నిధులతో రాళ్లు గని బుగ్గి తో మరమ్మత్తులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ చేపట్టారు. అలాగే సోంపురం రహదారిలో ఉన్న గుంతలను కూడా మట్టితో పూడ్చి వేశారు. వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఇది రహదారి మరమ్మత్తులు చేపట్టడం ఆనందంగా ఉందని ప్రయాణికులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం చైర్మన్ పూడి రామినాయుడు, దేశం పార్టీ నాయకులు కనిమేరకవెంకటి, దాసరి కృష్ణ, కేతిరెడ్డి తవిటినాయుడు, నల్ల భాస్కరరావు, వాణిం పరంబత్ సంతోష్ కుమార్, డాక్యుమెంట్ రైటర్ రామ జోగారం తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్స్, ఉపకార వేతనాలు పంపిణీ

**- బాలికా విద్యకు ప్రాధాన్యత - కెనరా బ్యాంకు డిజిఎం ఎపి రావు, డిప్యూటీ డిఈఓ మోహనరావు**



**బాడంగి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** బాడంగి జడ్పీ పాఠశాలలో శ్రీకాకుళం,పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 10 వరకు చదువుతున్న అమ్మానాన్నలేని 100 మంది బాలికలకు శుక్రవారం వికె ఫ్యామిలీ ఫౌండేషన్ సౌజన్యంతో క్రేజీబీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన వివేక్ వేద సమాకూర్చిన నిధులతో నెలకు1000 చొప్పున 100 మంది బాలికలకు డిగ్రీ పూర్తి అయ్యేవరకు వరకు ఉపకారవేతనం మరో 100 మంది బాలికలకు కెనరా బ్యాంకు సమకూర్చిన సైకిల్స్ ను ఏపి రావ్ డిజిఎం విజయవాడ సర్కిల్,కె వినోద్ ఆర్ఓ కెనరా బ్యాంక్ విజయనగరం ఉప విద్యా శాఖాధికారి మోహనరావు చేతుల మీదుగా అందజేసారు ఈ సందర్భంగా డిజిఎం ఏపీ రావ్ మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహించటానికి కెనరా బ్యాంకు వికె ఫ్యామిలీ ఫౌండేషన్ తో కలిసి అనాధ బాలికలకు 100 సైకిల్స్ ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో కూడా అన్ని రకాలుగా బాలికలకు ఆదుకుంటామని ఈ ఏడాది సిఎస్ఆర్ కింద పేదలకు రెండు కోట్లకు పైగా ఖర్చు చేశామని తెలిపారు ఉప విద్యాశాఖ అధికారి కె మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు విద్యా సౌకర్యాలు కల్పించడంలో ముందుంటుందని అలాగే వికె ఫౌండేషన్ కూడా బాలికా విద్యకు ప్రోత్సాహన్ని అందించడం కోసం సైకిల్స్,స్కాలర్షిప్స్ ఇవ్వటం చాలా గొప్ప కార్యక్రమం అని తెలిపారు.వికె ట్రస్ట్ ప్రతినిధి మాదల ప్రతాప్ మాట్లాడుతూ బాడంగిలో మా వి కె ఫౌండేషన్ కార్యక్రమాలు కొల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్నాయని విద్యార్థుల ఎంపిక మెరిట్ ప్రకారం చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో మరిన్ని సైకిల్స్,ఉపకార వేతనాలు అందించడానికి వీకె ఫ్యామిలి ఫౌండేషన్ సహాయపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు ఆర్ఓ కె.వినోద్,సీనియర్ మేనేజర్ రాజ్యలక్ష్మి,గోపాలకృష్ణ వి కె ట్రస్ట్ డైరెక్టర్ సాన సత్యకుమార్,జడ్పిటిసి పెద్దింటి రామారావు ఎంపీటీసీ దేవరాపల్లి శ్రీనివాసరావు సర్పంచ్ కండి రమేష్,ఎంఈఓ లక్ష్మణ దొర,బూరగాం,పెంట మరియు బాడంగి హెచ్ఎం పూజారి.హరిప్రసన్న,వేణుగోపాలరావు, దత్తి సత్యన్నారాయణ, ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు ఇతర ఉపాధ్యాయులు లబ్దిదారులు,వారి సహాయకులు పాల్గొన్నారు.

# జిల్లేడు ద్రావణంతో తెగుళ్ళ నివారణ



**బాడంగి, సెప్టెంబర్ 12 (మేజర్ న్యూస్) :** బాడంగి గ్రామంలో రైతులు టి.శంకరరావు, పద్మ కిచెన్ గార్డెన్ కోసం జిల్లేడు ద్రావణంను శుక్రవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్.టు వై.సత్య నారాయణ తయారు చేశారు. ఈ ద్రావణం వలన పంటలపై పొటాష్ లోపం రాకుండా, అలాగే చీడపీడలు, తెగుళ్లను నివారించడంలో ఉపయోగ కరంగా ఉంటుంది. అంతేకాకుండా పంట ఎదుగు దల మరింత మెరుగ్గా జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై.సత్యనారాయణ, ఐసిఆర్‌పి టి.రామలక్ష్మి తెలిపారు.

# బాల్యవివాహాలు అరికట్టేందుకు యువత ముందుకు రావాలి

### – సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ



**తెర్లాం, సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు అరికట్టేందుకు యువత ముందుకు రావాలని బాడంగి ఐసిడిఎస్ తె ర్లాం సెక్టార్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో జరిగిన బాల్యవివాహాలు అరికట్టాలి అన్న అంశం పైన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు పైబడి అమ్మాయిలు 21 ఏళ్లు పైబడి అబ్బాయిలు బాల్యవివాహాలను ప్రోత్సహించరాదని ఒకవేళ అలా ఎవరైనా జరిపినట్లైతే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. బాల్యవివాహాలపై ఇప్పటికే పలు చట్టాలు ఘోషిస్తున్నాయని వాటిని యువత ఆచరణ జరిపి మార్గదర్శకులు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని యువత ముందుకు నడవాలని మంచి భవిష్యత్తును ఎంచుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ తిరు పతి రావు మాట్లాడుతూ 21 ఏళ్లు పైబడిన యువకులు వివాహాలకు దారి చూపాలని అలాంటివారు బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని కోరారు. అసలు బాల్యవివాహాలు గతంలో జరిగిన వాటిని దృష్టిలో పెట్టుకొని వాటిని నిరోధానికి యువత బాటలు వేయాలని పిలుపునిచ్చారు.

ఒకవేళ బాల్య వివాహం జరిగినట్టు సమాచారం తెలిస్తే 1098కి కాల్ చేయాలని తద్వారా ఆ వివాహాన్ని రద్దుచేసి యువతకు మంచి జరిగాలా కోరుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పిఓటి రామారావు కిషోర్ బాలికల ఉద్యోగి హరీష్ తెర్లాం అంగనవాడి కార్యకర్తలు వై.శ్రీదేవి జి.లక్ష్మి సునీత పలువురు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోక్సో కేసు ముద్దాయికి 3ఏళ్లు జైలు శిక్ష.. రూ .2 వేలు జరిమానా



**తెర్లాం, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** పొక్సో కేసు నమోదు అయిన వ్యక్తికి 3 ఏళ్లు జైలు శిక్ష రూ .2 వేలు జరిమానా విధించిన సంఘటన ఇది. ఇక వివరాల్లోకి వెళితే..స్థానిక గ్రామానికి చెందిన కంకణాల కిరణ్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు.ఈ ఏడాది ఫిబ్రవరి నెల లో అతనిపైన ఫోక్సో కేసు నమోదు కాబడింది.ఈ మేరకు విజయనగరం ఫోక్సో కోర్టు జడ్జి కే నాగమణి ముద్దాయికి మూడేళ్లు జైలు శిక్ష జైలు శిక్ష 2000 రూపాయలు జరిమాను విధించినట్టు స్థానిక ఎస్సై బి సాగర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే బాధితురాలికి 25వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు చెప్పారు. ఈ కేసులో ముద్దాయికి అతి తక్కువ కాలంలో జైలు శిక్ష పడేలా చేసిన పి.పి గేదెల సత్యం పర్యవేక్షణలో ఎస్సై సాగర్ బాబు సాక్షులను సకాలంలో హాజరు పరచడంతో ఈ కేసు అతి తక్కువ కాలంలో ముద్దాయికి జైలు శిక్ష పడడం పట్ల స్థానికులు వారిని అభినందించారు.

# భోగాపురంలో రోడ్లన్నీ జలమయం

### రెండు గంటలకు పైగా కుండపోత వర్షం



**భోగాపురం, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** భోగాపురంలో శుక్రవారం కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలని జలమయమయ్యాయి. జాతీయ రహదారిలో నీరు నిలిచిపోవడంతో వాహన రాకపోకలు తీవ్ర ఆటంకం ఎదురైంది. ఎప్పటిలాగే ఎయిర్పోర్ట్ ప్రాంతాల్లో ఉండే రహదారులు సైతం నీరు నిలిచి పోయి స్థానికుల రాకపోకలు ఇబ్బందులు కలిగాయి. ఎప్పుడు వర్షం పడిన ఇలాంటి పరిస్థితి ఎదురవు తుందని స్థానికులు గగ్గోలు చెందుతున్నారు.

రాజాపులోవ వద్ద ప్రధాన జాతీయ రహదారిపై నీరు నిలిచిపోయి విజయనగరం నుంచి విశాఖపట్నం వెళ్లే వాహనాలు ముందుకి వెళ్లలేదు. తరువాత వర్షం తగ్గడంతో వాహనాలన్నీ ముందుకు కదిలాయి.

# వినతులు స్వీకరిస్తాం.. సమస్యలు పరిష్కరిస్తాం

### ముఖ్యమంత్రి ఆదేశాలతో 'కార్యకర్తే అధినేత' కార్యక్రమం



**భోగాపురం, సెప్టెంబర్ 12: మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న కార్యకర్తే అధినేత కార్యక్రమానికి మంచి స్పందన వస్తుంది. భోగాపురం మండలం పోలిపల్లిలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు నేరుగా వినతులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారానికి ఆదేశాలను జారీ చేస్తున్నారు. కార్యకర్తలు నుంచి వస్తున్న పలు సమస్యలకు సంబంధించి పూర్తి సమాచారం తెలుసుకుని ఆయా శాఖాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు అకిరి ప్రసాదరావు, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి దంగా భూలోక తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15 నుంచి విద్యుత్ ఉద్యోగుల దశల వారీగా పోరాటాలు



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** విద్యుత్ సంస్థలో దీర్ఘకాలంగా అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా విజయనగరం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ముప్వల లక్ష్మణరావు కి సర్కిల్ జె ఎ సి నాయకత్వం నోటీస్ ఇచ్చింది. ఈ నెల 15 నుండి దశల వారీగా పోరాటం చేస్తామని తెలిపింది. ఈ నెల 15,16 తేదీలలో నల్ల బ్యాడ్జీలు ధరించడం,17,18 తేదీల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నాలు, జిల్లా కేంద్రంలో 19,20 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు, 22 వ తేదీన జిల్లా కేంద్రంలో శాంతి ర్యాలీ, జిల్లా కలెక్టర్‌కు మెమొరాండం సమర్పిస్తారు. అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మ ట్రాన్స్ కో మేనేజ్మెంట్ స్పందించక పోతే నిరవధిక సమ్మెకు విద్యుత్ ఉద్యోగుల సిద్ధంగా జిల్లా జెఎసి చైర్మన్ సురగాల లక్ష్మణ్, కన్వీనర్ బండారు రాజేష్ కుమార్, కో చైర్మన్ పప్పల అప్పలస్వామి నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పూసపాటి సీతారామరాజు, గొంప అప్పలసూరి, రుంకాన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అదును చూసే.. చదును చేసి.. ఐటిఐ స్థలం ఆక్రమణకు సిద్ధం

## ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్ నాయకులు






**బొబ్బిలి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** బొబ్బిలి ప్రభుత్వ ఐటిఐని ఆనుకొని, నిరుపయోగంగా ఉన్న పాత వీణల కేంద్రాన్ని కొంతమంది వ్యక్తులు చదును చేస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు రవికుమార్ మరియు శ్రావణ్‌లు ఆరోపిస్తూ, ఐటిఐ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, పాత వీణల కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతంగా స్వాధీనం చేసుకోవాలని చూస్తున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేశారు.

**ఐటిఐ ప్రిన్సిపాల్ వివరణ :** ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఆ స్థలాన్ని ఏపీ టూరిజంకు 2005 లో ఇవ్వడం జరిగిందని,ఆ తర్వాత వారు 2022లో ఎం/ఎస్ శ్రీవిన్ హొటల్ ప్రైవేట్ లిమిటెడ్ కు లీజుకి ఇచ్చారని,ఇప్పుడు థర్డ్ పార్టీ లీజ్ కింద దొంతల వెంకటేష్ అనే వ్యక్తి ఆ స్థలాన్ని శుభ్రం చేస్తున్నారని అన్నారు. ఈ విషయాన్నిపై అధికారులకు తెలియజేశామని, వారి ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.

**మున్సిపల్ కమిషనర్ మరియు టిపిఎస్ వివరణ :** ఆ స్థలాన్ని చదును చేస్తున్న విషయం తెలిసిందని,అయితే అక్కడ నిర్మాణాల కోసం మా వద్ద నుంచి ఎలాంటి పర్మిషన్ తీసుకోలేదని, దీనిపై సిబ్బందిని అక్కడికి పంపించి సమాచారాన్ని సేకరిస్తున్నామని, అవసరం మేరకు తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

**బొబ్బిలి తాసిల్దార్ వివరణ :** ఆ స్థలానికి సంబంధించిన వివాదం ఇప్పుడే సోషల్ మీడియా ద్వారా మాకు తెలిసింది. మా రెవెన్యూ ఇన్స్పెక్టర్ను,విఆర్ఓను పంపించి పరిశీలన చేస్తామని,ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

**విద్యార్థి సంఘాల వివరణ :** ఆ స్థలాన్ని ప్రభుత్వ ఐటిఐ విద్యార్థుల కోసం ఉపయోగించాలని, అక్కడ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా దాన్ని ఆక్రమిస్తే,ఆమరణ నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఈ వివాదంపై ప్రత్యేక దర్యాప్తు జరిపి,నిబంధనలు ప్రకారం ఆ స్థలాన్ని ప్రజా శ్రేయస్సు కోసం ఉపయోగించడం మంచిదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు జరజాపుపేట విద్యార్థులు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేట ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఫుట్ బాల్ ఎంపిక పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు ఎల్ నితిన్, బెల్లాన ధనుష్ పాల్గొన్నారు. అండర్-14 విభాగంలో నితిన్, అండర్-17 విభాగంలో ధనుష్ సత్తా చాటారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఇరువురూ పాల్గొంటారని పాఠశాల పీడీ మజ్జి తిరుపతిరావు తెలిపారు. హెచ్ఎం ఎస్.కామేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# 17 నుంచి విశ్వకర్మ జయంతోత్సవాలు

## ఉత్సవాల విజయం కాంక్షిస్తూ విశ్వబ్రాహ్మణుల ద్విచక్ర వాహనాల ర్యాలీ





**పూసపాటిరేగ, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన శ్రీమద్విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మండలానికి చెందిన విశ్వబ్రాహ్మణులు శ్రీకారం చుట్టారు. గత దశాబ్ద కాలంగా పూసపాటిరేగలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్న విశ్వ కర్మ జయంతోత్సవాలు ఈసారి కూడా ఘనంగా స్వామివారి జయంతోత్సవాలు నిర్వహించేందుకు సంఘ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 17 నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న విశ్వబ్రాహ్మణ సంఘం నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా స్వామివారి జయంతోత్సవాలు విజయవంత కావాలని కాంక్షిస్తూ శుక్రవారం విశ్వబ్రాహ్మణులంతా ద్విచక్ర వాహనాలతో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జయంతోత్సవాలు మొదటి రోజైన బుధవారం స్వామివారు నిలువెత్తు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ను శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ పెరుమాళ్ళ మణికంఠ శాస్త్రి వారిచే మేళ తాళాల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అనంతరం పూజా కార్యక్రమం, గాయత్రీ దేవి సామూహిక కుంకుమ పూజలను నిర్వహించనున్నారు. 18న కుంకుమ పూజా కార్యక్రమాలతో పాటు, ప్రత్యేక హెూమాలు, సాయంత్రం సంధ్యవేళా సమయంలో దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చివరి రోజు అయిన 19 న గాయత్రీ దేవి పూజలతో పాటు ప్రత్యేక హెూమాలు, విచ్చేసిన భక్త జనావళికి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇదే రోజు ఉదయం 10 గంటల నుంచి సబ్బవరపు తాతాజీ బృందం వారిచే సుమధుర భక్తి గీతాలను ఆలాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం స్వామివారిని మేళ తాళాలతో పాటు కోలాటాలు నడుమ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించి స్వామి వారిని నిమజ్జనంతో కార్యక్రమాన్ని ముగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా కళా ఉత్సవ్-2025 వేడుకలు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** వేణు గోపాలపురం ప్రభుత్వ డైట్ లో కళా ఉత్సవ్ -2025 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐదు అంశాలలో నిర్వహించిన కళా ఉత్సవ్ పోటీలలో 16 పాఠశాలల నుంచి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంత కళలు ప్రదర్శించారని కొనియాడారు. నటులు దర్శకులు ఈపు విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వికసిత్ భారత్ 2047 థీమ్ ని విద్యార్థులు పోటా పోటీగా ప్రదర్శించారన్నారు. చిన్నారుల ప్రదర్శన హృదయం పులకించిపోయిందన్నారు. కళా ఉత్సవ్ నోడల్ అధికారి వాక చిన్నం నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి విజయనగరం నలుమూలలు నుంచి భారీ స్థాయిలో విద్యార్థులు విజయవంతం చేశారని చెప్పారు. అక్టోబర్ 23, 24 తేదిల్లో విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర పోటీలలో వీరు పాల్గొంటారని చెప్పారు. ఈ పోటీలకు జడ్జీలుగా ఆదయ్య, ప్రసాద్, నారాయణ మూర్తి వ్యవహరించారు. కార్యక్రమంలో డైట్ సూపరిండెంట్ కమల కుమారి, ఫ్యాకల్టీ రమేష్, సూరిబాబు, శ్రీనివాసరావు, కాళ్ల అప్పారావు, సత్యారావు, తిరుపతి రావు, మురళి, రామారావు, లక్ష్మణరావు, సోమ యాజులు, గోపాల కృష్ణ, శశి భూషణరావు, శర్మ, సూర్యకళ, రమ్య, రజిత పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల పట్ల లోకేష్ ఎంతో బాధ్యత



**చీపురుపల్లి సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ :** నేపాల్ దేశంలో జరుగుతున్న మారణ హెూమ సంఘటనలో చిక్కుకున్న తెలుగు ప్రజలను రక్షించడంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చూపించిన బాధ్యత మరువలేనిదని డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలుగువారి ఆపదలో అండగా నిలిచి కాపాడిన మహెూన్నత వ్యక్తిగా తెలుగుదేశం పార్టీ తరపున చరిత్రలో నారా లోకేష్ నిలుస్తారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అనంతపురంలో జరుగుతున్న పర్యటనను సైతం రద్దు చేసుకొని సచివాలయానికి వెళ్లి రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ రూమును కమాండెంట్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలు చేపట్టి వేగవంతంగా తెలుగు ప్రజలకు రక్షణ కల్పించడంలో నారా లోకేష్ సేవలు హర్షణీయమని కొనియాడారు. ఢిల్లీలోని ఏపీ భవన్ లో అత్యవసర సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి బాధితులకు అవసరమైన ఆహారం, నీరు, వసతి సౌకర్యాలు కల్పించటంతో పాటు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని రక్షించి ఆంధ్రప్రదేశ్ కు రప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 215 మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రక్షణ కల్పించి నారా లోకేష్ తన మానవత్వంను చాటుకున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 2025 జూన్ లో కంబోడియా సైబర్ స్కామ్ లో ఉద్యోగ అవకాశాలతో అక్కడ చిక్కుకున్న మీసాల ఆదిబాబు అనే తెలుగు యువకుడ్ని రక్షించిన ఘనత కూడా నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. నేపాల్ దేశంలో తెలుగు ప్రజలు చిక్కుకొని అల్లాడుతుంటే జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం విచారకరమని ఈ సందర్భంగా ఆయన ఎద్దేవా చేశారు.

# భోగాపురంలో పెట్రోల్ కల్తీ..

- ఆపేదెవరు.. అడ్డుకునేదెవరు - చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- వాహన చోదకులు గగ్గోలు పెడుతున్నా మారని వైనం





**భోగాపురం, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** మండలంలో పలు పెట్రోల్ బంకుల్లో కల్తీ మాయతో వాహన చోదకుల కళ్ళల్లో కారం కొడుతున్న పరిస్థితి ఎదురవుతోంది. పెట్రోల్ పోస్తూనే దాంట్లో నీరు ఎలా కల్తీ అవుతుందనే ప్రశ్నకు మాత్రం సమాధానం రావడం లేదు. ఇంత తెలిసినా అధికార యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తుండడంపై పలువురు వాహన చోదకులు సైతం మండిపడుతున్నారు. భోగాపురంలో జనసేన పార్టీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కల్తీ దుమారం దుమ్ము రేపింది. తగరపువలసకు చెందిన సిహెచ్.గోపి సమీప లెండి కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్నారు. ఆయన ఎన్ఫీల్డ్ వాహనంతో బంకులో పెట్రోల్ కొట్టించి తగరపువలస వెళ్లే క్రమంలో కొంత దూరం వెళ్ళగా బండి మొరాయించింది. సమీపంలో మెకానిక్ వద్దకు తీసుకెళ్లగా దీంట్లో నీరు ఉందని చెప్పగా అక్కడి నుంచి నేరుగా బంకుకి వచ్చి సంబంధిత యాజమాన్యానికి తెలియజేశారు. దీంతో వాహనంలో ఉన్న పెట్రోల్ ని తీయగా పెట్రోల్ తో పాటు నీరు కూడా ఉన్నట్లు స్పష్టంగా తేలింది. దీనిపై వాహన చోదకుడితో పాటు పలువురు బంకు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ అనేకు మార్లు ఇలాంటి పరిస్థితే ఎదురైందని ఇప్పుడు వాహనం పాడైతే ఎవరు బాధ్యత వహిస్తారంటూ మండిపడ్డారు. దీనిపై బంక్ మేనేజర్ విజయ్ కృష్ణ వివరణ కోరగా తమ బంకులో ఎటువంటి కల్తీ లేదని, గతంలో ఎలాంటి ఆరోపణలు లేవంటూ చెప్పుకొచ్చారు. దీనిపై ఉన్నతాధికారులు సైతం ఎలా స్పందిస్తారో చూడాల్సిందే.

## ఏఎంసీ చైర్మన్, సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు సిబ్బందితో శుక్రవారం బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే.రంగారావు (బేబీ నాయన) సమావేశం నిర్వహించారు. ఈ మేరకు బేబి నాయన మాట్లాడుతూ బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ, మార్కెట్టు యార్డులో ప్రస్తుతము ఉన్న 5 గోదాములు మరమ్మత్తుల నిమిత్తం ఎస్టిమేట్స్ తయారు చేయుట, మార్కెట్ కమిటీ బొబ్బిలి మార్కెట్ యార్డ్ లో గల కాంపౌండ్ వాల్ రిపేర్ చేయుటకు ఎస్టిమేట్స్ తయారు చేయుట గురించి చర్చించారు. అలాగే మార్కెట్ కమిటీకి అదాయ వనరులు వచ్చే విధముగా కాంపౌండ్ వాల్ బయట షాపులు నిర్మించుటకు ఎస్టిమేట్స్ తయారు చేయాలని తెలిపారు. డిసిఎంఎస్‌కు సంబంధించిన ఖాళీ స్థలములో రైతుబజారు నిర్మాణము కొరకు చర్చించుట గురించి మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ, బొబ్బిలి పరిధిలో గల సబ్ మార్కెట్ యార్డ్, తెర్లాంలో గోదాములు వినియోగము మరియు అవసరమైనచో రెండు గోదాములు నిర్మించుటకు ఎస్టిమేట్స్ తయారు చేయుట గురించి చర్చించారు. వసాయ మార్కెట్ కమిటీ, బొబ్బిలి పరిధిలో గల సబ్ మార్కెట్ యార్డ్ రామభద్రపురం స్థలాన్ని రెవెన్యూ అధికారులతో సర్వే చేయిచాలని పలు సూచనలు చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ, బొబ్బిల్ మార్కెట్ యార్డ్ లో గల ప్రస్తుతము ఉన్న వ్యవసాయ శాఖ కార్యాలయం భాగోలేనందున కొత్త భవనము నిర్మించుటకు గాను ఎస్టిమేట్స్ తయారు చేయాలని చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, బొబ్బిలి పట్టణ మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్, ఏఎంసీ ఏడి రవికిరణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన చందలూరు విద్యార్థులు



**లక్కవరపు కోట, సెప్టెంబర్12 (మేజర్ న్యూస్) :** ఎల్ కోట మండలం చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు బాలికలు, ఒక బాలుడు త్వరలో జరగబోవు ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ, ఉప ప్రధానోపాధ్యాయులు చిన్ననాయుడు, ఉపాధ్యాయుల కార్యదర్శి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు.

**ఎంపికైన క్రీడాకారులు :** 1. భూమిరెడ్డి కావ్య 2. కిలపర్తి లావణ్య 3.. కర్రి ఎర్ని రుచిత 4. చప్ప దేవేంద్రలు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉత్తేజానికి ఎంతగానో ఉపయోగపడతాయని, వీరిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది విద్యార్థులు క్రీడల్లో రాణించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని కొనియాడారు.

## చెరువుల ఆక్రమణలపై సమగ్ర సర్వే

**– వాస్తవ విస్తీర్ణ కొలతలు వేసిన సర్వే బృందాలు**




**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్12: మేజర్ న్యూస్ :** నగరంలో చెరువుల ఆక్రమణలపై సమగ్ర సర్వే పూర్తయింది. చెరువుల పరిరక్షణలో భాగంగా సర్వే చేశారు. దీనికి సంబంధించి నగరంలో ఆరు చెరువుల వాస్తవ విస్తీర్ణ కొలతలు వేసేందుకు టౌన్ సర్వేయర్ రెడ్డి సింహాచలం ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సెక్రటరీలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దీనిపై నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. వాస్తవానికి ఎప్పుడో ఇరవై ఏళ్ల క్రితం జరిగిన చెరువుల ఆక్రమణలపై ఇప్పుడు సర్వే చేశారు. విజయనగరం పెద్ద చెరువు సర్వే నెంబర్ 1048/1లో ఆరు ఎకరాల విస్తీర్ణంలో ఆక్రమణలు జరగ్గా, ఆక్రమిత స్థలంలో 208 కట్టడాలు జరిగినట్లు గుర్తించారు. అలాగే సిఎంఆర్ షాపింగ్ మాల్ ఎదురుగా పెద్ద చెరువు గట్టు 25 సెంట్లు వరకు ఆక్రమణకు గురైంది. గాజులరేగలో సర్వే నెంబర్ 100/11లో ఊరచెరువు 96 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. కొత్తపేట శ్మశాన వాటికలో సర్వే నెంబర్ 34లో ఆరు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కిత్తన్న కోనేరులో తూర్పు, దక్షిణ దిక్కుల్లో ఎకరం 50 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు సర్వే బృందాలు గుర్తించాయి. ధర్మపురి వల్లభ చెరువు సర్వే నెంబర్ 9/1లో రింగ్ రోడ్డు వరుణ్ మోటార్ పరిసర ప్రాంతాల్లో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువును ఆక్రమించుకుని కొంతమంది భవనాలను నిర్మించారు. అలాగే సర్వే నెంబర్ 8 లో పది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బుచ్చన్నకోనేరులో ఏడు ఎకరాల వరకు ఆక్రమణకు గురైంది. ఉడా కాలనీలో సర్వే నెంబర్ 12 లో మూడున్నర ఎకరాల నరసన్నబందను ఆక్రమణదారులు శివాలయం నిర్మించారు. అలాగే ఇక్కడ పార్కును కూడా ఆక్రమించారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ నగరంలో చెరువులు కబ్జా కాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

# శత శాతం ప్రకృతి వ్యవసాయ గ్రామాలుగా అభివృద్ధి చేయాలి

**– జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు – ప్రకృతి వ్యవసాయం అమలు చేస్తున్న గ్రామాలు బయో గ్రామాలుగా మారాలి – ఉత్తర కోస్తా బయో గ్రామాల అభివృద్ధి కమిటీ సమావేశం**





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** రానున్న మూడు సంవత్సరాలలో అయిదు వందల గ్రామాలను శతశాతం ప్రకృతి వ్యవసాయ గ్రామాలుగా అభివృద్ధి చేయడం జరుగు తుందని రైతు సాధికార సంస్థ సీని యర్ సిలబస్ డెవలప్మెంట్ కన్స ల్టెంట్ డాక్టర్ డొల్లు పారినాయుడు అన్నారు.మండల పరిధిలోని తోట పల్లి జట్టు ట్రస్టు కార్యాలయంలో గురువారం ఉత్తర కోస్తా బయో గ్రామాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా జరిగి న సమావేశంలో రైతు సాధికార సంస్థ సీనియర్ సిలబస్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ డాక్టర్ డొల్లు పారినాయు డు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితు ల్లో మానవాళి ఆరోగ్య పరిరక్షణకు, పంటల దిగుబడులు, ఆదాయాలు పెరిగేందుకు మరియు ప్రకృతి పర్యా వరణ పరిరక్షణకు రైతులందరూ ప్రకృతి వ్యవసాయ విధానాలు అవ లంభించడమే ఏకైక మార్గమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ప్రకృతి వ్యవసాయ వ్యాప్తి మరియు బయో గ్రామాల అభివృద్ధి చేయాలనే తపనతో ఉన్నారన్నారు.ఈమేరకు ముఖ్య మంత్రి ఆశయం మేరకు అదే విధముగా రైతు సాధికార సంస్థ ఎక్జిక్యూటివ్ చైర్మన్ విజయ్ కుమార్ ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని పారి నాయుడు తెలిపారు. ఇందుకోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఈసందర్భంగా కోరారు.రీజినల్ థిమోటిక్ లీడ్ కె.ప్రకాష్ మాట్లాడుతూ ఇంతవరకూ సాధించిన పురోగతిని రాబోవు కాలంలో చేయాల్సిన కార్యక్రమాల ప్రణాళికను ముందుగా సిబ్బంది అర్థంచేసుకుని దానికి అనుగుణంగా కృషి చేయాలన్నారు. 50 నుండి 60 మంది రైతులు గల గ్రామాలను ఎంపి క చేసుకుని వారిలో ఎవరూ రసాయ నాలు వినియోగిస్తున్నారో గుర్తించి అందుకు గల కారణాలు తెలుసు కోవాలని వాటిని దృష్టిలో పెట్టుకుని ఆ రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళించడానికి కృషి చేయాలన్నారు.

స్టేట్ రిసోర్స్ పర్సన్ పి దేవుళ్ళు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో 250 గ్రామాలను బయో గ్రామాలుగా అభివృద్ధి చేయడానికి జట్టు ట్రస్టు మరియు ఆర్ వై ఎస్ ఎస్ సహ కారంతో కృషి చేస్తామన్నారు.అదే విధంగా జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ పారినాయుడుతో కలసి పని చేసిన అనుభవం మాకు ఉపకరి స్తుందన్నారు.పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయం డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ యం శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ రైతులకు ఆదాయం వచ్చే మార్గా లను, ఎక్కువ దిగుబడి వచ్చే పంటల నమూనాలను తెలిపి ఆచరింప జేయడం వలన వారికి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించ గలమని తెలిపారు.ఇందుకోసం సిబ్బంది కృషిచేయాలని కోరారు.ఈ సందర్భంగా కొన్ని లక్ష్యాలను రూపొందించారు. ఉత్తర కోస్తాలోని పార్వతీపురం మన్యం మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాలపై దృష్టి కేంద్రీకరించి పనిచేయాలన్నా రు.జట్టు ట్రస్టు ద్వారా పార్వతీపురం మన్యం జిల్లాలో గల కురుపాం మరి యు గుమ్మలక్ష్మీపురం మండలాలలో 2023 వ సంవత్సరం వరకూ అభి వృద్ధి చేసిన 161 బయో గ్రామాలు వాటికి అదనంగా సాలూరు, పాచి పెంట, మక్కువ, జియ్యమ్మవలస మరియు కొమరాడ మండలాల్లో మరో 89 గ్రామాలను 100% ప్రకృతి వ్యవసాయ గ్రామాలుగా అభివృద్ధి చెందేలా కృషి చేయాల్సి ఉందన్నా రు.బయో గ్రామాల అభివృద్ధి కొరకు గులి రాగిలో అనుభవంగల సి.ఆర్. పి.లు, సంస్థల సేవలు వినియోగించు కోవాలన్నారు.

అల్లూరి జిల్లాలో 250 గ్రామాలను బయో గ్రామాలుగా మార్చుటకు గ్రామాల ఎంపిక చేయడం,ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించడం జరుగుతుం దన్నారు.ప్రతి రెండు నెలలకు వివిధ శాఖలతో సమావేశాలు నిర్వహించి ప్రగతిని చర్చించడం బయో గ్రామా లలో కళాజాతాలు, ఆడియో వీడి యో ప్రదర్శించడం చేయాలని సమావేశంలో తీర్మానించారు.బయో గ్రామాల కోసం ప్రత్యేక ఇన్ఫర్మేటివ్ ఎడ్యుకేటివ్ అండ్ కమ్యూనికేటివ్ (ఐ ఈ సి) మెటీరియల్ రూపొందిం చడం సరఫరా చేయడం జరుగు తుందని పేర్కొన్నారు.ప్రతి 5 బయో గ్రామాలకు ఒక బయో రిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేయడం ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో వివిధ పంటల నమూనాలు అమలు చేయడం, ఏ టి ఎం ఏ గ్రేడ్, ఏ గ్రేడ్ ప్లస్, డి.అర్.పి. యం. అన్నపూర్ణ మోడల్, కరువు నివారిత పంటల నమూనా, విత్తన ఉత్పత్తి మొదలైన నమూనాలు మొదటి సం. 5 నమూ నాలు, 2వ సం.10 నమూనాలు , 3వ సం.30 నమూనాలు అభివృద్ధి చేయడం దేశీయ విత్తనాలు సాగు పెంచాలన్నారు.గ్రామ స్థాయిలో నూనె మిల్లులు, ధాన్యం మిల్లులు మొదలైనవి ఏర్పాటు చేయడం, విలువ హెచ్చింపు కార్యక్రమాలు చేపట్టడం జిల్లా స్థాయి, మండల స్థాయి ప్రకృతి వ్యవసాయ ఉత్ప త్తుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడం మొదలైన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా బయో గ్రామాల అభివృద్ధి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈకార్యక్రమంలో సిలబస్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ తుంబలి శివాజీ, జట్టు ట్రస్టు ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, సి ఆర్ పి లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్‌ఎఫ్ఏలు గొల్లు అన్నపూర్ణ, యూనిట్ ఇన్చార్జ్ జట్టు ట్రస్టు సిబ్బంది మార్కొండ నూకం నాయుడు, గొల్లు మురళీమోహన్, మరడాన గౌరీశంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు శక్తి యాప్ వజ్ర కవచం లాంటిది

**– గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన – శక్తి టీం ఏఎస్ఐ శ్రీరాములు వెల్లడి**





**మక్కువ, సెప్టెంబర్ 12 (మేజర్ న్యూస్) :** శక్తి యాప్ మహిళ రక్షణకు వజ్ర కవచం లాంటిదని సాలూరు శక్తి టీం ఏఎస్ఐ శ్రీరాములు అన్నారు. శుక్రవారం మక్కువ మండలం ఏ వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శక్తి యాప్ మహిళల సెల్ ఫోన్‌లో ఉంటే.? వారి భద్రతకు భరోసానిస్తుందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం మహిళల రక్షణ కోసం శక్తి యాప్ ను అందుబాటులోకి తేవడం జరిగిందని శక్తి టీం ఏఎస్ఐ శ్రీరాములు వివరించారు. శక్తి యాప్ వినియోగించుకొని మహిళలు భద్రతను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. పార్వతీ పురం మన్యం జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నివారణ సైబర్ నేరాలు బారిన పడకుండా చేపట్ట వలసిన చర్యలు, ఫోక్సో చట్టము తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్టు ఆయన వివరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930 కి కాల్ సెంటర్ కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. విద్యార్థులు మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. మా దగ్గర సంబంధించిన సమాచారం తెలిస్తే 1098 నెంబర్కు సమాచార అందించాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు. మహిళల రక్షణ కొరకు శక్తి యాప్ లేదా 112కు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు, యువత, డ్రగ్స్ బారిన పడకుండా మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ సహకరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో శక్తి టీం కానిస్టేబుల్ కమలాకర్‌తో పాటు, మహిళా పోలీస్ ఫాతిమా, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ తీరు కనబర్చి విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాట వేయండి

**– ఐటిడిఏ పీఓ పవర్ స్వప్నల్ జగన్నాథ్ – బద్దుమాసింగి హెచ్ఎంగా కోటిబాబుకు పదోన్నతి**



**సీతంపేట సెప్టెంబర్ 12మేజర్ న్యూస్ :** సీతంపేట మండలం మల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడిగా ఉంటూ ఐటీడీఏ పీఎంఆర్సీ బృందంలో అకడమిక్ మానిటరింగ్ అధికారిగా పనిచేస్తున్న పి.కోటిబాబు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందారు. అందుకు సంబంధించిన పదోన్నతి ఆదేశాలు ను ఐటిడిఎ పీవో పవర్ స్వప్నిల్ జగన్నాథ్ శుక్రవారం ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ హెచ్ఎంగా ఉత్తమ పనితీరు కనబర్చి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు బాట వేయాలని కోటిబాబుకు పీఓ సూచించారు. పాలకొండ మండలం బద్దుమాసింగి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎంగా నియమించడం జరిగింది. కోటిబాబు హెచ్ఎంగా పదోన్నతి పొందడం పట్ల ఐటిడిఏ పరిధిలోని ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు సి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఖ్యాతి కిరీటం సన్ రే రిసార్ట్స్

**భోగాపురం సన్ రే రిసార్ట్స్‌కు అత్యుత్తమ పురస్కారం – మంత్రి కొండపల్లి చేతులమీదుగా అవార్డును అందుకున్న రాజాబాబు**






**భోగాపురం, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు.. దేశంలోనూ తన సత్తా ఏంటో నిరూపించుకుంది సన్ రే రిసార్ట్స్. సహజ సిద్ధమైన వాతావరణంలో లాంగెస్ట్ ఫ్లవర్ స్ట్రీట్ ని ఇక్కడ రూపొందించి గత కొన్నేళ్లుగా పర్యాటకుల హృదయాలను సైతం దోచుకుంటోంది అంటే అది మాటల్లో చెప్పలేనిది. సుమారు 200 ఎకరాల్లో 27 వేలకు పైగా వివిధ వృక్షాలు ఇక్కడ నిక్షిప్తమై ఉన్నాయి. అందుకే ఈ రిసార్ట్ ను ఏపీ ఉత్తమ పర్యావరణ, వసతుల రూపకల్పనకు సంబంధించి అవార్డును ప్రకటించారు. దీంతో వరుసగా ఏడో అవార్డు పొందడం ఎంతైనా అభినందనీయం. దీనిని మంత్రులు కొండపల్లి శ్రీనివాసరావు, టి.జి.భరత్, ఎంపీ కేశినేని చిన్ని చేతుల మీదుగా రిసార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఇందుకూరి రాజాబాబు అవార్డును అందుకున్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇంతటి ఘనత భోగాపురానికి రావడం ఈ విజయానికి కారణమైన ప్రతి ఉద్యోగికి రాజాబాబు అభినందనలు తెలియజేశారు.

## యస్.సొసైటీ ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు



**గుమ్మలక్ష్మీ పురం, సెప్టెంబర్ 12 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలం, కొత్తవలస గ్రామంలో యస్. సొసైటీ ఆధ్వర్యంలో కేవీకే రస్తా కుంటుబాయి మరియు ఐసీడీఎస్ వారి సహకారంతో పోషకాహార మాసోత్స వాలలో భాగంగా మహిళలకు పోష కాహారం తీసుకోవాల్సిన ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్ర గృహ నిర్మాణ శాస్త్రవేత్త ఉమ జ్యోతి మరియు ఐసీడీఎస్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ ఉషరాణి మహిళలకు మరియు పిల్లల్లో రక్త హీనత, కాల్షియం లోపం లేకుండా తీసుకోవలసిన ఆహారంపై అవగాహన కల్పించారు. చిరు ధాన్యాలతో మరియు దుంప జాతులతో చేసిన ఆహార ఉత్పత్తుల వినియోగం పెరగడం ద్వారా ఆరోగ్యం మెరుగు పడు తుందన్నారు. ఈ సందర్భంగా మునగాకు మరియు గోధుమ పిండితో మునగ మిస్సి రోటీ అలాగే రాగి పిండి తో చేసే ఆహార ఉత్పత్తుల తయారీ పై డేమో ద్వారా నేర్పించారు. అనంతరం మహిళలకు ఆకు కూరల విత్తన కిట్స్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ.. ఆకు కూరల విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల వీఓ అధ్యక్షురాలు రాజేశ్వరి, వసుందర తదితరులు పాల్గొన్నారు.

## జెమ్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**– కిడ్నీ వ్యాది గ్రాస్థులకు జెమ్స్‌లో వైద్య సేవలు – డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ విజయ పార్వతి**



**సీతంపేట సెప్టెంబర్ 12మేజర్ న్యూస్ :** సీతంపేట మండలం అడ్డాకులగూడ గిరిజన గ్రామంలో జెమ్స్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. అడ్డాకులగూడ గిరిజన గ్రామంలో ఎక్కువ మంది బాధితులు కిడ్నీ రోగంతో బాధపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జెమ్స్ ఆసుపత్రి నెఫ్రాలజిస్టు వైద్యుల సమక్షంలో బాధితులందరికీ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ రక్త పరీక్షల్లో కిడ్నీ వ్యాధి లక్షణాలున్న వారిని శనివారం రాగోలు జెమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లి మరిన్ని వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.విజయపార్వతి, జెమ్స్ ఆసుపత్రి నెఫ్రాలజిస్టు డాక్టర్ గిరి, కుసుమి వైద్యాధికారి డాక్టర్ చాందిని మరియు ఆశా వర్కర్లు ఇతర టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

### నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని రక్షించడంలో

# నారా లోకేష్ కృషి ప్రశంసనీయం

**– అరుకు పార్లమెంటు టిడిపి ప్రతినిధి ద్వారపురెడ్డి సత్తిబాబు, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మ**

**– మంత్రి నారా లోకేష్ చేసిన కృషి ఫలించింది : ద్వారపురెడ్డి సత్తిబాబు**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** నేపాల్‌లో చిక్కుకున్న రాష్ట్రానికి చెందిన వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ చేసిన కృషి ప్రశంసనీయమని అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీటీసీ సభ్యు లు ద్వారపురెడ్డి సత్య నారాయణ (సత్తిబాబు) అన్నారు. మండల పరిధి లోని చిలకాం గ్రామంలో శుక్రవారం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ద్వారపురెడ్డి గౌరమ్మతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. నేపాల్ లో ఆందోళనలు, హింసా కాండలో చిక్కు కుపోయిన తెలుగు వారిని సురక్షితంగా స్వస్థలాలకు చేర వేయడంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. తెలుగు వారికి ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రమాదం తలెత్తిన ముందడుగు వేసి వారిని కాపాడే ధైర్యసాహసాలు మంత్రి వర్యులు లోకేష్ నాయకత్వానికి ప్రత్యేకత అని తెలిపారు. నేపాల్‌లో తెలుగు వారు చిక్కుకున్నట్లు సమాచారం అందిన వెంటనే అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, అమరావతికి హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు చేపట్టడం నారా లోకేష్ మానవతా దృక్పథాన్ని స్పష్టం గా చాటిందని పేర్కొన్నారు. బాధితు లతో నేరుగా మాట్లాడి ధైర్యం చెప్ప డం, వారు ఉండే ప్రదేశమును కోఆర్డినేటర్లతో మ్యాప్ సిద్ధం చేయించడం, ఢిల్లీలోని ఏపీ భవనంలో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం వంటి చర్యలతో మంత్రివర్యులు లోకేష్ వేగవంతముగా స్పందించారని అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్తిబాబు, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మలు వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ తెలుగువారిని సురక్షితముగా స్వదేశానికి రప్పించ డంలో లోకేష్ కీలక పాత్ర పోషించా రని, ఇది ప్రతి తెలుగు కుటుంబానికి గర్వ కారణం అని వెల్లడించారు. అదే విధంగా ఉత్తరాఖండ్ వరదలు, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారి సహాయం వంటి కార్యక్రమాలపై రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు తక్షణమే స్పందించారన్నారు. తెలు గువారు ఎక్కడ కష్టాల్లో ఉన్న వారి వెన్నంటే నిలబడేది తెలుగుదేశం పార్టీనే అనే నిజాన్ని ఈసంఘటన మరోసారి రుజువు చేసిందని ద్వారపురెడ్డి సత్తిబాబు, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మలు స్పష్టం చేశారు.

## మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న జగన్ రెడ్డి

### కొప్పల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు

### మాట్లాడిన అక్కేన మధు, సంతోష పురం సర్పంచ్ అంబటి రాంబాబులు

### సూపర్ 6 సూపర్ హిట్‌తో జగన్‌కు భయం పట్టుకుంది



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంపై ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వ లేక మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు అన్నారు. మండల పరిధిలోని ఖడ్గ వలస జంక్షన్ లో గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)తో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు మీద పదే పదే చావాలి, కాల్చి చంపాలి, బావిలో దూకి చావాలి వయస్సు అయి పోయింది రేపో మాపో పోతాడు లాంటి సిగ్గులేని వ్యాఖ్యలు చేయడం జగన్ రెడ్డి మానుకోవాలని హితవు పలికారు. రాజకీయం కోసం బాబా యిని చంపి, ఆస్తుల కోసం తల్లిని, చెల్లిని కోర్టులకు లాగిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో, ప్రజాస్వామ్యంలో స్థానం లేదు, అధికారం నుండి ప్రజలు మట్టు బెట్టినా బుద్ధి రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షే మం– అభివృద్ధి ఓర్వలేక ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. జగన్ మొసలి కన్నీరు నమ్మే స్థితిలో రైతులు లేరన్నారు.

కౌలు రైతులు ఆత్మహత్యలలో దేశంలోనే 2వ స్థానంలో ఆంధ్రాను తీసు కెళ్లిన రైతు ద్రోహి జగన్ అని విమ ర్శించారు. జగన్ ప్రభుత్వ హయాం కంటే లక్ష టన్నుల ఎక్కువ యూరియా కూటమి ప్రభుత్వం అందిస్తుం దన్నారు. 2022లో కృత్రిమ ఎరువుల కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ నడిపి రైతు భరోసా కేంద్రాలను దోపిడి కేంద్రాలుగా చేసిన దోపిడి దొంగ జగన్మోహన్ రెడ్డి అని మధుసూదన రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, బడుగు బలహీన వర్గాల నేత కింజరాపు అచ్చెన్నాయుడు మీద జగన్ చేసిన అనుచిత వ్యాఖలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిగ్గు లేని రాజకీయాలు, ఫ్యాక్షన్ పనులు, ఫ్యాక్షన్ మనస్థ త్వం విడనాడాలని ఈసందర్భంగా హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి అహంకార వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మధుసూదన రావు, అంబటి రాంబాబులు అన్నారు.

# పెద్దూరులో పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమం

- సర్పంచ్ నారాయణమ్మ,ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు - పెద్ద ఎత్తున జెసిబితో పూడిక తీత పనులు...ఉప సర్పంచ్ ఎల్లం నాయుడు
- పరిశీలించిన ఎంపీడీవో జి పైడితల్లి, కార్యదర్శి బంటు అప్పారావులు - ప్రస్తుత సీజన్లో వ్యాధులు ప్రబల కుండా చర్యలు...ఉపసర్పంచ్ ఎల్లంనాయుడు









**గరుగుబిల్లి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీలో పెద్ద ఎత్తున పారిశుద్ధ్యం పనులు చేపడుతున్నారు. ఈమేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉపసర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు ఆధ్వర్యంలో పారిశుధ్యం మెరుగు పరిచే పనులు జరుగుతున్నాయి. గ్రామంలో ప్రస్తుత సీజన్ లో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా జెసిబి యంత్రంతో కాలువల్లో పూడికలు తొలగించడంతోపాటు గ్రామ శివారు న రహదారికి ఇరువైపులా వున్న తుప్పలు,డొంకలు తొలగించడంతో పాటు కాలువల్లో ఎక్కడ మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోందని గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు వెల్లడించారు. పెద్దూరులో పెద్ద ఎత్తున చేపడుతున్న పారిశుద్ధ్యం పనులను మండల పరిషత్ అభి వృద్ధి అధికారి జి పైడితల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి అప్పారావు కు తగు సూచనలు సలహాలను అందజేశారు.గ్రామంలోని ఆయా వీధులలోని పక్కా కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా పూడికలు తొలగించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని గ్రామ పంచాయతీ సర్పంచ్ మత్స నారాయణమ్మ, ఉపసర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు, గ్రామ పంచా యతీ కార్యదర్శి బంటు అప్పారావులు తెలిపారు.ఈమేరకు గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించిన అనంతరం ట్రాక్టర్లతో గ్రామ శివారు తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్ లో గ్రామ పంచాయతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేం దుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొ న్నారు.

అదే విధంగా గ్రామ పంచా యతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పూడికలు తొలగించిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్, ఫినాయిల్ వేయించడం జరుగుతుందని ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావులు పేర్కొన్నారు.గ్రామ పంచాయతీలో మంచినీటి బోరు బావులు, రక్షిత మంచినీటి పథకాల సమీపంలో నీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని కాలువలోకి మళ్లించడం జరిగిందని ఉప సర్పంచ్ ఎల్లమునాయుడు, కార్యదర్శి బంటు అప్పారావులు తెలిపారు.

## స్వఛ్చాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్‌గా బొమ్మినాయిని లక్ష్మణరావు ప్రమాణస్వీకారం





**సీతానగరం, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** మండలంలోని జోగింపేట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, క్లస్టర్ ఇంచార్జ్, పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీఅంటే ప్రాణంగా భావించిన బొమ్మినాయిని లక్ష్మణరావును స్వఛ్చాంధ్ర కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టరుగా ప్రభుత్వం నియమించగా, శుక్ర వారం విజయవాడలో ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర పురపాలక శాఖామంత్రి నారాయణ, రాష్ట్ర స్వచాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రాష్ట్ర స్వఛ్చాంధ్ర కార్పొరేషన్ ఎండి, ఇతర ఉన్నతాదికారులు,ప్రజాప్రతినిధులు సమక్షంలో రాష్ట్రస్థాయిలో నామినేట్ చేయబడిన 14మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం ప్రమాణ చేపట్టారు. స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టరుగా నేడు బాధ్యతలు చేపట్టిన విధానం జీవితంలో మరువలేనదని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు, మండల పార్టీ పెద్దలకు తనతరుపున, జోగమ్మపేట గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలియచేసారు. స్వఛ్చాంధ్ర డైరెక్టరుగా అటు ప్రభుత్వానికి, ఇటుపార్వతీపురం నియోజకవర్గానికి మంచి పేరుతెస్తానని లక్ష్మణరావు తెలిపారు.బొమ్మినాయిని లక్ష్మణరావురాష్ట్రస్థాయి డైరెక్టర్‌గా శుక్ర వారం బాధ్యతలు చేపట్టడం పట్ల నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దఎత్తున అభినందనలు తెలిపారు.

# సర్వసభ్య సమావేశంలో సమస్యలపై ప్రస్తావన



**సీతానగరం సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షులు బలగా రవణమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాలలో వివిధ సమస్యలపై ప్రజలు ఎదుర్కొంటున్న వాటిని ఎంపిటిసిలు సర్పంచులు అధికారుల ముందు ప్రస్తావించారు అందులో భాగంగా ముందుగా లచ్చపేట ఎంపీటీసీ ఏ సింహాచలం సీతారాంపురం సర్పంచ్ విజయ మాట్లాడుతూ గ్రామాలలో డామేజ్ అయిన విద్యుత్ స్తంభాలు మార్చాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు అలాగే పొదుపు సంఘాల మహిళలకు వారి దాస్తున్న డబ్బులకు బ్యాంకులో అధికారులు వడ్డీ లేదు కానీ బ్యాంకు అప్పులు ఇచ్చిన వాటికి వడ్డీ వేస్తున్నారని తీసుకున్న అప్పుని సకాలంలో కడుతున్నప్పటికీ కొన్ని పొదుపు సంఘాలకు బ్యాంకు లింకేజీలు రావడం లేదని వీటి పైన వెలుగు అధికారులు వివరించాలన్నారు కృష్ణరాయపురం సర్పంచ్ గుణుపూర్ అన్నమనాయుడు. పాపం వలస సర్పంచ్ మరణాలు గౌరీ నాయుడు మాట్లాడుతూ గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ సౌకర్యాలు ప్రభుత్వం మంజూరు వాటిని అడిగారు చల్లం నాయుడు వలస సర్పంచ్ వాకాడ పారమ్మ మాట్లాడుతూ గ్రామంలో మంచినీరు ట్యాంక్ కొత్తగా మంజూరు చేయాలని చేయాలన్నారు రైతులకు యూరియా సకాలంలో సరిపడాల అందించాలని వారు కోరారు వివిధ అంశాల పైన మండల సమావేశంలో ప్రస్తావించారు ఈ సమావేశంలో జడ్పిటిసి ఎం బాబ్జి. ఇన్చార్జి ఎండిఓ కేకే కుమారి వర్మ .తాసిల్దార్ జె ప్రసాద్ కుమార్ తో పాటు వివిధ మండల స్థాయి అధికారులు సర్పంచులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత

- ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం, ఆదాయం - జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు



**గరుగుబిల్లి సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ మరియు రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ డొల్లు పారినాయుడు అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ ప్రాంగణంలో శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం మన్యం జిల్లాల బయో రీసోర్స్ కేంద్రాల 48 మంది యజమానుల ముగింపు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పారినాయుడు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన నేపథ్యం లో గ్రామాల్లోని రైతులు ఏవిధమైన రసాయనిక ఎరువులు,పురుగు మందులు వాడకుండా పంటలు పండించాలన్నారు.రైతులు తమ కున్న పూర్తి స్తాయి విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ, పంటల నమునాలు వేసుకొని పండించు కోవడం వల్ల మంచి ఆహారం, ఆరోగ్యం మరియు ఆదా యం, లభిస్తుందన్నారు.ఇందుకు గాను బయో రీసెర్చ్ కేంద్రాలు పాత్ర ప్రముఖ మైనదన్నారు.వర్షాలు అను కూలంగా పడుతున్నందున రైతులు కావలసిన జీవామృతాలు, కషాయా లు,ద్రావణాలు కేంద్రాలలో అందు బాటులో ఉంచాలన్నారు. దిగుబడులు పెరగ డానికి ఈకేంద్రాలు ఒక దిక్సూచిగా ఉపయోగపడాల న్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలు తూచ తప్పకుండా గ్రామ రైతులకు ఉపయో గకరంగా ఉండాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికే ట్లును అందజేశారు.ఈకార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ పి దేవుళ్ళు, రీజనల్ తీమోటిక్ లీడ్ కే ప్రకాష్, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధ కులు యం శ్రావణ్ కుమార్ నాయు డు, కన్సల్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్.ఎఫ్.ఎ గోల్లు అన్నపూర్ణ, బయో రిసోర్స్ కేంద్రాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

## - ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

## - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు నియోజకవర్గంలోని గార, శ్రీకాకుళం రూరల్ మండలం, శ్రీకాకుళం టౌన్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖ ఎ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని వినతులను శుక్రవారం అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కారం మార్గం చూపిస్తామని శంకర్ అన్నారు. కూటమి పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గత ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడంతో పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు అందుతున్నాయన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్, డ్రైన్లు, సాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వినతులు అందుతున్నాయని వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తున్నామని ప్రజాప్రభుత్వంగా ప్రజలతో మన్ననలు అందుకున్నామని వివరించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని శంకర్ వివరించారు. ఇళ్లు కావాలని పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయని రాష్ట్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఒక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

## - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

## - రూరల్ మండల సచివాలయాల సిబ్బందితో సమీక్ష సమావేశం



**శ్రీకాకుళం రూరల్, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రభుత్వంలో ఉద్యోగులూ భాగస్వామ్యం అయిన ఉన్నందున ఉద్యోగులంతా చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలం సింగుపురంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ రూరల్ మండల సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలో 20 సచివాలయాలు, విలీన పంచాయతీలు పరిధిలో ఐదు సచివాలయాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడిన సూపర్‌సిక్స్ పథకాల అమలు జోరందుకున్నాయని తెలిపారు. ప్రతీ పేదవాని ఇంట ఆర్థిక ఇబ్బందులు తొలగించడానికి సూపర్ సిక్స్ పథకాలను అర్హులకు అందజేయాలని చెప్పారు. అర్హులైన వారికి ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపైనే ఉందన్నారు. అధికారులు, పాలకులు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించవచ్చునన్నారు. ముఖ్యంగా వర్షాకాలం కావడంతో శానిటేషన్ విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని సూచించారు. రెవెన్యూ రీ సర్వేలు కూడా ప్రారంభమైన నేపథ్యంలో సిబ్బంది అందుబాటులో ఉంటూ సకాలంలో పనులు చేయాలన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలతో మంచి సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని చెప్పారు. వారికి ఎలాంటి సమాచారం కావాలన్న అందించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ, ఎమ్మార్వో గణపతి, ఈఓ పీఆర్‌డీ, సర్పంచ్ ఆదిత్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు ఖర్చుపై సోషల్ ఆడిట్ బృందం తనిఖీలు



**సారవకోట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో కరడసింగి పంచాయతీ పరిధిలో 17,89,754 రూపాయలు లక్ష్మీపురం పంచాయితీ పరిధిలో 54,68,595 రూపాయలు గుమ్మ పాడు పంచాయతీ పరిధిలో 1,19,91,586 రూపాయలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి వినియోగించిన ఖర్చులు పై సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలోపనులపై తనిఖీలు నిర్వహించి శుక్రవారం గ్రామ సభలో చదివి వినిపించి వెల్లడించారు కొన్ని చోట్ల అదనంగా వేతనదారులకు చెల్లింపులు చేసినట్లు మస్టర్ల సీట్లలోసంతకాలు గాని వేలిముద్రలు లేకుండా పేమెంట్లు చెల్లించినట్లు బీటీ రోడ్డు పనుల్లో కొలతలు తేడాలున్నట్లు మరికొన్ని లోపాలను గుర్తించి డిఆర్పీలు గుర్తించారు గుమ్మ పాడు గ్రామ సభకు జిల్లా విజిలెన్స్ అధికారి బి లవ రాజు హాజరై వేతనదారులకు ఈ పథకం గురించికొన్ని విషయాలను తెలియజేశారు సర్పంచ్ ప్రతినిధి బమ్మి డి నాగరాజు ఎంపీటీసీ పంగా అప్పారావు మాజీ సర్పంచ్ మరియు టిడిపి పార్టీ మండల అధ్యక్షులుకత్తిరి వెంకటరమణ ఎస్ ఆర్ పి సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు లక్ష్మీపురం పంచాయతీలో సర్పంచ్ పొదిలాపు కృష్ణారావు ఉప సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

# " పి " ఫోర్ స్ఫూర్తితో క్రీడాకారులకు ఆర్థిక సహాయం..

## - వై ఎం సి ఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు..



**నరసన్నపేట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** విజయవాడలో నిర్వహిస్తున్న నాలుగువ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఘట్కా ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనేందుకు నరసన్నపేట నుండి హాజరవుతున్న జిల్లా స్థాయి ఘట్కా టీం క్రీడాకారులకు నరసన్నపేట వై ఎం సి ఏ తరపున ఆర్థిక సహాయం అందించినట్లు వై ఎం సి ఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుమేరకు పి ఫోర్ కార్యక్రమంలో భాగంగా కొంతమంది సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసామని, ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, వారికి అవసరమైన తర్ఫీదు, ఆర్థిక సహాయము అందించేందుకు వై ఎం సి ఏ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు చిట్టిబాబు తెలియజేశారు. దానిలో భాగంగా శుక్రవారం ఘట్కా కోచ్ ఖగేశ్వరరావు ఆధ్వర్యంలో విజయవాడ వెళుతున్న క్రీడాకారులకు కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, ఘట్కా ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనేందుకు నరసన్నపేట నుండి వెళుతున్న టీం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చాంపియన్షిప్ సాధించి ట్రోఫీతో తిరిగి రావాలని చిట్టిబాబు ఆకాంక్షించారు. క్రీడాకారులను దత్తత తీసుకొని వారికి అన్ని విధాల సహాయం అందించేందుకు పి ఫోర్ స్ఫూర్తితో ముందుకు సాగుతామని చిట్టిబాబు అన్నారు.

# జాతీయ సమైక్యతకు ప్రతీక హిందీ



**పోలాకి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** భారత జాతీయ ఉద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి ఏకత్రాటిపైకి నడిపేందుకు హిందీ భాష దోహదపడిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోడూరు ప్రధానోపాధ్యాయులు జి.శాంతి అన్నారు. హిందీ వారోత్సవాల్లో భాగంగా పాఠశాలలో కార్యక్రమంలో శాంతి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సులభంగా నేర్చుకొని సుందరమైన భాష హిందీ అని అన్నారు. హిందీ ఉపాధ్యాయులు హేమలత, రాజేశ్వర రావు మాట్లాడుతూ విభిన్న భాషలు గల భారతదేశంలో ప్రజలందరిలో ఐక్యమత్యాన్ని పెంచి జాతీయ సమైక్యత కు ప్రతీకగా నిలిచే భాష హిందీ అని అన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు హిందీ పట్ల మక్కువ పెంచుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా "జాతీయ బాషగా హిందీ ప్రాముఖ్యత" అను అంశం మీద నిర్వహించిన వ్యాస రచన, డిబేటింగ్ మరియు క్విజ్ పోటీలలో విజేతలు గా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. హిందీ ఉపాధ్యాయిని అయిన ప్రధానోపాధ్యాయులు జి.శాంతి మరియు పాఠశాలలో హిందీ బోధన లో విశిష్ట సేవలు అందిస్తున్న వి.హేమ లత, టి.రాజేశ్వర రావు లను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుచింతాడ లక్ష్మణరావు, మోహిని, వెంకటరమణ, నారాయణరావు ,శ్రీహరి రావు, శాంతి, హేమలత ,జగన్ , బాడాన రాజు, వేణుగోపాలరావు, రాజేశ్వరరావు, రఫీ ,కళావతి, సూర్య కుమారి ,ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలి



**ఆమదాలవలస, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** సంవత్సరాల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని డిటిఎఫ్ ఆమదాలవలస మండల అధ్యక్షులు పైడి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమదాలవలస మండలంలోని వివిధ పాఠశాలలను శుక్రవారం సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సంపాదిత సెలవులకు నగదు చెల్లించకపోవడం, డిఎలను ప్రకటించకపోవడం, డిఏ బకాయిల ఊసే లేకపోవడం, 12వ పిఆర్సీ ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటన లేకపోవడం తగదని అన్నారు. మినిమం టైం స్కేల్ తో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అరవై రెండు సంవత్సరాలకు సర్వీసు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు గణేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 2017 యాక్ట్ , 1097 హెల్ప్ లైన్ నెంబర్‌పై అవగాహన

**- మీకు తెలుసా అనే కార్యక్రమం**



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో" "మీకు తెలుసా" అనే కార్యక్రమాన్ని తేది 12 ఆగష్టు 2025 నుండి 12 అక్టోబర్ 2025 వరుకు నిర్వహించడం జరుగుచున్నది దానిలో భాగంగా శు క్రవారం శుక్రవారం 12-09-2025 తేదీన అచ్చుతాపురం మండలంలో మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్స్ స్కీమ్ లింక్ వర్కర్ కె.జ్యోతి మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్, టి బి, సుఖ వ్యాధులు,2017 యాక్ట్ మరియు 1097 హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ మేడమ్ లిఖిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు టెస్ట్ చేసుకొని వారి స్థితి ని తీసుకుసుకోవాలి అని చెప్పారు ఎమ్. ఎల్. హెచ్. పి అప్పలకొండ మరియు హెచ్ ఎస్ సన్యాసి రావు ఆశ వర్కర్ వరలక్ష్మి లింక్ వర్కర్ కె.జ్యోతి గ్రామ ప్రజలు, యూత్ మెంబెర్స్ పాల్గొనడం జరిగినది.

## హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు

**హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి తులసి నాయుడు**




**అచ్చుతాపురం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామం లో హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి తులసి నాయుడు అవగాహన సదస్సు కార్యక్రమం పాడి రైతులు అందరితో నిర్ణయించడం జరిగింది రీజనల్ మేనేజర్ తులసి నాయుడు మాట్లాడుతూ పాడి రైతులందరకు పాలల్లో మెలికల గురించి పూర్తిగా వివరించడం జరిగింది రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు హెరిటేజ్ డైరీలో పాలు సరఫరా చేస్తున్నా రైతులకు హెరిటేజ్ డైరీ లో పాలు పోసిన అందరికీ రైతుకి హెరిటేజ్ డైరీ పాడి రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అదే విధంగా ఆడపెయ్య పుట్టుటకు 500 రూపాయలకే కృత్రిమ గర్భధారణ రైతులకు అందించబడును తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటావని తెలిపారు హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపు శేషు రైతులందరితో మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు(200000 )లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు మన గ్రామంలో హెరిటేజ్ డైరీ రావడం అందరికీ సంతోషంగా ఉందని తెలిపారు మిగతా డైరీలు కంటే ఎక్కువ రేటు ఇస్తుందని రైతులందరితో చెప్పారు అధిక పాలు సప్లై చేస్తున్న పాడి రైతులకు ప్రథమ దృతీయ రైతులకు సన్మానం చేశారు జి రమణజి పి శ్రీను ఎన్ సత్తిబాబు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సిహెచ్ రాము సూపర్వైజర్ సిహెచ్ గోవింద్ ఏ లక్ష్మి కె వరాలమ్మ సిహెచ్ ఎల్లాజీ బి జగ్గారావు బి శివ ధర్మ మొదలైన రైతులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరికి నివాళి



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** సిపిఐ ఎం అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అచ్యుతాపురం కన్వీనర్ ఆర్ రాము మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి పేద ప్రజల కోసం లౌకితత్వ పరిరక్షణ మతోన్మాదానికి వ్యతిరేకంగా నిరంతరం పాటుపడ్డారని ఆయన ఆశయ సాధన కోసం మనమంతా ఐక్యమై ప్రజా పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత భీముని వెంకటేశ్వరరావు సిపిఎం నాయకులు కె సోమ నాయుడు, కడారి మాశంకర్, బెజవాడ శీను ఆర్ లక్ష్మి సారిపల్లి శ్రీను, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న నిందితుడు నాగరాజు అరెస్ట్



**దేవరాపల్లి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** గంజాయి కేసులో పరారీలో ఉన్న A3 కందేరి వెంకట నాగరాజును దేవరాపల్లి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ముందస్తు సమాచారం మేరకు ఎస్ఐ వి.సత్యనారాయణ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేపట్టి నిందితుడిని దేవరాపల్లి వద్ద పట్టుకున్నారు. రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ సత్యనారాయణ శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు.

## నారా లోకేష్ కృషికి హ్యాట్సాఫ్

**: టిడిపిరాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ**



**మునగపాక, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** నేపాల్‌లో గత కొన్ని రోజులుగా జరిగిన అల్లర్లు, ఊహించని ఉద్రిక్త పరిస్థితులు, ప్రాణభయంతో జీవిస్తున్న వాతావరణం మధ్యలో చిక్కుకున్న తెలుగువారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలిచిన తీరు నిజంగా ప్రతి తెలుగు హృదయాన్ని గర్వపడేలా చేసింది. ఆ సమయంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలుగువారికి, ఒక్క ఫోన్ కాల్ ద్వారా మంత్రి నారా లోకేష్ స్పందించడం, భరోసా ఇవ్వడం, వెంటనే ప్రభుత్వ యంత్రాంగాన్ని అలర్ట్ చేయడంఅభినందనీయమని రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ అన్నారు, ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ , అనంతపురం పర్యటనను సైతం రద్దు చేసుకుని, నేరుగా ఆర్టిజిఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను వార్ రూమ్‌గా మార్చుకుని, రెండు రోజుల పాటు అక్కడే ఉండి క్షణక్షణం పరిస్థితిని పర్యవేక్షించారు. ఒకవైపు బాధిత కుటుంబాలతో నిరంతరం టచ్‌లో ఉండి వారికి ధైర్యం చెబుతూ, మరోవైపు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, ఇంకోవైపు ప్రత్యేక విమాన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, నారా లోకేష్ గారు చేసిన ఈ కృషి నిజంగా ఒక యజ్ఞంలా అనిపించింది.217 మంది ఏపీ వాసులు నేపాల్‌లో 12 ప్రాంతాల్లో చిక్కుకున్నారని సమాచారం రాగానే, వారిలో ఎవరూ ప్రమాదంలో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు చేరేలా చర్యలు తీసుకోవడం, ఆహారం, నీరు కల్పించడం, తాత్కాలిక వసతులు ఏర్పాటు చేయించడం ౹ ఇవన్నీ ఒక గొప్ప నాయకుని లక్షణాలు. మొదటి విడతలో 21 మందిని, తదుపరి విడతలో 144 మందిని ప్రత్యేక విమానాల ద్వారా స్వరాష్ట్రానికి సురక్షితంగా తీసుకువచ్చారు. మిగిలిన వారందరినీ కూడా స్వరాష్ట్రానికి చేరుస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చి, తన మాట నిలబెట్టుకున్నారు.హూద్ హూద్ తుఫాను సమయంలో చంద్రబాబు పరిపాలన కళ్ళకు కట్టినట్లు చూసిన విశాఖ ప్రజలకు, అప్పుడు చూపిన పరిపాలనా పటిమ, ఈ రోజు నేపాల్ అల్లర్లలో లోకేష్ తక్షణ స్పందన ౹ తండ్రికి తగ్గ తనయుడని మరోసారి నిరూపించింది. నాడు ఉత్తరాఖండ్ వరదల సమయంలో నారా చంద్రబాబు నాయుడు ఎలా సహాయం చేసారో, ఈ రోజు నేపాల్ ఘటనలో నారా లోకేష్ అదే మార్గంలో నడుస్తూ తెలుగు ప్రజలకు మరో ధైర్యాన్ని ఇచ్చారని, కర్రి సాయి కృష్ణ అన్నారు.

## ఎన్టీఆర్ నుంచి కూటమి పాలన వరకు మహిళలకు వచ్చాక ప్రాధాన్యత

**- స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**- ఆస్తిలో మహిళలకు వాటా కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే**



**నర్సీపట్నం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ పాలన నుండి కూటమి పాలన వరకు మహిళలకు ప్రాధాన్యత కొనసాగుతోందని గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ, పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డులో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు స్పీకర్ చేతుల మీదుగా స్మార్ట్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆరోజుల్లోనే రేషన్ షాపులు స్థాపించి రెండు రూపాయల కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టారని అన్నారు. అప్పట్లో ఆస్థిలో మహిళలకు సగం భాగం, వరకట్న నిషేధం వంటి పలు పథకాలు స్వర్గీయ నందమూరి తారకరామారావు అమలు చేశారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ ఆశీర్వాదంతోనే నర్సీపట్నం అన్ని రంగాల్లో అభివృద్ధికి పునాదులు పడ్డాయని చెప్పారు. ముఖ్యంగా విద్యకు ప్రాధాన్యత ఇస్తూ డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, నర్సింగ్ కాలేజీని ఎన్టీఆర్ హయాంలో స్థాపించారని పేర్కొన్నారు. నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి కూడా ఎన్టీఆర్ బహుమానమని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సైతం మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తోందని, మహిళా ఉద్యోగులు కూడా ఫ్రీ బస్సును ఆశ్రయిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రేషన్ స్మార్ట్ కార్డులు అందజేస్తోందని పేర్కొన్నారు. వీటిని లబ్ధిదారులు అన్ని విధాలుగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 5,35,492 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తుండగా, నర్సీపట్నం నియోజకవర్గానికి 83,779 కార్డులు కేటాయించారు. వాటిలో గొలుగొండ మండలానికి 17,245, నాతవరం మండలానికి 21,424, మాకవరపాలెం మండలానికి 18,866, నర్సీపట్నం మండలం మరియు మున్సిపాలిటీకి 26,244 కార్డులు పంపిణీ చేస్తున్నారన్నారు . వీటిని సచివాలయ ఉద్యోగులు, రేషన్ డీలర్లు లబ్ధిదారుల ఇళ్లకు అందించాల్సి ఉంటుందని చెప్పారు. స్మార్ట్ రైస్ కార్డుకోడ్‌ను స్కాన్ చేస్తే రేషన్ షాప్ వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, ఈ కేవైసీ స్థితి వంటి అంశాలు తెలుస్తాయని వివరించారు. రేషన్ షాపులో సరుకులు ఎంతమేరకు ఉన్నాయో, ప్రతి నెలలో ఎంత సరుకులు తీసుకున్నారో కూడా తెలుసుకోవచ్చని తెలిపారు.

# సంపూర్ణ అక్షరాస్యతను సాధించేందుకు కృషి చేయాలి

**- జిల్లా నీటి యాజమాన్యం సంస్థ అధికారి సుధాకరరావు**




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించేందుకు కృషి చేయాలి జిల్లా నీటి యాజమాన్యం సంస్థ అధికారి సుధాకరరావు అన్నారు. శుక్రవారం జిల్లా మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశ మందిరంలో వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమం పై వాలంటీర్స్ కు ఒక్క రోజు ఒరింటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నీటి యాజమాన్యం సంస్థ అధికారి సుధాకరరావు మాట్లాడుతూ జిల్లాలో అక్షరాస్యతను పెంచేవిధంగా వాలంటీర్స్ శిక్షణ ద్వారా నిరక్షరాస్యులకు ఇవ్వాలన్నారు. మండల్ స్థాయిలో అక్షరాస్యతను పెంచలన్నారు. 15 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న నిరక్షరాస్యులందరినీ అక్షరాస్యులుగా మార్చడం, వారికి ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా శాస్త్రం మరియు ఇతర జీవిత నైపుణ్యాలను అందించడమే ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. జిల్లాలో అక్షరాస్యత సాధించాలంటే మండల్ స్థాయిలో గ్రామాల్లో స్వచ్ఛందంగా వాలంటీర్స్ బోధన చేయాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కీలకమని వయోజన విద్యా జిల్లా ఉప సంచాలకులు ఏ సోమేశ్వరరావు అన్నారు.11207 వాలంటీర్లకు నైపుణ్యం గల ఉపాధ్యాయులతో శిక్షణ ఇచ్చి లక్ష 12 వేల మంది నిరక్షరాశు లను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పెద్దలకు చదువడం, రాయడం నేర్పే విధంగా వాలంటీర్స్ శిక్షణ ద్వారా ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ ఉల్లాస్ కార్యక్రమంలో కె. వెంకటరమణ మరియు పి. వెంకటరమణ ఉపాధ్యాయులు ఒక్క రోజు ఒరింటేషన్ ప్రోగ్రాం ద్వారా వాలంటీర్స్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ చంద్రకుమారి, వయోజన విద్యా శాఖ ఏ పి ఓ బాలచంద్ర, పరివేక్షకులు ఎల్ రవణమ్మ, యంపిడిఓలు, ఏ పి ఓ లు, ఏ పి యం ఎస్ లు, ఉపాధ్యాయులు, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయుల నిరసన..




**గార, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** గార మండల కేంద్రంలో ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ శుక్రవారం సాంత్రం నిరసన వ్యక్తం చేశారు. ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నల్ల రిబ్బన్లతో విధులకు హాజరైన ఉపాధ్యాయులు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ నాలుగు డిఎ లను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ 57 మెమోను వెంటనే అమలు చేయాలని, పిఆర్సి కమిషన్ వేయాలని, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరము ఏపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో డిమాండ్ల పరిష్కారం కోరుతూ డిప్యూటీ తాహసిల్దార్ డి.పద్మావతి కు మెమొరాండం అందజేశారు.

## నానో ఎరువులపై అవగాహన సదస్సు



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** రైతులు సాంప్రదాయ యూరియా బస్తాల వినియోగాన్ని తగ్గించి, నానో ఎరువులను పిచికారీ చేయడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ చౌదరి అవినాష్ తెలిపారు. గుజరాతిపేటలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఇఫ్కో ఆధ్వర్యంలో శుక్రవారం నానో ఎరువులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా చౌదరి అవినాష్ మాట్లాడుతూ "25 బస్తాల యూరియాకు బదులుగా కేవలం అర లీటరు నానో యూరియా వాడటం ద్వారా పంటలకు సమానమైన ఫలితాలు వస్తున్నాయి. ఇది రైతులకు ఆర్థికంగా మేలు చేయడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో కూడా మైలురాయిగా నిలుస్తుంది" అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ ఏడి రజిని మాట్లాడుతూ, ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో ఇఫ్కో%-%వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో 29 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని, త్వరలో మరిన్ని డ్రోన్లు రైతుల వినియోగానికి అందిస్తామని తెలిపారు. డ్రోన్ల ద్వారా నానో యూరియా పిచికారీ సులభంగా, సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు కొత్త సాంకేతికతను స్వీకరించి విస్తృతంగా నానో ఎరువులను వాడాలని సూచించారు. ఇఫ్కో రాష్ట్ర మేనేజర్ బి.ఎల్. రాజు మాట్లాడుతూ "నానో ఎరువుల వినియోగం పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది" అని తెలిపారు.

## రోడ్డు పనులు పున: ప్రారంభం



**సారవకోట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** వడ్డిన వలస గ్రామం నుండి వయా తొగిరి కిన్నెర వాద చీడిపూడి బుడితి గ్రామం వరకు బీటీ రోడ్డు పనులు పునః ప్రారంభమయ్యాయి గత వైయస్సార్సీపి ప్రభుత్వం కాలం లో ఈ రోడ్డుకు కల్వర్టులు పనులు వరకు మాత్రమే గుత్తేదారు చేపట్టి బిల్లులు చెల్లింపులు కాకపోవడంతో పనులు నిలిపివేశారు ఈ పనులు ప్రస్తుత కూటమి ప్రభుత్వం హయాంలో అప్పటి గుత్తేదారు కి అప్పజెప్పి పనులు చేయిస్తున్నారు ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి ఈ రోడ్డు పూర్తిగా గోతులుమయం అయ్యి రాకపోకలకు ఇబ్బందులు పడేవాళ్లు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి చొరవతోపనులు చేయించడం వలన ప్రజలు ఎమ్మెల్యే పట్ల అభినందిస్తున్నారు ఆర్ అండ్ బి ఏ ఈ సరోజ పర్యవేక్షణలో ఈ పనులు చేయడం జరుగుతున్నాయి.

## ముగిసిన మండల స్థాయి స్కూల్ గేమ్స్..



**పోలాకి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం మబగాం జిల్లా పరిషత్ పాఠశాల నందు శుక్రవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు పోలాకి మండలంలోని అన్ని యాజమాన్యాల సుమారు 325 మంది క్రీడాకారులు హాజరయ్యారు . కబాడీ, కోకో, వాలీబాల్, షటిల్, అండర్ 14 బాయ్స్, గర్ల్స్ అండర్ 17 బాయ్స్, గర్ల్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు డివిజన్ స్థాయి పోటీలకు అర్హులవుతారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాయ రవి, ఎంపీటీసీ బైరా వరలక్ష్మి , మండల విద్యాశాఖ అధికారి నాయక్, ఎంఈఓ 2 శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సదాశివుని రాధాకృష్ణ, నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్. లక్ష్మణరావు ఎం నీలం, ఎమ్మెస్ పోలాకి వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదల భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తారా




**సరుబుజ్జిలి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ధర్మల్ పవర్ ప్లాంట్ పేరుతో బలవంతపు భూ సేకరణకి వ్యతిరేకంగా సెప్టెంబర్ 18 వ తేదీన కలక్టర్ కార్యాలయం వద్ద మహాధర్నా జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, న్యూ డెమోక్రసీ జిల్లాకార్యదర్శి తాండ్ర.ప్రకాశరావు ఆదివాసిసంక్షేమ పరిషత్ సంఘం అధ్యక్షుడు వాబ.యోగి, రైతు కూలీ సంఘం అధ్యక్షుడు వంకల. మాధవరావు, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనారి. మోహనరావు. గిరిజన సంఘంజిల్లా కార్యదర్శి నిమ్మక.అప్పన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కంట. అప్పలనాయుడు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సరుబుజ్జిలి మండలం వెన్నెలవలసలో జరిగిన ర్యాలీ అనంతరం జరిగిన సభలో వారు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలు భూమిని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి పూనుకుంటున్నది. అందులో భాగంగానే శ్రీకాకుళం జిల్లాలో అటు కార్గో ఎయిర్పోర్ట్ పేరుతోఇటు పవర్ ప్లాంట్ పేరుతో పెద్ద ఎత్తున భూములు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి పూనుకుంటుందని విమర్శించారు. రైతుల అనుమతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా డ్రో న్ సర్వేలు చేయడం చట్ట వ్యతిరేకమైన చర్యని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రహస్యంగా రైతుల భూములను సర్వే ఎందుకు చేస్తుందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో ప్రజల భూములను కార్పొరేట్లకు అప్పగించడం మోసం కాదా ! ఆ ని రాష్ట్ర రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు .అచ్చెన్నాయుడునని వారు ప్రశ్నించారు. ధర్మల్ పవర్ ప్లాంట్ కడితే హిరమండలం రిజర్వాయర్ నుంచి నీరు తెస్తామని ప్రకటనలు చేస్తున్నారని హిరమండలం లో రిజర్వాయర్ లో నీరే లేకపోతే మీరు ఎక్కడి నుంచి తెస్తారని వారు ప్రశ్నించారు . నేరెడి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేసి జిల్లాలో రెండు పంటలకు నీరు ఇస్తేరెండు పంటలు పండి సంవత్సరానికి 13వేల కోట్లు ఆదాయం వస్తుందని వారన్నారు.జిల్లా రైతుల భూములను దోపిడీ చేయడానికి పూనుకుంటున్నారనిఅభివృద్ధి జరగాలంటే ఆమదాలవలస షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని వారు డిమాండ్ చేశారు.అదికాకుండా బలవంతపు భూసేకరణ చేస్తే ప్రజలు ప్రతిఘటిస్తారని వారు హెచ్చరించారు. భూ దోపిడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రజలు చేస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు సవర లక్ష్మణరావు సవర సింహాచలం, సవర.కృష్ణ, ధర్మారావు సిఐటి నాయకులు గోపాలు,రామస్వామి,మిన్నారావు,సూర్యనారాయణ,మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## అరకు ఆర్గానిక్ కాఫీ షాప్ ప్రారంభం



**అరకులోయ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయలో అరకు ఆర్గానిక్ కాఫీ షాప్ ను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖా మాత్యులు గుమ్మిడి. సంధ్యారాణి ఆదేశాల మేరకు అల్లూరి జిల్లా కలెక్టర్ స్థానిక గిరిజన సంస్కృతి మ్యూజియం ప్రాంగణంలో నేటివ్ అరకు కాఫీ షాపు కు ప్రారంభోత్సవం చేశారు. పార్లమెంట్,శాసనసభ ప్రాంగణాల్లో అరకు ఆర్గానిక్ కాఫీ షాపులను ప్రారంభించిన కూటమి ప్రభుత్వం పర్యాటకుల కోసం అరకు లోయలో కాఫీ షాపును ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అరకు ఆర్గానిక్ కాఫీ షాపును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం,గిరిజన సంక్షేమశాఖ మంత్రి ఆదేశాల మేరకు అరకు ఆర్గానిక్ కాఫీ షాపును ఏర్పాటు చేయడంతో పాటు గిరిజన ఉత్పత్తులు ప్రజలకు, పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు వెలువడిన తర్వాత మొట్టమొదటిసారిగా అరకు లోయలో కాఫీ షాపు ప్రారంభమైందని ఆయన చెప్పారు.కాఫీ,గిరిజన ఉత్పత్తుల విక్రయాల్లో అర్హులైన గిరిజనులకు పూర్తిస్థాయిలో ఉపాధి లభిస్తుందని ఆయన తెలిపారు.

# రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కృషి ఫలించింది



**దేవరాపల్లి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** నేపాల్ లో గత కొన్ని రోజులుగా జరిగిన అల్లర్ల నేపథ్యంలో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి ఫలించిందని మాడుగుల నియోజకవర్గం తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు అన్నారు. దేవరాపల్లిలో శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. నేపాల్ లో చాలా భయంతో ఉద్రిక్తత వాతావరణ మధ్యలో చిక్కుకున్న తెలుగువారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలిచిన తీరు ప్రతి తెలుగు వారు గర్వపడేలా చేసిందన్నారు. ఆ సమయంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలుగువారికి ఒక ఫోన్ ద్వారా నారా లోకేష్ స్పందించి , ప్రభుత్వ యంత్రాంగాన్ని అలర్ట్ చేయడం, అనంతపురం పర్యటన సైతం రద్దు చేసుకొని నేరుగా ఆర్ టి జి ఎస్, కంట్రోల్ సెంటర్ ను వార్ రూమ్ గా మార్చుకొని పరిస్థితిని పర్యవేక్షించడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచి కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక విమానం ద్వారా నేపాల్ ప్రాంతంలో చిక్కుకున్న తెలుగువారిని క్షేమంగా తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**- అని కోరుతూ సెప్టెంబర్ 15న చలో రాష్ట్ర లేబర్ కమిషనర్ ఆఫీస్ వద్ద ధర్నాని జయప్రదం చేయండి**



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో భవనిర్మాణ కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారంగా బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15 తేదీన రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నాకు ఏపీ బిల్డింగ్ ఆధార్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపులో భాగంగా అచ్చుతాపురం మండలంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు అందరూ కదలి రావాలని పిలుపునివ్వడం జరిగింది జిల్లా కార్యదర్శి చందన రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల పైగా భవనిర్మాణ కార్మికుల నిర్మాణరంగంలో ఉపాధి పొందుతూ 18 లక్షలు పైగా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెలఫర్ బోర్డులో తమ పేర్లు నమోదు చేసుకున్నారు మేము అధికారంలోకి వస్తే హెల్ఫర్ బోర్డును పునరుద్ధరిస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీని ఎన్నికల సభల్లో తన పార్టీకి ఓట్లు వేయమని తమ పార్టీ అధికారంలోకి వస్తే హెల్ఫర్ బోర్డు పునర్నిస్తామని హామీ ఇచ్చారు అధికారంలోకొచ్చి సంవత్సరం కాలం పూర్తయిన నేటికీ పునర్ధరణ హామీ అమ్ములు నోచుకోలేదు ఈ కాలంలో అనేక పర్యాయవాదాలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రిని ఇతర ప్రభుత్వ పెద్దలను కలిసి సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టలేదు హెల్ఫర్ బోర్డు పునరుద్ధరణ చేయటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక రూపాయి కూడా భారం లేదు వెల్ఫేర్ బోర్డులోనే వేల కోట్ల రూపాయలు నిధులు ఉన్నాయి ప్రభుత్వం చేయాల్సినదల్లా హెల్ఫర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తే చాలు వేలాది మంది భవనిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు అవుతాయి ప్రభుత్వం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాజన్న అప్పలనాయుడు పి సాహిది కే సోమునాయుడు పాల్గొన్నారు.

## కె.కోటపాడు పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**దేవరాపల్లి / కె. కోటపాడు, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ కె.కోటపాడు పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. అలాగే నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, నేరస్తుల గుర్తింపు లో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, గ్రామాలు-పట్టణాల్లో వాటి ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ప్రజలకు అవగాహన కల్పించి, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠినంగా ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు. అలాగే సిసిటిఎన్ఎస్ వ్యవస్థలో ప్రతి కేసును ఎఫ్ఐఆర్ నుండి కోర్టు డిస్పోజల్ వరకు పూర్తి వివరాలతో అప్డేట్ చేయాలని ఆదేశించారు. గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు మహిళా చట్టాలు, పోక్సో అక్ట్, ర్యాగింగ్ నిరోధక చట్టం, ఈవ్ టీజింగ్ చట్టాలపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని, శక్తి యాప్‌ను ప్రతిఒక్కరూ డౌన్లోడ్ చేసుకునేలా ప్రత్యేక ప్రచారం చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా, సెప్టెంబర్ 13న జరగబోయే లోక్ అదాలత్ లో పెండింగ్ కేసులు ఎక్కువగా రాజీ అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. స్టేషన్ సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్పీ , సమస్యాత్మక ప్రాంతాలను తరచూ సందర్శించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెట్టాలని సూచించారు. ఈ వార్షిక తనిఖీలు జిల్లా ఎస్పీ తో పాటు అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ ఎం.శ్రావణి, చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, స్థానిక ఎస్ఐ ఆర్.ధనుంజయ, దేవరాపల్లి ఎస్ఐ వి.సత్యనారాయణ సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## హైస్కూల్ ప్లే గ్రౌండ్ కోసం ఎమ్మెల్యేకి వినతి

**- చైర్మన్ నూకలయ్య**



**మునగపాక, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** నాగులపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కు విద్యార్థులు ఆటలాడుకునేందుకు ప్లే గ్రౌండ్, ప్రహరీ గోడ ఎత్తు నిర్మించుటకై శుక్రవారం నాగులపల్లి వచ్చిన ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ కి హైస్కూల్ కమిటీ చైర్మన్ పోలమరశెట్టి నూకలయ్య సమస్యను తెలియజేయగా, వెంటనే స్పందించి తహసిల్దార్ పి సత్యనారాయణ కు ఆదేశించారు, వెంటనే హై స్కూల్ కు తహసిల్దార్ పి సత్యనారాయణ వచ్చి పరిశీలించారు, హై స్కూల్ కు దగ్గరలో ఉన్న స్థలం చూసి లీజుకు మాట్లాడమని చైర్మన్ నూకలయ్యకు తెలిపారు, ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యేతో చర్చించి తగు నిర్ణయం తీసుకుందామని తెలిపారు, ఈ కార్యక్రమంలో భీమిశెట్టి సత్యనారాయణ, దొడ్డి వీర వెంకటరావు, దొడ్డి వెంకట అప్పారావు, పి రాజు, మొర రమేష్, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్మించాలి

**- ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలి**

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకన్న డిమాండ్**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మాకవరపాలెం (నర్సీపట్నం) సహా రాష్ట్రంలోని పది కొత్త మెడికల్ కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట నర్‌సిప్పు (పిపిపి) విధానంతో నిర్మించాలని, విడుదల చేసిన జీవో నెం.590 ని వెంటనే ఉప సంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం అయిన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఆరోగ్య రంగాన్ని లాభాపేక్ష కోసం ప్రైవేట్ సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వెంటనే విడనాడలని డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో మెడికల్ కాలేజీ ఇప్పటికే కొన్ని భవనాలను గత ప్రభుత్వం హయాంలోనే నిర్మాణాలు చివరి దశలోకి వచ్చాయని తెలిపారు. వీటిని పూర్తి చేసి వైద్య సేవలు వెంటనే ప్రారంభించే అవకాశం ఉన్నప్పటికి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం 10 మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రైవేటుపరం చేయాలనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే వైద్య కళాశాలలు ప్రతిభకు, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తాయని అన్నారు. అదే ప్రైవేట్ యాజమాన్యాలు అయితే సంపన్నులకే సీట్లు ఇస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపార దృక్పథం ముందుకు వచ్చి పేద ప్రజలకు వైద్యం అందకుండా పోతుందని తెలిపారు. వైద్యం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండట మే సరైనదని అన్నారు. ప్రైవేట్ రంగం ఆజమాయిషిలో ఫీజులు, అడ్మిషన్లు వాటిలో దొల్లతనం అనేక సందర్భాల్లో బయటపడిందని తెలిపారు. దీనితో పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య, విద్యకు దూరం మౌతారని తెలిపారు. వైద్య విద్య, ఆరోగ్యం ప్రజా హక్కులను ప్రైవేటు లాభాల కోసం తాకట్టు పెట్టడం సరైనది కాదన్నారు. ఇప్పటికే ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఫీజుల భారం వలన సాధారణ ప్రజలకు విద్య వైద్యం అందని పరిస్థితి తలెత్తిందని తెలిపారు. ఈ తరుణంలో ప్రభుత్వమే కొత్త మెడికల్ కాలేజీలను పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే నిర్మాణం చేసి ప్రజలకు వైద్యం అందు బాటులోకి తీసుకురావాలని వెంకన్న డిమాండ్ చేశారు.

## స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

### – జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.అనిత



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** స్త్రీల ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన చికిత్స పరీక్షలు, ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలుపరచుటకు చర్యలు చేపట్టడమైనదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత శుక్రవారం వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ ఆదేశాలు మేరకు స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు( హెల్త్ క్లినిక్ లు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా వైద్య కళాశాల ఆసుపత్రులు అధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులు సహకారంతో మహిళలు, పిల్లల కేంద్రీకృత ఆరోగ్య శిబిరాలు నిర్వహణ స్క్రీనింగ్ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని వైద్యుల సహకారంతో వైద్య కళాశాలలు, జిల్లా ఆసుపత్రులు (డి.హెచ్) నుండి ప్రత్యేక సేవలను ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్లు కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించడానికి ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. మహిళల ఆరోగ్యంపై దృష్టి సారించడం ద్వారా స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ – సేవల సంతృప్తత పై ఆధారపడి ఉంటుందని, దీనిలో భాగంగా

1. యన్.సి.డి స్క్రీనింగ్ 2. క్యాన్సర్ స్క్రీనింగ్, 3. ప్రసూతి సంరక్షణ (ఏ.ఎన్.సి), తల్లి, పిల్లల రక్షణ (యం.సి.పి) కార్డ్ 4. ఇమ్యునైజేషన్5. రక్తహీనత స్క్రీనింగ్, ఋతు పరిశుభ్రత 6. ఏ.బి–పి.యం.జె. ఏ. వై / వే వందన కార్డ్/ఏ.బి.డి.యం 7. పోషన్ (మహిళలు మరియు పిల్లల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహణ) 8. రక్తదానం 9. టి.బి స్క్రీనింగ్ 10. మహిళల ద్వారా/కోసం హెల్త్ టెక్ స్టార్టప్లు 11. ఆయుష్ సేవలు రొమ్ము క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్, అనారోగ్య మహిళలకు క్షయవ్యాధి స్క్రీనింగ్‌బీ కౌమారదశలో ఉన్న బాలికలు మహిళలకు రక్తహీనత కోసం స్క్రీనింగ్, యన్.సి.డి ల కోసం మహిళల స్క్రీనింగ్ అధిక రక్తపోటు మధుమేహం, నోటి క్యాన్సర్, కౌన్సెలింగ్ సేవలు, గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు సికిల్ సెల్ స్క్రీనింగ్ కార్డుల పంపిణీ, కౌన్సెలింగ్ సేవలు,గర్భిణీ స్త్రీలకు హిమోగ్లోబిన్ స్థాయి పరీక్ష , గర్భధారణ సమయంలో పోషకాహారం %ఌ% సంరక్షణపై కౌన్సెలింగ్, తల్లి, శిశు రక్షణ (యం.సి.పి) కార్డుల పంపిణీతో సహా జనన పూర్వ సంరక్షణ (గర్భిణీ) (ఏ.ఎన్.సి) తనిఖీలు.,పిల్లలకు రోగ నిరోధక సేవలు అందించబడతాయన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలకు రుతు పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన సమావేశాలు మహిళా స్వయం సహాయక బృందాలు (యస్.హెచ్.జి), పంచాయతీ రాజ్ సంస్థల (పి.ఆర్.ఐ) మహిళా ప్రతినిధుల ద్వారా నూనె, చక్కెర వినియోగాన్ని తగ్గించడంపై ప్రచారం, పోషకాహార కౌన్సెలింగ్, వెల్నెస్ సెషన్లు, రక్తదాన కార్యక్రమం నిర్వహించడం, పి.యం. జె.ఏ.వై క్రింద నమోదు/ ఆయుష్మాన్ వయె వందన కార్డు పంపిణీ, నిక్షయ్ మిత్ర వాలంటీర్ల నమోదువంటి సేవలు అందుబాటులో ఉంచడం ద్వారా ఈ శిబిరాలలో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రైవేటు వైద్య నిపుణులను భాగస్వామ్యం చేయుట ద్వారా కార్యక్రమాలను విజయవంతం చేయుటకు తగు చర్యలు తీసుకోవడమైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్త్రీలకు, పిల్లలకు అన్ని రకాలైన వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఐతంలో ఇంజనీరింగ్ మొదటి ఏడాది విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం



**టెక్కలి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** 2025 మొదటి ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులకు, బేసిక్ సైన్స్ విభాగము నుండి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గణితం, ఆంగ్లము సైన్స్ సబ్జెక్ట్ లలో మెలుకవలు,సూక్ష్మ పద్ధతులలో పరిష్కరణ వంటి అంశాలను బోధకులు ఉదహరించారు.ఇంజనీరింగ్ దశలో తరగతుల నిర్వహణ, ల్యాబ్ లు,గ్రంధాలయాలు ఎలా వుపయోగించుకోవాలో, పరీక్షలలోఎటువంటి పద్ధతులు పాటించాలనే టు వంటి శిక్షణలు ఇచ్చారు. ఈ శిక్షణ నిర్వహించిన బేసిక్ సైన్స్ విభాగము అధ్యాపకులు, డాక్టర్ ఎం రమణయ్య,డాక్టర్ రత్న మని,గణితం అధ్యాపకులు డాక్టర్ జి వాసంతి లను, డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ ఎస్ శ్రీనివాస్ రావు లు అభినందించారు.

## ఘనంగా కుంకుమ పూజలు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం అద్వర్యంలో మండలం ఊడికలపాడు శ్రీరామ మందిరంలో శుక్రవారం సాయంత్రం టిటిడి పురోహితులు శ్యామసుందర్, ప్రసాద్లు మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. గడిచిన నాలుగు రోజులు శ్రీరామమందిరంలో టిడిడి ఆధ్వర్యంలో భక్తులకు పురాణ ప్రవచన కారులు బొడ్డేపల్లి అప్పలనాయుడు, భగవద్గీత ప్రవచన కారులు సనపల కరుణ్కుమార్లచే ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గ్రామస్థులచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు వెంకటేశ్వరస్వామి చిత్రపటాలు, ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మెండ తిర ఎపతిరావు, హనుమంతు వెంకటరావు, సనపల విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయి గుర్తింపు



**పలాస, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రేరణ మిత్ర పైలెట్ ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించిందని ప్రిన్సిపల్ జె.వెంకటలక్ష్మి తెలిపారు.పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024 – 25 విద్యా సంవత్సరం నందు లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం (ఎల్ఐపి) నందు విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు గుర్తింపుగా యూనిసెఫ్ (యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ )వారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పలాస రాష్ట్రస్థాయిలో ప్రేరణ మిత్ర పైలెట్ ప్రాజెక్టును ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఎంపికైన 30 మంది విద్యార్థులకు శుక్రవారం కళాశాల నందు ప్రథమ శిక్షణ కార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి విద్యార్థులకు శుభాభినందనలు తెలుపుతూ రాష్ట్రస్థాయిలో పైలట్ ప్రాజెక్టు ఎంపిక కావడానికి ప్రోత్సహించిన డాక్టర్ నారాయణ భరత్ గుప్తా,డైరెక్టర్ ఆఫ్ కలేజియట్ ఎడ్యుకేషన్,డాక్టర్ సి కృష్ణ,జాయింట్ డైరెక్టర్ ఆఫ్ కాలేజీ యూత్ ఎడ్యుకేషన్ వారికి సభాముఖంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గాజువాక మాజీ మున్సిపల్ చైర్మన్‌కి ఘన నివాళులు



**కూర్మన్నపాలెం, గాజువాక సెప్టెంబర్ 12 :** జీవీఎంసీ 87వ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో గాజువాక మాజీ మున్సిపల్ చైర్మన్ వివిఎన్ రాజా మొదటి వర్ధంతి సందర్భంగా వారి స్వగృహంలో చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరు రాజా అని ఆయన గాజువాక మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి వార్డులను అభివృద్ధి చేసి ఎన్నో మంచి పనులు చేశారన్నారు. అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ మంచి పేరు ప్రఖ్యాతలు ప్రజల్లో సంపాదించారని ఆయన సేవలను కొనియాడారు. విశాఖ జిల్లా యూత్ వైయస్సార్ వింగ్ ప్రెసిడెంట్ మరియు కార్పొరేటర్ ఉరుకూటి రామచంద్రరావు ( చందు), 87 వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు ఎన్నేటి రమణ, ప్రగడ శ్రీనివాస్, బొడ్డ గోవిందా,చిత్రాడ వెంకటరమణ, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, బొడ్డ సన్యాసిరావు, ప్రగడ శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## నీవు నిజంగానా రైతువేనా..?



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి శుక్రవారం పరిశీలన చేశారు. రైతులకు అధిక ధరలకు ఎరువులు విక్రయించరాదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎరువులు విక్రయించాలని అన్నారు. ఎరువుల దుకాణాల స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. మెలియాపుట్టి మండల కేంద్రంలో ఉన్న శ్రీరామ ట్రేడర్స్ ఎరువుల దుకాణానికి పరిశీలనకు వెళ్లారు. షాపు మూసివేసి ఉండడంతో ఆర్డీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే షాప్ తెరిపించి స్టాక్ పరిశీలించారు. అనంతరం శేఖరాపురం గ్రామానికి చెందిన ఎన్ని జగన్నాథం అనే రైతు ఆర్డిఓ దృష్టికి ఎరువుల సమస్య గురించి వివరించారు. తాను 8 ఎకరాల వరి సాగు చేస్తున్నానని, వ్యవసాయ శాఖ అధికారులు తనకు రెండు బస్తాల యూరియా ఇచ్చారని వాపోయారు. ఎరువులు లేక ఒడిశా నుంచి అధిక ధరలకు కొని వ్యవసాయానికి వినియోగిస్తున్నామని, చాలా ఇబ్బంది పడుతున్నట్లు ఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లాడు. అయితే నువ్వు నిజంగా రైతువే నా పొలం పండిస్తున్నావా నీ పొలం చూపించు అని ఆర్డిఓ కృష్ణమూర్తి అనడంతో , రైతు శేఖరాపురం గ్రామానికి ఆర్డిఓ ని తీసుకువెళ్లి ఆయన సాగు చేస్తున్న వరి వ్యవసాయ పొలాన్ని అధికారులకు చూపించాడు. కౌలు రైతు కార్డు కూడా తనకు లేదన్నారు. రైతులు కి అవసరమైన ఎరువులు ఇవ్వకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇంచార్జ్ ఏవో శారద మరియు ఏఈఓ తో ఆర్డిఓ మాట్లాడుతూ శేఖరాపురం గ్రామ రైతులకు ఎరువులు అందే విధంగా చూడాలని అన్నారు. ఆయన వెంట తాసిల్దార్ పాపారావు, మండలి వ్యవసాయ శాఖ అధికారి శారద, సీనియర్ అసిస్టెంట్ జగన్ మోహన్, వీఆర్వోలు రామయ్య, రాజు తదితరులు ఉన్నారు

# కొడుకు కనిపించలేదని తల్లి ఫిర్యాదు..

## - రెండు రోజుల తర్వాత శవమై కనిపించిన కుమారుడు
## - యువకుడి దుర్మరణంపై అనేక అనుమానాలు

**నర్సీపట్నం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** తమ కొడుకు కనిపించలేదని తల్లి ఫిర్యాదు చేశారు. అయితే రెండు రోజుల తర్వాత కుమారుడు శవమై తమకు కనిపించడంతో ఆ తల్లి, బంధువులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. నర్సీపట్నంలో ఒక యువకుడి దుర్మరణం అనేక అనుమానాలు రేకెత్తిస్తుంది .వివరాల్లోకి వెళితే, నర్సీపట్నంకు చెందిన రామిశెట్టి భాస్కరరావు (34) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో దుర్మరణం చెందాడు. ఈ నెల 8న ఇంటి వద్ద ఉన్న భాస్కరరావు ను అతని స్నేహితులు ముగ్గురు ఇంటికి వచ్చి తీసుకెళ్లారు. అని మృతిని తల్లి తెలిపారు. ఆ రోజు నుంచి. కనిపించకపోవడంతో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్పట్నుంచి పోలీసులు విచారణ ప్రారంభించగా గురువారం రాత్రి నర్సీపట్నం మున్సిపాలిటీలోని పెద్ద బొడ్డేపల్లి, జోగినాధునిపాలెం మధ్యలో రహదారిలో కల్వర్టు క్రింద శవమై కనిపించే వరకు, యువకుడి జాడ కోసం బంధువులు, కుటుంబ సభ్యులు వెతుకుతూనే ఉన్నారు. పోలీసులు మొబైల్ ఫోన్ సిగ్నల్స్ నాతవరం మండలం డి. ఎర్రవరం వద్ద ఉన్నట్టుగా గుర్తించారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా కుటుంబ సభ్యులు, బంధువులు గాలింపు చర్యలు చేపట్టారు. అయినా ఫలితం లేకపోయింది. నర్సీపట్నం, కోటఉరట్ల రహదారిలో జోగినాధుని పాలెం వైపు ఉన్న సీసీ కెమెరాలో యువకుడు రికార్డ్ అయినట్టుగా గుర్తించారు. ఈ మార్గంలో యువకుడు కోసం గాలింపు జరుగుతుండగా గురువారం రాత్రి కల్వర్టు కింద నీటిలో భాస్కర రావు మృతదేహం లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. విషయం తెలిసిన బంధువులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. భాస్కర్ మరణం పై అనుమానాలు ఉన్నాయని చెప్తున్నారు. దీనిపై విచారణ





చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పోస్టుమార్టం కోసం మృత దేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడిని తీసుకువెళ్లిన స్నేహితులు ఆ రోజు నుంచి తప్పించుకు తిరగడం పైనా బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతుడి మొబైల్ ఫోన్ నర్సీపట్నం కు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న డి. ఎర్రవరం వద్ద సిగ్నల్స్ చూపించడం, నర్సీపట్నంకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న జోగినాధునిపాలెం కల్వర్టు కింద భాస్కర్ మృతదేహం కనిపించడం పట్ల వీరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తమ కుమారుడిని తీసుకువెళ్లిన వారిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ మృతుడి తల్లి లక్ష్మి నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసారు . నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వద్ద పెద్ద సంఖ్యలో ఆసుపత్రి వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు పెద్ద సంఖ్యలో గుమిగూడిన మృతుడి భాస్కరరావు స్నేహితులు, బంధువులను నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు, టౌన్ సిఐ గోవిందరావు కలిసి మాట్లాడారు. జరిగిన సంఘటనపై విచారణ చేస్తున్నామని చెప్పారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కేసును అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో పోలీసుల దర్యాప్తు వేగవంతంగా సాగుతుందని డిఎస్పీ శ్రీనివాసరావు మృతుని కుటుంబీకులకు తెలిపారు.

## నూతనంగా స్మార్ట్ కార్డుల పంపిణీ



**సబ్బవరం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** పౌరసరఫరాల శాఖ నూతనంగా జారీ చేసిన స్మార్ట్ కార్డు ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు , శుక్రవారం సబ్బవరం మండలం ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న జనసేన పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు వీరితోపాటు మండల రెవెన్యూ అధికారి చిన్ని కృష్ణ , ఎంపీపీ బోకం సూర్య కుమార్ , వైస్ ఎంపీపీ సరగడం ఝాన్సీ లక్ష్మీ రాము, మామిడి లక్ష్మీ కొండజి , రేషన్ డీలర్ల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పాక శేషు , సాలపు వెంకటేశ్వరావు , సీరం అప్పలరాజు ,బైలపూడి దేముడు ,బోకం సోము నాయుడు , సింగంపిల్లి శ్రీనివాసరావు , కర్రి కనకరాజు , కర్రి నర్సింగరావు , కొండాజి , రాపర్తి కిషోర్ ,దొడ్డి ప్రకాశ్ మొదలగు స్థానిక ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోవాలి



**మునగపాక, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక తహసిల్దార్ కార్యాలయంలో మండల లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భూ సంబంధించిన కుటుంబ తగాదాలను, పి సత్యనారాయణ, ఎస్సై పి ప్రసాదరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి, లు ఇరుపక్ష వారికి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, పంతాలు పట్టింపులకు పోయి, కోర్టు చుట్టూ తిరుగుతూ సమయం,డబ్బు వృధా అవుతుందని తెలుపుతూ, ,భూమికి సంబంధించిన చిన్న చిన్న సమస్యలు ఉంటాయని అవి పరిష్కరించుకొని కలిసిమెలిసి ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వి మురళీధర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణవేణి, వీఆర్వోలు సురేష్, రమేష్, జై కృష్ణ, మహేష్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## కుళాయి కనెక్షన్లు తొలగించడం నిబంధనలకు విరుద్ధం

### - ఎండిఓ ఎస్. సీతారామస్వామి



**రావికమతం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** నీటి పన్ను చెల్లించలేదని కుళాయిల కనెక్షన్ కట్ చేయడం నిబంధనలకు విరుద్ధమని ఎండిఓ సీతారామస్వామి అన్నారు. మండలంలో కొత్తకోటలో నీటి పన్ను చెల్లించని 100 ఇళ్లకు కనెక్షన్ లో కట్ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయమై గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన శుక్రవారం గ్రామంలో పర్యటించారు. కట్ చేసిన కుళాయిల కు నీటి సరఫరా పునరుద్దించాలని పంచాయతీ కార్యదర్శి జ్యోతిశ్వర రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. నీటిని విడుదల చేసే ఉద్యోగికి పంచాయితీ నుంచి వేతనం ఇవ్వలేని పక్షంలో నీటి పన్ను ఇంటి యజమాల నుంచి వసూలు చేయవచ్చునని నిబంధనలు చెబుతున్నాయన్నారు. ప్రస్తుతం త్రాగునీటిని విడుదల చేసే కొత్తకోట పంచాయతీ ఉద్యోగికి పంచాయతి నుంచి వేతనం ఇస్తున్నందున నీటి పన్ను బలవంతంగా వసూలు చేయకూడదని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. దాదాపు అన్ని విధులను పెరిగిపోయిన చెత్తను చూసి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బందికి వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ ఎందుకు చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించలేదని ప్రశ్నించారు. అనంతరం కొత్తకోట హైస్కూల్లో మధ్యాహ్న భోజనంమెనూ ప్రకారం తయారుచేసినది లేనిది పరిశీలించారు. ఉపాధ్యాయులతో విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఆప్యాయంగా కొసరి కొసరి వడ్డించాలని భోజన నిర్వాహకులను కోరారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు దురుసుగా ప్రవర్తించరాదని సూచించారు.

## ప్రజా ప్రతినిధుల సమక్షంలోనే స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయాలి

### : తహసీల్దార్ అంబేద్కర్



**రావికమతం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం కొత్తగా రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజా ప్రతినిధుల సమక్షంలోనే పంపిణీ చేయాలని తహసీల్దార్ అంబేద్కర్ తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలానికి22వేల 246 స్మార్ట్ రేషన్ కార్డులు చేరుకున్నాయన్నారు. వీటిని డిపో వారిగా వేరుచేసి అందజేస్తామన్నారు. డిపోకు కేటాయించిన సచివాలయ సిబ్బందితో కలిసి డీలర్ ఇంటింటికి వెళ్లి కార్డులు పంపిణీ చేయాలని తెలిపారు. చోడవరం నియోజవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభం తర్వాత మాత్రమే ఇక్కడ కార్డులు పంపిణీ చేయాలని సూచించారు. సంబంధిత సమాచారాన్ని డీలర్లకు తెలుపుతామన్నారు. పంపిణీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులో తప్పులు దొర్లిన ఎడల వాటిని సవరించుకునేందుకు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కార్డు హోల్డర్లకు తెలియజేయాలని వివరించారు. సవరించిన కార్డు పోస్టల్ ద్వారా మాత్రమే సంబంధిత వినియోగదారులకు చేరుకుంటుందని దీనికి అయ్యే ఖర్చు అతనే భరించాలన్న సమాచారాన్ని కూడ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జీ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## మరమత్తుకు గురైన చేతిపంపు పునరుద్ధరణ



**రావికమతం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** మండలంలో తట్టబంద గ్రామంలో మరమ్మత్తు కు గురైన చేతి పంపును యుద్ధ ప్రాతిపదికన సర్పంచ్ గోకివాడ రమణ పునరుద్ధరించారు. ఈ గ్రామం లో సాయి నగర్ కాలనీ వాసులకు త్రాగునీరు అందించేందుకు నిర్మించిన చేతి పంపు మరమ్మతుకు గురైంది. దీంతో 50 కుటుంబాలు త్రాగునీరుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. తక్షణం స్పందించిన సర్పంచ్ కొత్త చేతి పంపును ఏర్పాటు చేశారు.

## మహిళ మృతి కేసులో ప్రైవేట్ క్లినిక్, మెడికల్ స్టోర్స్ సీజ్



**కొత్తూరు, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** కొత్తూరు నాలుగు రోడ్లు జంక్షన్ లో గల సాయి ప్రజా వైద్యశాల లో శుక్రవారం వైద్యం వికటించి మహిళ మృతి చెందిన కేసులో ప్రజా వైద్యశాల, ప్రక్కన గల మెడికల్ స్టోర్స్ ను పోలీస్, వైద్యశాఖ, రెవిన్యూ అధికారులు సీజ్ చేశారు. జిల్లా కలెక్టర్, పోలీస్ సూపరెండెంట్, డి యం అండ్ హెచ్ ఓ ఆదేశాలు మేరకు శుక్రవారం రాత్రి కురిగాం మెడికల్ ఆఫీసర్ పి ప్రసన్న కుమార్, మెట్టూరు పిహెచ్ సి డాక్టర్ రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, వి ఆర్ ఓ రాసజగోపాల్, మరో వీఆర్ ఓ లు కలసి సీజ్ చేశారు. ఆర్ యం పి డాక్టర్ చేసిన వైద్యం వికటించిన సంఘటన లో మన్యం జిల్లా భామిని మండలం ఘనసర గ్రామానికి చెందిన కిల్లారి తేజాలు మృతి చెందడం విదితమే.

## విద్యుత్ షాక్ తగిలి జూనియర్ లైన్‌మెన్ మృతి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** మండలం కిష్టుపురం గ్రామ సమీపంలో విద్యుత్ షాక్ తగిలి జూనియర్ లైన్మెన్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం జలుమూరు మండలం టెక్కలపాడు గ్రామానికి చెందిన జూనియర్ లైన్మెన్ మామిడి సురేష్ (33) 33కెవీ విద్యుత్ లైన్ను తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు సురేష్ కిష్టిపురం గ్రామ సమీపంలో చెట్లు కొమ్మలను తొలగించటానికి జలుమూరు మండలంకు చెందిన పలువురు విద్యుత్ సిబ్బందితో కలిసి వచ్చి తమ మండలకు వెళ్లే 33 కెవీ విద్యుత్ లైను సరఫరా నిలుపుదల చేసి, ఆ లైన్ను తగిలిన చెట్లు కొమ్మలను తొలగించి తిరిగి వెళ్ళిపోతున్న సమయంలో పక్కన ఉన్న11కెవీ విద్యుత్ లైన్ను తనతో తీసుకువచ్చిన కమ్మకత్తి తగలటంతో విద్యుత్ షాకు తగిలి అక్కడకక్కడే మృతి చెందాడు. మృతుడు సురేష్ మృత దేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తెలిపారు.

## జిల్లా వాణిజ్య విభాగం సెక్రెటరీగా మెట్ట నియామకం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** మాజీ స్పీకర్, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాంను శుక్రవారం వైకాపా జిల్లా వాణిజ్య విభాగం సెక్రెటరీ మెట్ట కృష్ణంరాజు మర్యాద పూర్వకంగా కలిసారు. మెట్ట కృష్ణమరాజుకు వైస్సార్ పార్టీ అధిష్ఠానం జిల్లా వాణిజ్య విభాగం సెక్రటరీ గా ఇటీవల నియమించింది. నూతనంగా నియామకం అయిన కృష్ణంరాజు ఆముదావలసి పట్టణంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ను దుస్సలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మెట్ట కృష్ణమరాజు కి తమ్మినేని అభినందనలు తెలిపారు అదేవిధంగా పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా పార్టీ కోసం కష్టపడాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా అందరూ పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపురం గ్రామానికి చెందిన యువత పాల్గొన్నారు.

## మా గ్రామంలో గ్రానైట్ క్వారీ వద్దు



**మెళియాపుట్టి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలం లోని సుర్జిని గ్రామములో గ్రానైట్ క్వారీ ఏర్పాటు చేయవద్దని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం సుర్జిని గ్రామములో శక్తి మూగాంబిక గ్రానైట్ క్వారీ ఏర్పాటుకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ.... గ్రామంలో గ్రానైట్ క్వారీ ఏర్పాటుకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ లో గ్రామస్తులు, అధికారులు , గ్రానైట్ యాజమాన్యం తెలిపిన వివరాలను, సమస్యలను ఉన్నత అధికారులకు నివేదిస్తామన్నారు. గ్రామస్తులకు న్యాయం చేయడం జరుగుతుందని ఆందోళన చెందవద్దన్నారు. అలాగే గ్రామానికి రహదారి అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.అయితే ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన వ్యక్తులకు ఎవరికీ ఆహ్వానం లేదని కనీసం సర్పంచుకు చెప్పకుండా ప్రజా అభిప్రాయ సేకరణ ఏర్పాటు చేయడమనేది సమంజసం కాదని గ్రామానికి చెందిన ప్రజలు వాపోయారు. గ్రామంలో 20 శాతం మంది కూడా ప్రజాభిప్రాయ సేకరణ వద్ద లేరని పక్కన ఉన్నటువంటి గంగరాజుపురం ,పెద్ద జగన్నాథపురం గ్రామాలకు చెందిన వ్యక్తులను కొంతమంది వ్యక్తులను గ్రానైట్ క్వారీ యజమానులు ఆటోలలో తీసుకువచ్చి ప్రజాభిప్రాయ సేకరణలో వారిని భాగస్వామ్యం చేయడం ఎంతవరకు సమంజసం అని అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా ఈ క్వారీ ఏర్పాటు అవసరం లేదని , ప్రశాంతంగా జీవిస్తున్న గ్రామంలో క్వారీ ఏర్పాటయితే అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు తెలియజేశారు. గ్రామంలో ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారని, ఇప్పటివరకు ఎందుకు కార్యక్రమం జరుగుతుందో చాలా మందికి తెలియలేదని తెలిపారు. కార్యక్రమంలో మైన్స్ ఏడి విజయలక్ష్మి ,పర్యావరణ శాఖ అధికారి కరుణశ్రీ, తాసిల్దార్ బి.పాపారావు, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** మౌళిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.పలాస మండలం తర్లాకోటలో జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో 59.40 లక్షల రూపాయలతో ట్యాంక్ నిర్మాణం చేపట్టేందుకు గురువారం ఎమ్మెల్యే శిరీష చేతులు మీదుగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఇంటికీ కొళాయిల ద్వారా మంచినీరు అందించాలని ప్రధాని నరేంద్ర మోదీ,సిఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కల జలజీవన్ మిషన్ ద్వారా నెరవేర్చడం జరుగుతుందన్నారు.ప్రతీ పంచాయితీకి ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరుగుతుందన్నారు.గత ఐదేళ్లలో చేయలేని అభివృద్ధి ఒక్క ఏడాదిలో చేసి చూపించి, ప్రభుత్వానికి ఓట్లు వేసిన ప్రజల్లో నమ్మకం కల్పించామన్నారు.నేపాల్లో చిక్కు కున్న తెలుగు వారికి వారి స్వస్థలానికి చేర్చిన ఘనత యువనేత లోకేష్ కే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ వంకల కూర్మారావు, మండల టిడిపి అధ్యక్షులు కుత్తుమ లక్ష్మణకుమార్,పీరికట్ల విఠల్ రావు, దువ్వాడ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిష్టాత్మకంగా కళోత్సవ్ 2025 థియేటర్ ఆర్ట్స్ విభాగంలో

## పెద్ద తామరపల్లి విద్యార్థులు ప్రతిభ జిల్లాలో రెండవ స్థానం



**నందిగాం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కళోత్సవ్ 2025లో పెద్ద తామరపల్లి విద్యార్థులు థియేటర్ ఆర్ట్స్ విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బమ్మిడి నాగమునేష్ గారు తెలియజేశారు. వమరవెల్లి డైట్ కేంద్రంలో గత రెండు రోజులుగా జరిగిన ఈ కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ భూతం అనే లఘునాటిక ను ప్రదర్శించగా ఈ బహుమతి వచ్చినట్లు తెలియజేశారు. ఈనాటికను రచించి విద్యార్థులకు దర్శకత్వం వహించి వారి గైడ్ టీచర్ గా గా వ్యవహరించిన నారాయణమూర్తి మాష్టారి ఈ సందర్భంగా ఆయన అభినందించారువచ్చే ఏడాది జిల్లాతో పాటు రాష్ట్ర జాతీయ స్థాయిలో కూడా తమ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనపర్చాలు ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పవన్, రిషికేష్ భార్గవ్, గణేష్ అద్భుతంగా నటించినందుకు ఈ అవార్డు ఈ బహుమతి వచ్చినందుకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిబ్బంది అందరూ అభినందించారు.

## "అండర్ కరెంట్ " పుస్తకావిష్కరణలో ఎమ్మెల్యే గొండు. శంకర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఒమంచితనానికి మారుపేరు, ఎచ్చెర్ల జనసేన నాయకురాలు, దివంగత కాంతిశ్రీ చిన్నకుమారుడు కుమారుడు, వినీల్ విశ్వంభరదత్ రచించిన "అండర్ కరెంట్ " పుస్తకావిష్కరణలో నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్ తో కలసి ఆవిష్కరించి మాట్లాడుతూ ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డా. విశ్వక్సేన్ కు తగ్గ సోదరునిగా, రాజకీయాలకు అనుకునిగా, ప్రస్తుత ఆంధ్ర రాజకీయాలపై రాసిన "అండర్ కరెంట్ " పుస్తకావిష్కరణలో పాల్గొనటం ఆనందంగాఉందని, ఒక పేజీ తెరవగానే పూర్తిగా చదవాలనే ఆత్రుత కలిగిందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలనే ఆకాంక్షతో రాసిన ఈ పుస్తకం కచ్చితంగా అందరికీ చేరువవుతుందన్నారు. స్థానిక క్రిస్టల్ పేలస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు, అధికారులు, కూటమినాయకులు, డా. విశ్వక్సేన్ బంధువులు, మిత్రులు, వినీల్ విశ్వంభరదత్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి

### ఏపీటీఎఫ్ అధ్యక్షుడు హరిప్రసాద్




**రావికమతం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఈ ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలల పూర్తయినప్పటికీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించలేదని ఏపీటి ఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు వజ్రపు హరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఈ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలు ఇంతవరకు విడుదల చేయలేదని, సిపిఎస్ రద్దు చేయలేదని మండిపడ్డారు.ఐ ఆర్ ప్రకటించడంలో జాప్యం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ హెచ్ ఎన్ పరిమితి 25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. తక్షణం పి ఆర్ సి ని నియమించాలని కోరారు. బోధ నేతర కార్యక్రమాలనుంచి తమకు విముక్తి కలిగించాలన్నారు. అనంతరం ఈ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ అంబేద్కర్ కు ఇచ్చారు. తమ డిమాండ్ ను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి సుధీర్ కుమార్ ఆర్.బి లక్ష్మణరావు, బి దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్ కార్ట్ షాపుని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం రామన్నపాలెం పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఎగ్ కార్ట్ షాపును ఎలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ – "మహిళలు, నిరుద్యోగ యువత ఆత్మనిర్భరంగా ఎదగడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి మహిళలకు, స్వయం సహాయక సంఘాలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడం" అని తెలిపారు. ప్రజల సహకారంతో ఇలాంటి చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జనసేన మండల అధ్యక్షులు రామదాసు , బాబ్జి, జానపరెడ్డి శ్రీను, జానపరెడ్డి నర్సింగరావు రామన్నపాలెం సర్పంచ్ (డ్రీమ్స్) నాయుడు స్థానిక కూటమి నాయకులు, ఏపిఎం.ఎస్. శ్రీనివాసరావు సీసీ రాంబాబు వి ఓ ఏ రమణమ్మ హాజరు అయ్యారుమహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వరహాలదొర స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

### టిడిపి నాయకుడు లాలం మురళీకృష్ణ



**నర్సీపట్నం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** స్వర్గీయ చింతకాయల వరహాలదొర స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగుతోందని ఒకటి, రెండు వార్డుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ లాలం మురళీకృష్ణ పేర్కొన్నారు. రెండో వార్డులో ఏర్పాటు చేసిన స్వర్గీయ చింతకాయల వరహాలదొర విగ్రహాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ, వరహాలు దొర వర్ధంతిని పురస్కరించుకుని మున్సిపాలిటీలోని ఒకటి, రెండు వార్డులకు అనుసంధానంగా వరహాలదొర విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆనందకరమని తెలిపారు. ప్రజల మన్ననలు పొందిన వరహాలదొర స్ఫూర్తి నేటి యువతలో నిత్యం నిలిచి, ఆయన అడుగుజాడల్లో నడవడానికి దోహదం చేస్తుందన్నారు. వారి తరంలో జన్మించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, విజయ్ బాబు, రాజేష్ ప్రజలకు సేవ చేస్తూ మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, రావణాపల్లి రిజర్వాయర్ చైర్మన్ రుత్తల రాజేశ్వరరావు, వార్డ్ కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, పైల గోవిందు, కన్నూరి మోహన్. బీసీ కాలనీ పినారిపాలెం సీనియర్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**అచ్యుతాపురం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** సంవత్సరం నుండి అనారోగ్యంతో బాధ పడుతున్న అచ్యుతాపురం మండలం మడుతూరు గ్రామానికి చెందిన సంతోషి అనే ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం స్నేహాంజలీ పూర్ ఫర్ పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయంగా అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్నట్లు రైల్వే టిటిఈ మలిజెడ్డి అప్పారావు సంస్థ వ్యవస్థాపకులు బోగేష్ కి తెలియజేయడం జరిగింది.



బాధితులను విశాఖపట్నం కెజిహెచ్ లో పరామర్శించి సంస్థ ద్వారా వాళ్ల గ్రామానికి వెళ్ళి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని స్నేహాంజలీ పూర్ ఫర్ పీపుల్ ఆర్గనైజేషన్ వారు తెలిపారు. ఈ సంస్థ చేస్తున్నా సహాయ కార్యక్రమాలను తెలుసుకొని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సంస్థ సభ్యులకు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడమట సతీష్, వార్డ్ మెంబెర్ నాగేశ్వరావు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మలిజెడ్డి రమణారావు, పొల్లుణ, చంటి, సంధి శ్రీను, చిలుకు,అబద్దం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు అందించిన ఎమ్మెల్యే విజయ్



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా రేషన్ సరకులు అందించడానికి క్యూఆర్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టింది. అందులో భాగంగా ఈరోజు అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం సచివాలయం వద్ద కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను కుటుంబ పెద్దలకు ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అందించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ ప్రజలు,యువకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన స్థితిలో అంగన్వాడి కేంద్రం

### 25 మంది చిన్నారుల భద్రతపై తల్లిదండ్రుల ఆందోళన



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** మోసయ్యపేట గ్రామంలో ఉన్న అంగన్వాడి భవనం భవనం శిథిలాస్తుకు చేరుకుంది చిన్నారులు భద్రతకు ముప్పు ఏర్పడింది 2010లో నిర్మించబడిన ఈ భవనం ప్రస్తుతం బలహీన పడి గాడులో పగుళ్లు అవ్వడంతో పెచ్చులు ఊడి పడుతున్నాయి ఈ అంగన్వాడీలో రోజు 25 మంది చిన్నారులు చదువు కుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఏ రూపంలో ప్రమాదం ముంచుకొస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏ క్షణమైనా ప్రమాదం మంచి వస్తుందని పిల్లలు తల్లిదండ్రులు భయపడుతున్నారు అంతేకాకుండా పిల్లలకే వాష్ రూమ్ కూడా లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు భవనం మరమ్మత్తులు పూర్తయ్యే వరకు పిల్లలకు ప్రత్యామ్నాయ భవనం కల్పించాలని అధికారు తక్షణ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు అంగన్వాడి భవనం శిథిలావస్థపై అధికారులు వెంటనే పరిశీలించి పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కంప్యూటర్ ల్యాబ్‌లను ఆటలు గ్రౌండ్ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

**అచ్యుతాపురం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండల.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కంప్యూటర్ ల్యాబ్ అంచనా నిధులు : పి.ఎం.శ్రీ పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ నిధులతో అంచనా విలువ : 18.50 లక్షలు నూతనంగా



ప్రారంభించిన.. ఎమ్మెల్యే. మరియు అనకాపల్లి జిల్లా క్రీడాపాధికారిక సంస్థ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిధులు : స్పోర్ట్స్ సి ఈ ఎస్ ఎస్ అంచనా విలువ : 10 లక్షలు నూతనంగా ప్రారంభించిన ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారు.. ఈ కార్యక్రమంలో అధికారులు ఉపాధ్యాయులు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు...

# సర్వసభ్య సమావేశం రసాభాస

## - యూరియా కొరతపై ప్రశ్నించిన వైసీపీ శ్రేణులు
## - వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాగ్వాదం



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్:** మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రోణంకి ఉమా మల్లయ్య అధ్యక్షతన, ఎంపీడీవో ఎంపీడీవో కే. ఫణీంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం రసాభాస అయింది. ఈ సమావేశానికి ముందుగా ఏవో నారాయణ రావు సమావేశం అజెండాను చదివి వినిపించారు, అనంతరం రెవెన్యూ, వ్యవసాయ శాఖలపై చర్చ జరుగుతున్న సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు వాగ్వాదానికి దిగారు. ముఖ్యంగా చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయని, వీటిపైన చర్యలు ఏమి తీసుకున్నారని తహసీల్దార్ అప్పలరాజుకు ఎత్తురాళ్లపాడు సర్పంచ్ గణపతి రావు, అలాగే కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ సర్పంచ్ కే. సంజీవరావు ప్రశ్నించారు. ఈ విషయమై సౌడాం ఎంపిటిసి ప్రతినిధి పట్ట సింహాచలం జోక్యం చేసుకోవడంతో అటు వైసిపి ఇటు టిడిపి సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాటలు జరిగాయి. అలాగే రైతుల వరి చేనుకు అవసరమైన యూరియా సరఫరాలో ప్రభుత్వం, అధికారులు విఫలమయ్యారని, రైతులకు కాకుండా బినామీలకు, వ్యాపారులకు యూరియాని అందజేసి రైతులకు మొండి చెయ్యి చూపారని గంగరాం సర్పంచి ప్రతినిధి వెంకట రావు, మండల విప్ బొడ్డు అప్పన్న, కమలనా భపురం సర్పంచ్ ప్రతినిధి, వైసీపీ మండల అధ్యక్షుడు ఎస్. హేమ సుందర్ రాజు తోపాటు వైసీపీ సభ్యులంతా తీవ్రస్థా యిలో ధ్వజ మెత్తారు. దీనిపైన వ్యవసాయ శాఖ సమా ధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలోనూ సౌడాం ఎంపీటీసీ ప్రతినిధి సింహాచలం కలగజేసుకుని ప్రతిఘటించడంతో టిడిపి, వైసీపీ సభ్యుల మధ్య తీవ్ర రచ్చ జరిగింది. తాము అడిగిన సమస్యలకు అధికారులు సమాధానాలు చెప్తుంటే మధ్యలో ఘర్షణకు దిగాల్సిన అవసరం టిడిపి ఎంపీటీసీ ప్రతినిధి సింహాచలంకు ఏమిటని వైసిపి సభ్యులు ప్రశ్నించారు. యూరియా విషయమై వ్యవసాయ శాఖ ఏడి కే. జగన్ మోహన్ రావు వివరణ ఇస్తూ,మరో రెండు రోజుల్లో తీసుకువచ్చి సరఫరా చేస్తామని తెలిపారు. రైతులకు యూరియా ఎంత అవసరమో ముందుగా ప్రణాళికలు లేకపోవడం వలన ఈ సమస్య వచ్చిందని ఇకనైనా అధికారులు అన్నం పెట్టే అన్నదాతలకు ఇబ్బంది లేకుండా చూడాలని మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు కోరారు. అనంతరం పలు శాఖలపై చర్చ జరిగింది. ఇకనుంచి జరిగే మండల సర్వసభ్య సమావేశాలకు సభ్యుల తప్ప వారి ప్రతినిధులకు అవకాశం కల్పించబోమని ఎంపీడీవో ఫణీంద్ర కుమార్ తెలిపారు. సమావేశంలో జడ్పిటిసి సభ్యులు డి. వెంకటరమణారావు, మండల ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, రోజా రమణి, తహసిల్దార్ అప్పలరాజు, ఎంఈఓ డి. గోవిందరావు, ఏపీవో జి. హరిప్రసాద్, మండల స్థాయి ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కూటమి దాడులు హేయమైన చర్య..
### - ధర్మాన కృష్ణ చైతన్య



**జలుమూరు, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం శ్రీ ముఖలింగం గ్రామంలో కూటమి నాయకుల దాడికి గాయాలపాలైన చింతం రాంబాబు ని పరామర్శించి కుటుంబ సభ్యులకు నేను ఉన్నాను అని భరోసా ఇచ్చిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. కూటమి నాయకుల దౌర్జన్యంతో దాడులకు దిగడం మంచిది కాదని, అధికారంలో ఉన్నది ప్రజలకు సేవ చేయడానికి గాని కొట్టడానికి కాదని, వైసీపీ నాయకుల మీద దాడులను హేయమైన చర్యగా పేర్కొన్నారు. నియోజకవర్గంలో గతంలో ఇలాంటి సంఘటనలు లేవని కొత్త సంస్కృతికి కూటమి తెరతీసిందని చైతన్య అన్నారు. ఎంపీపీ వాన గోపి జిల్లా ఉప అధ్యక్షులు బగ్గ రామకృష్ణ, మండల అధ్యక్షులు కనుసు సీతారాం నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్ నియోజకవర్గ అధ్యక్షులు చింతాడ వెంకటరావు , నియోజకవర్గ అంగన్వాడి విభాగం అధ్యక్షులు బగ్గ లక్ష్మణరావు, ఎంపిటిసి మెండ కృష్ణారావు,పొన్నాడ విజయకుమార్ , కరుకోల ప్రసాద్ , సర్పంచ్ పంచిరెడ్డి రాజారావు , మండల ఉప అధ్యక్షులు బసవ రమణమూర్తి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సీపాన వేణు , లాడి రమేష్, బసవ యోగి, పల్లి రమణ , నాయుడు గారి రాజశేఖర్ , దేసిల్ల కృష్ణ , గుంట సింహాచలం , ఉమ చంద్ర పండా , అరుణ్ కుమార్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు కెరీర్, మానసిక ఆరోగ్యంపై మండల విద్యాశాఖ అధికారి డి. గోవిందరావు ఆధ్వర్యంలో కౌన్సిలర్ డీ. జోగారావు శుక్రవారం అవగాహన కలిగించారు. విద్యార్థులకు తమ కెరీర్ తో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపరచుకోవడం ఎంతో అవసరమని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా గోవిందరావు విద్యార్థులకు పలు విషయాలు వివరించారు. కొందరు విద్యార్థులు తమ ఇళ్లల్లో కుటుంబాల్లో జరిగిన కొన్ని సంఘటనల వల్ల చదువు మీద సరైన ధ్యాస పెట్టలేక, పరీక్షలను సరిగా రాయలేకపోతున్నారని, కొందరు లేనిపోని అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈ సదస్సు లతో విద్యార్థులకు మనోధైర్యం కలుగుతుందని అన్నారు. కౌన్సిలర్ జోగారావు మాట్లాడుతూ తనకు మూడు మండలాల్లో 18 పాఠశాలలు అప్పగించారని, ప్రతి మండలంలో ఆరు పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో పాఠశాలలో మూడు రోజులు చొప్పున విద్యార్థులకు కెరియర్, మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

## 40 కిలోలు గంజాయి స్వాధీనం
### - ఇద్దరు అరెస్ట్



**పలాస, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** పలాస రైల్వే స్టేషన్ నుంచి 40 కిలోలు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న బీహార్ కు చెందిన ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఆర్పీ ఎఫ్ సబ్ ఇన్ స్పెక్టర్ ఎం మాల్యాద్రి ఆధ్వర్యంలో జి.ఆర్.పి ఇన్స్పెక్టర్ ఎ.రవికుమార్ తెలిపారు.శుక్రవారం రైల్వే పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీహార్ కు చెందిన సాజాద్ అన్సారి, జూలీ పర్వీన్ ఒడిశా రాష్ట్రం బరంపురం నుంచి రెండు లక్షల రూపాయలు విలువగల 40 కిలోల గంజాయిని సంత్రాగచ్చికి తీసుకు వెళ్లే క్రమంలో పలాస రైల్వే స్టేషన్ లో పట్టు బడ్డారని తెలిపారు. వారి వద్ద 40 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని,నిందితులను అరెస్ట్ చేసినట్లు రైల్వే సబ్ ఇన్ స్పెక్టర్ రవికుమార్ వెల్లడించారు.ఈ కేసులో మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేయవలసి ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గంజాయి రవాణా నిర్మూలనకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టినందున అన్ని రైల్వే స్టేషన్లలో ప్రత్యేక బృందాలచే నిరంతరం ఆర్ పి ఎఫ్ సిబ్బందితో సమన్వయం చేసుకొని నిఘా ఏర్పాటు చేయడ మైనది తెలిపారు.

## పర్యాటకులకు అందుబాటులోకి
## హాట్ ఎయిర్ బెలూన్



**అరకులోయ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రా ఊటీగా పేరొందిన అందచందాల అరకులోయలో మళ్లీ హాట్ ఎయిర్ బెలూన్ అందుబాటులోకి వచ్చింది. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖ్యాతిగాంచిన అరకు లోయను సందర్శించే దేశ, విదేశీ పర్యాటకుల వినోదం కోసం పాడేరు ఐటీడీఏ అధికారులు మరోసారి హాట్ ఎయిర్ బెలూన్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు.గత పర్యాటక సీజన్లో ఇక్కడికి విచ్చేసిన పర్యాటకులకు వినోదం పంచిపెట్టిన హాట్ ఎయిర్ బెలూన్ ను పాడేరు ఐటిడిఏ నూతన ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ హాట్ ఎయిర్ బెలూన్ డిజిటల్ పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ప్రకటించారు. మెగా ఈగల్ ఫ్లై సంస్థ ఆధ్వర్యంలో పర్యాటక సందర్శిత ప్రాంతమైన పద్మాపురం ఉద్యానవన కేంద్రంలో హాట్ ఎయిర్ బెలూన్ పర్యాటకులకు అందుబాటులో ఉంటుందని ప్రకటన విడుదల చేశారు. ఈనెల 12వ తేదీ శుక్రవారం నుంచి పర్యాటకులు ఈ ఎయిర్ బెలూన్ లో విహరించే అవకాశాన్ని కల్పిస్తున్నట్టు పాడేరు ఐటిడిఏ అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు.గత పర్యాటక సీజన్లో అప్పటి పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ పర్యాటకుల సౌకర్యార్థం ఈ హాట్ ఎయిర్ బెలూన్ ను ప్రారంభించారు.

# జాతీయ రహదారి విస్తరణతో ఉపాధి, వాణిజ్యానికి కొత్త అవకాశాలు

**అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి ఎం రమేష్ - అనకాపల్లి జిల్లాలో 68 కి.మీ. జాతీయ రహదారి విస్తరణ - అనకాపల్లి-అన్నవరం-దివాన్ చెరువు ఎన్ హెచ్-16 విస్తరణపై సమీక్షా సమావేశం నిర్వహించిన అనకాపల్లి ఎం.పీ**



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 12, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో జాతీయ రహదారి విస్తరణతో రవాణా, పారిశ్రామికాభివృద్ధి, వాణిజ్య రంగాల్లో విశేష వృద్ధి సాధించనుందని, ఉపాధికి కొత్త అవకాశాలు వస్తాయని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం రమేష్ పేర్కొన్నారు. అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ అనకాపల్లి–అన్నవరం–దివాన్ చెరువు ఎన్.హెచ్16 రహదారి విస్తరణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, ఎన్హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ రోహిత్ కుమార్, రైల్వే డిఆర్ ఎమ్ విజయవాడ మోహిత్ సోనాకియా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు మొత్తం పొడవు సుమారు 68.645 కి.మీ. అనకాపల్లి జిల్లా పరిధిలో ఉంటుందని ఆయన వివరించారు. ప్రతిపాదిత రహదారి అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల గుండా ప్రయాణించనుందని, అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి, కశింకోట, యలమంచిలి, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాలను కలుపుతుందని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టు అనకాపల్లి జిల్లాలో డైట్ కాలేజీ వద్ద ప్రారంభమవుతుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి శుక్రవారం ఉదయం స్టేక్ హొల్డర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ను త్వరితగతిన పూర్తి చేసి రహదారి విస్తరణ పనులు ప్రారంభించేందుకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా రైల్వే ఉన్నతాధికారులతో చర్చిస్తూ అనకాపల్లి, ఎలమంచిలి రైల్వే స్టేషన్ల సాఫ్ట్ అప్‌గ్రేడేషన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్లాట్‌ఫాం, వేయిటింగ్ హాల్స్, టాయిలెట్స్, ఎఫ్ఓబి పనులు దాదాపు పూర్తవుతున్నాయని తెలిపారు. బయ్యవరం గూడ్స్‌షెడ్ డెవలప్‌మెంట్ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు.నర్సింగపల్లి, రాజుపాలెం, అనకాపల్లి ప్రాంతాల్లో పలు ఆర్ఓబి ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని వివరించారు.కొన్ని ప్రాంతాల్లో భూ సేకరణ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నర్సింగపల్లి, ఎలమంచిలి, బయ్యవరం, రెగుపాలెం ప్రాంతాల్లో కొత్త ఆర్ఓబి ఆర్ యు బి డి ఆర్ లు తయారీ దశలో ఉన్నాయని, త్వరలో బోర్డుకు సమర్పించనున్నట్లు వెల్లడించారు.అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో రహదారి, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి మా ప్రధాన ప్రాధాన్యత. డి పి ఆర్ లు త్వరగా పూర్తవుతాయి. ప్రజలకు మెరుగైన రోడ్డు సౌకర్యాలు, రైల్వే మౌలిక వసతులు అందించడమే మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఈ జాతీయ రహదారి విస్తరణ ప్రాజెక్టు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండాలని, రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రయాణానికి ఉపయోగకరంగా మారాలని అభిప్రాయపడ్డారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ మాట్లాడుతూ ఎలమంచిలి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు జరుగుతున్నందున, ఎలమంచిలి బైపాస్ మార్గంలో పూర్తి స్థాయి సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలి అని కోరారు. ఇది స్థానిక ప్రజల ప్రయాణ సౌలభ్యానికి, పట్టణాభివృద్ధికి అవసరమని ఆయన స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఈ జాతీయ రహదారి విస్తరణ ప్రాజెక్టు జిల్లాకు ప్రతిష్టాత్మకమని పేర్కొన్నారు. ఈ క్రమంలో రెవెన్యూ, సర్వే, ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, రైల్వే వంటి శాఖలు తమ పరిధిలో ఉన్న అంశాలను గుర్తించి, నివేదికల రూపంలో రాజమండ్రి ప్రాజెక్ట్ డైరెక్టర్‌కి పంపాలని ఆదేశించారు. అదనంగా, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సాంకేతిక నిపుణుల సూచనలను డి.పి.ఆర్ లో ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.జాతీయ రహదారి ప్రాధికార సంస్థ రాజమండ్రి ప్రాజెక్ట్ డైరెక్టర్ రోహిత్ కుమార్ ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులకు వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ, సర్వే , ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, రైల్వే తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాయితీపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి

**– పార్లమెంట్ సభ్యులు సి ఎం రమేష్**




**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన లాంటి పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి ఎం రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా విద్యుత్ కమిటీ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద రాయితీపై సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నట్ల తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చన్నారు. ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని, ఇంటి కప్పుపై కనీసం 10 చ.మీటర్లు లేదా 100 చ.అడుగుల స్థలం లో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఒకసారి ఇంటి పైన సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సంవత్సరాల తరబడి దాని నుంచి లబ్ది పొందవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఫీడర్ల సంఖ్య మరింత పెంచాలని , తద్వారా ఓవర్ లోడ్ సమస్యలు తగ్గించేలా చూడాలని ఆదేశించారు. హెచ్‌టీ, ఎల్‌టీ, వ్యవసాయ సర్వీసులు, అధిక సామర్థ్యం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు, ఫీడర్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ భవిష్యత్ అవసరాల డిమాండ్ మేరకు విద్యుత్ ప్రణాళికలు చేయాలని సూచించారు.సమావేశంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు , తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్‌ఈ జి. ప్రసాద్, ఈఈలు , డీఈ, ఏడీఈ, ఏఈలు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ టీకాల నవీకరణ పోస్టర్ ఆవిష్కరణ



**అరకులోయ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రపంచ టీకాల కార్యక్రమం, ఆన్ లైన్ టీకాల నవీకరణ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను అధికారికంగా ప్రారంభించినట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి (డిఐఓ) డాక్టర్ చట్టు.కమల కుమారి తెలిపారు.అరకు లోయలో ఆమె విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో ఈ పోస్టర్లను అల్లూరి జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.ఎన్.ప్రతాప్,జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారిణి డాక్టర్ నీలవేణి,జిల్లా యు- విన్ కోఆర్డినేటర్ ప్రసన్నదత్త శుక్రవారం విడుదల చేశారన్నారు.గర్భిణీలు, శిశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా యు-విన్ కార్యక్రమం ద్వారా ఆన్ లైన్ టీకాల నవీకరణ కార్యక్రమాలు చేపట్టాలని డాక్టర్ టీఎన్. ప్రతాప్,డాక్టర్ నీలవేణి ఆదేశాలు జారీ చేశారని ఆమె చెప్పారు.ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేముందు గోడపత్రికల ఆవిష్కరణ జరిగిందని ఆమె తెలిపారు.సమాజంలోని ప్రతి కుటుంబం నిర్ణీత సమయంలో టీకాలు వేయించుకోవాలని ఆమె సూచించారు.టీకాల వల్ల కలిగే ప్రయోజనాలపై గర్భిణీలు,తల్లులకు అవగాహన కల్పించనున్నట్టు ఆమె వివరించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఆన్ లైన్ టీకాల నవీకరణ కార్యక్రమాలు విజయవంతం కావడానికి తల్లిదండ్రులు,గిరిజన ప్రజా ప్రతినిధులు,విద్యావేత్తలు తమ వంతు సహకారం అందించి వైద్యారోగ్యశాఖ అధికారులు,సిబ్బందిని ప్రోత్సహించాలని అల్లూరి జిల్లా వ్యాధి నిరోధక టీకాల ఆధికారిణి డాక్టర్ చట్టు.కమల కుమారి కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన బొరిబొరి లక్ష్మి



**అరకులోయ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలిగా బొరిబొరి.లక్ష్మి పదవీ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు.ఇటీవల కూటమి ప్రభుత్వం మాజీ ఎంపీటీసీ బొరిబొరి.లక్ష్మీని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు బొరిబొరి. లక్ష్మీ చేత ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర ప్రమాణం చేయించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షురాలితో పాటు డైరెక్టర్లు కూడా ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా స్థానిక కళ్యాణ మండపం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర,నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షురాలు బొరి బొరి.లక్ష్మీ తమదైనశైలిలో ప్రసంగించారు. అంతకుముందు లక్ష్మిని, డైరెక్టర్లకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అరకులోయ, అనంతగిరి,డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు, ముచ్చంగిపుట్టు మండలాలకు చెందిన గిరిజన ప్రజా ప్రతినిధులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబు గారు దసరా వచ్చింది కళాజాత బకాయి సొమ్ము చెల్లించండి..

**– లేకపోతే పస్తులు ఉండాల్సిందే..**

**– మన్య సీమ కళాజాత అధ్యక్షులు అప్పలరాజు..**



**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** 2018లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తరపున గ్రామదర్శిని, జన్మభూమి వంటి కార్యక్రమాలపై కళాజాత ప్రదర్శించడం జరిగిందని, తక్షణమే బకాయి సొమ్ము చెల్లించాలని మన్య సీమ కళాజాత అధ్యక్షులు ఎం అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదర్శిని, జన్మభూమి కార్యక్రమాలపై తెలుగుదేశం ప్రభుత్వం తరఫున అనేక గ్రామాల్లో సంక్షేమ పథకాలపై కళారూపం ద్వారా గిరిజనులకు అవగాహన పరచడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది కళాకారులు అప్పులు చేసి గ్రామ గ్రామాన తిరిగి కళాజాత ప్రదర్శించారని చెప్పారు. అప్పటి సొమ్ము ఇప్పటివరకు పూర్తిస్థాయిలో చెల్లించకపోవడం బాధాకరమని చెప్పారు. సుమారు ఏడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ కళాకారులకు బకాయి సొమ్ము చెల్లించకపోవడంతో అప్పులు పాలై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయి సొమ్ము చెల్లించాలని విన్నవించిన పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులు కలని నమ్ముకుని బ్రతుకుతారని, వేసిన కార్యక్రమాలకు సొమ్ము చెల్లించకపోవడంతో అనేకమంది కళాకారులు అప్పులు పాలై బాధలు తట్టుకోలేక మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దసరా కైనా బాబు గారు స్పందించి కళాకారులకు పండగ రోజు పస్తులు లేకుండా కళాకారుల బకాయి సొమ్ము చెల్లిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నామని మన్య సీమ కళాజాత అధ్యక్షులు అప్పలరాజు కోరారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత పథకాలు సామాన్యులకు చేరాలి

### దిశ కమిటీ సమావేశంలో శాఖల వారీగా సమీక్షించిన ఎంపీ.,సి.ఎమ్.రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అములు చేస్తున్న అభివృద్ధ, సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందేలా చూడవలసిన భాధ్యత జిల్లా అధికారి యంత్రాంగం పై ఉందని దిశ కమిటి చైర్మెన్ మరియు అనకాపల్లి లోకసభ్ సభ్యులు సి.యం. రమేష అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) మాసంతపు సమీక్షా సమావేశము అనకాపల్లి ఎంపీ సి.ఎమ్. రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభా స్పీకర్ అయ్యన్న పాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి, యలమంచిలి, పెందుర్తి, వి మాడుగుల శాసన సభ్యులు, కొణతల రామకృష్ణ, సుందరపు విజయ కుమార్, పంచకర్ల రమేష్ బాబు,బండారు సత్యన్నారాయణ మూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ జిల్లాలో పంపిన చేస్తున్న యూరియా పై మరియు శాఖల వారిగి జిల్లాలో అమాలవుతున్న సంక్షేమం, అభివృద్ధి గురించి కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా దిశా కమిటి చైర్ మెన్ మరియు అనకాపల్లి యం.పి సి.యం.రమేశ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన పి.యం.విశ్వకర్మ, పి.యం.ఇ.జి.పి. మిషన్ వాత్సల్యా అయష్ మాన్ భారత్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాడుగుల హల్వాను తయారిదారులకు డి.ఆర్.డి.ఎ ద్వారా అవసరమైన రుణములు మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు. అనకాపల్లి జిల్లాలో అన్ని ప్రాంతాలలో బి.యస్.యన్.యల్ సిగ్నల్ వచ్చేట్లుగా చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించియున్నారు. మూడు నెలలో 27 శాఖల అద్వర్యంలో అమలవుతున్న పథకాలపై సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతి వాటి అభివృద్ధి మరియు చేపట్టాల్సి కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష జరిగింది. సమావేశ అనంతరం దిశ కమిటీలో చర్చించిన అంశాల పై మీడియా సమావేశంలో ఎంపీ మాట్లాడారు. ఈ సమావేశములో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ని మండలాలో ఖాళీగా పోస్టులు వెంటనే భర్తి చేయాలన్నారు. 108 అంబులెన్సులు త్వరగా రిపేరు చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొనిరావాని కోరారు. యూరియా అమ్మకంపై మరియు పంపిణీలో బ్లాక్ మార్కెట్లును లో అమ్మకుండా అరికట్టాలన్నారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామ క్రిష్ణ మాట్లాడుతూ గోకులం పశువుల షెడ్డు నిర్మాణం యొక్క నిధులు విడుదల చెయ్యాలని కోరారు . వి.మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి మాట్లాడుతూ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకు యం.జి. యన్.ఆర్. యి.జి.యస్.లో రిపేరు చేస్తున్నారని ఇకనూ చాలా ట్యాంకు రిపేర్లు చేయాలన్నారు. పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సబ్సిడీ నిధులు చాలామందికి ఖాతాలో జమ కావట్లేదన్నారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో అమలు అవుతున్న ప్రతీ పథకము వివరములు ముందస్తుగా శాసన సభ్యులకు తప్పని సరిగా తెలియజేయాలని ప్రోటోకాల్ తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు . ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి పి.నారాయణమూర్తి, జిల్లా అదనపు ఎస్పీ ఎం. దేవా ప్రసాద్, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ లు, షేక్ అయిషా, వి వి రమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీపీలు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.35,000 విలువైన ప్రయోజనాలు..

### Rorr EZ సిగ్మా, Rorr EZ పై భరోసా రివార్డులతో ఓబెన్ ఎలెక్ట్రిక్ 'మెగా ఫెస్టివ్ ఉత్సవ్'

**విశాఖపట్నం,సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఇండియాలోని ప్రముఖ స్వదేశీ మరియు పరిశోధన అభివృద్ధి-ఆధారితమైన ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీదారు అయిన ఓబెన్ ఎలెక్ట్రిక్, తన పతాకస్థాయి ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్ళు, Rorr EZ సిగ్మా ఇంకా Rorr EZ లపై ఈరోజు దేశవ్యాప్త పండుగ కార్యక్రమం 'మెగా ఫెస్టివ్ ఉత్సవ్' ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది. ఈ చొరవ ఈ పండుగ కాలాన్ని సరిసాటి లేని విలువైనదిగా చేస్తూ, తన ప్రీమియం ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లను మరింత ప్రాప్యతలోకి తీసుకురావడానికి మరియు పట్టణ సవారీదారులకు ఆశాదాయకం చేయాలనే కంపెనీ నిబద్ధతను నొక్కి చెబుతూ?35,000 వరకూ విలువైన ప్రత్యేకమైన కస్టమర్ ప్రయోజనాలను అందిస్తుంది.

# ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు జనాభా ప్రాతిపదికన అమలు చేయాలి

### బిబి. డి.హెచ్ పి ఎస్, కె.వి.పి.ఎస్ డిమాండ్




**ఉక్కు నగరం, గాజువాక ,సెప్టెంబర్12, మేజర్ న్యూస్ :** , ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు జనాభా ప్రాతిపదికన అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జె.వి.ప్రభాకర్ డిమాండ్ చేసారు. ఉక్కు నగరం సీ.ఐ.టి.యు కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి ( డి.హెచ్ పి.ఎస్) , కుల వివక్ష పోరాట సమితి ( కె.వి.పి.ఎస్ ) సంయుక్త సమావేశం శుక్ర వారం నిర్వహించారు . ఐ. ఎ.ఎస్ స్టడీ సర్కిల్ ను తక్షణమే తెరిపించాలని, డి.ఎస్ సి నియామకాలలో ఎస్సీ , ఎస్టీ లకు జరిగిన అన్యాయాలను సరిదిద్దాలని డి.హెచ్.పి.ఎస్ ,కె.వి.పి ఎస్ పేర్కొన్నాయి . ఈ సమావేశం లో డి.హెచ్.పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జె.వి.ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు జనాభా ప్రాతిపదికన అమలు కావాల్సి ఉండగా , పాలకులు ఈ నిధులను పక్క దారి పట్టించడం దారుణ మని అన్నారు , ఎస్సీ ,ఎస్టీ లకు విద్యా ,ఉద్యోగాలలో సముచిత స్థానం లభించడం లేదని అన్నారు . ముఖ్య మంత్రి చంద్ర బాబు అధికారం లోకి వచ్చిన వెంటనే మెగా డి ఎస్సీ నీ అమలు చేస్తానని తొలి సంతకం చేశారని , ఇచ్చిన హామీని అమలు చేయడం లో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు . ఎస్సీ ,ఎస్టీ లకు ఉద్యోగాలు ఇవ్వక పోగా ,ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను కేంద్రం నిర్వీర్యం చేయడం తగదని అన్నారు . విశాఖ ఉక్కు కర్మాగారం ను కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం 47 విభాగాలను ఈ ఓ ఐ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేయడం మంచిది కాదని అన్నారు . కె.వి.పి.ఎస్ గౌరవాధ్యక్షులు వై.టి. దాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను పీపీపీ పద్ధతి ద్వారా నడిపించాలని ప్రయత్నించడం సరి కాదని అన్నారు. తద్వారా ఎస్సీ. ఎస్టీ లకు వైద్య విద్య దూరమవుతుందని అన్నారు. ఎస్సీ ,ఎస్టీ లకు. విద్యా ,ఉద్యోగాలలో పక్కా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేసారు. కె.వి.పి.ఎస్ నాయకులు పుల్లా రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో డి.హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎస్.రాజు , జి.రాంబాబు , ఉపాధ్యక్షులు జి. ఆనంద్ , పి. దుర్గా రావు , కె.వి.పి.ఎస్ అధ్యక్షులు ఎం. సుబ్బన్న , రాజేశ్వరరావు , టి.చిరంజీవి పాల్గొన్నారు.




# దార వీధిలో డ్రైనేజీలు శుభ్రం చేయించిన డిప్యూటీ మేయర్



**పెదగంట్యాడ, సెప్టెంబర్12, మేజర్ న్యూస్ :** గాజువాక నియోజవర్గం 64 వ వార్డు పరిధిలోని గంగవరం గ్రామం లో గల దార వీధిలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీలు అపరిశుభ్రంగా మారాయి. దాంతో స్థానికులు దుర్వాసనతో నానా అగచాట్లు పడుతున్నారు. స్థానికుడు మైది ధనరాజు తక్షణమే 64 వార్డు ప్రెసిడెంట్, విశాఖ జిల్లా మాజీ పార్లమెంటు అధికార ప్రతినిధి చోడి పిల్లి ముసలయ్య కు సమస్యను వివరించారు. ఆయన సమస్య గురించి వార్డు కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన తక్షణమే స్పందించి జీవీఎంసీ సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో చోడి పిల్లి దాసు, పి దేవుడు, సిహెచ్ మసేను, బి లక్ష్మయ్య, వై పైడి రాజు,వై తాతారావు, వై ధనరాజు,సిహెచ్ నూకరాజు, పి ప్రసాద్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉక్కు కార్మిక నేత పులి అప్పల రెడ్డికి నివాళులు అర్పించిన ప్రముఖులు

**పెదగంట్యాడ, సెప్టెంబర్12, మేజర్ న్యూస్ :** నెల్లి ముక్కు గ్రామ పెద్దగా, శ్రీ పెంటమాంబ ఆలయ కమిటీ డైరెక్టర్ గా, విశాఖ ఉక్కు కర్మాగారంలో యూనియన్ నాయకులుగా పేరొందిన స్వర్గీయ పులి అప్పల రెడ్డి మూడవ వర్ధంతి శుక్రవారం ఘనంగా జరిగింది. వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో గాజువాక మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి , పెందుర్తి మాజీ శాసన సభ్యులు,రాజమండ్రి నియోజకవర్గ వైస్సార్సీపీ పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి అతిధులుగా పాల్గొన్నారు.ముందుగా పులి అప్పల రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వారి చేతుల మీదుగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పులి అప్పల రెడ్డి నెల్లి ముక్కు గ్రామానికి, ఉక్కు నిర్వాసితులకు, ఉక్కు కార్మికులకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. 75 వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో స్తానిక పెద్దలు, నిర్వాసిత నాయకులు, పులి కుటుంబ సభ్యులు, పులి కుటుంబ



అభిమానులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. చివరిగా పులి అప్పల రెడ్డి సోదరులు పులి శ్రీరామ రెడ్డి ,విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి రెడ్డి ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియ చేశారు.

# ఆటో కార్మికులతో సంబరాల్లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం



**గాజువాక,సెప్టెంబర్12, మేజర్ న్యూస్ :** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో వాహన మిత్ర పథకం కింద ప్రతి ఆటో డ్రైవర్ కు 15000/- రూపాయలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందజేయబోతున్న శుభ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కుంచుమాంబ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు సంబరాలు చేశారు. సంబరాల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్) కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. అందులో భాగంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను నెరవేరుస్తూ మహిళలకు ఉచిత బస్సు కల్పించడం ద్వారా ఆటోడ్రైవర్లు నష్టపోకుండా ఉండడానికి వాహన మిత్ర పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్ కు 15 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజ,ఆదినారాయణ, దాలయ్య, ఏటీఎన్.మూర్తి, బోండా శ్రీను, ఆటో సంఘం నాయకులు ఏ. శ్రీనివాసరావు, అర్జున్, సింహాచలం, సూరిబాబు, కర్రి కుమార్ తదితరులు పాల్గొన్నారు.